# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 2 డిసెంబర్ 2025 | సంపుటి: 22 | సంచిక: 70 | వెల: రూ.7 | పేజీలు: 12+12

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## విపక్షాల ఆందోళన.. వాయిదాల పర్వం

### మొదలైన తొలిరోజు పార్లమెంట్ సమావేశం



**న్యూఢిల్లీ, డిసెంబర్1 (నినాదం):** లోక్‌సభ సమావేశాలు వాయిదాల పర్వంతో మొదలయ్యాయి. శీతాకాల సమావేశాల తొలిరోజే వాయిదా పడిరది. సోమవారం ఉదయం 12.00 గంటలకు మళ్లీ ప్రారంభమైన సభలో విపక్ష సభ్యులు.. తమ పట్టు వీడలేదు. సర్, ఢల్లీ బాంబు పేలుళ్లు, ఢల్లీలో కాలుష్యం తదితర అంశాలపై చర్చ జరగాల్సిందేనంటూ వారంతా పట్టు పట్టారు. దీంతో మధ్యాహ్నం 2.00 గంటల వరకు సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. ఉదయం 11.00 గంటలకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలు ప్రారంభం కావడంతో.. రాజ్యసభలో ...మిగతా 2లో

## సూపర్ సిక్స్ పథకాలను

# సక్సెస్ చేసి చూపాం



### పెన్షన్ల పంపిణీ ఏపీలోనే ఎక్కువ

- రాష్ట్రాన్ని గాడిలో పెట్టే పనిలో ఉన్నాం
- అమరావతిని పరుగులు పెట్టిస్తున్నాం
- గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి
- మహిళలకు ఉచితబస్సు, సిలిండర్లు ఇస్తున్నాం
- ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో సిఎం చంద్రబాబు

**ఏలూరు, డిసెంబర్1 (నినాదం):** సూపర్ సిక్స్ పథకాలను సక్సెస్ చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పించన్లకు ఏపీ కంటే ఏ రాష్ట్రం కూడా ఎక్కువ ఖర్చుపెట్టడం లేదని తెలిపారు. సోమవారం ఏలూరు జిల్లాలోని గోపీనాథపట్నంలో చంద్రబాబు పర్యటించారు. మహిళ నాగలక్ష్మికి పెన్షన్ అందజేశారు. నల్లమాడులో స్టాళ్లను సీఎం, మంత్రులు పరిశీలించారు. అనంతరం ప్రసంగించారు. తాను, తన మిత్రుడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఒకే విధంగా ఆలోచిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునఃనిర్మాణం చేసే పనిలో ఉన్నామన్నారు. సుపరిపాలనకు నాంది పలుకుతామని ముందే హామీ ఇచ్చామని, ఇచ్చిన హామీలు నమ్మి ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించారని తెలిపారు. గ్రామసభలు అంటే మొక్కుబడిగా నిర్వహించడం ...మిగతా 2లో



## ఓటమిని కూడా అంగీకరించలేని విపక్షం

### సమస్యలపై చర్చకు ఎప్పుడూ సిద్ధమే

### సభా సమయాల్లో డ్రామాలు వద్దు....

**న్యూఢిల్లీ, డిసెంబర్1 (నినాదం):** బీహార్ పరాజయాన్ని కూడా ఒప్పుకునే మనసు విపక్షానికి లేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. ఓటమి బాధ నుంచి బయటకు రావాలంటూ ప్రతిపక్ష కూటమిలోని భాగస్వామ్య పార్టీలకు ఆయన సూచించారు. ఈ మేరకు ప్రతిపక్ష ఇండియా కూటమిపై నరేంద్ర మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ర్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా సోమవారం పార్లమెంట్ ఆవరణలో ప్రధాని మోడీ మాట్లాడారు. ఈ సమావేశాల్లో అన్ని అంశాలపై సానుకూల చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. 'సమావేశాలు సజావుగా ముందుకు సాగేందుకు ప్రతిపక్షాలు సహకరించాలి. సభా సమయాల్లో డ్రామాలు వద్దు. చట్టసభల్లో సమయానుకూలంగా చర్చలు తప్పనిసరి.

దేశ ప్రగతి కోసం పార్లమెంటులో మంచి చర్చలు కొనసాగాలి. వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. పరాజయం కూడా ఒప్పుకునే మనసు విపక్షానికి లేదు. మేము మాత్రం విపక్షాలను కలుపుకొని ముందుకెళ్తాం. దేశాభివృద్ధి...మిగతా 2లో

## తిరుమల పరకామణి కేసు

# నేడు హైకోర్టుకు సిఐడి నివేదిక



**తిరుపతి, డిసెంబర్1 (నినాదం):** టీటీడీ పరకామణి కేసు విచారణ సోమవారంతో పూర్తి అయినట్టు సమాచారం.. ఈకేసుకు సంబంధించి డిసెంబర్ 2న నివేదికను సమర్పించాల్సిందిగా హైకోర్టు గడువు విధించిన విషయం తెలిసిందే. దీంతో సీఐడీ అధికారులు మంగళవారం హైకోర్టుకు నివేదికను సమర్పించే అవకాశం ...మిగతా 2లో

# శ్రీరంగనాథుడికి టిటిడి పట్టువస్త్రాలు సమర్పణ



**తిరుమల, డిసెంబర్1 (నినాదం):** తమిళనాడు శ్రీరంగంలోని శ్రీ రంగనాథ స్వామివారికి సోమవారం టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న టిటిడి చైర్మన్‌కు శ్రీరంగం ఆలయ జాయింట్ కమిషనర్ పి.శివ రామన్, ప్రధానార్చకులు సుందరభట్టర్ సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చైర్మన్ పట్టువస్త్రాలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా వెళ్లి స్వామి వారికి సమర్పించారు. దర్శనానంతరం ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను చైర్మన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు నరేష్ కుమార్, పలువురు అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## హిల్ట్ పాలసీ పేరుతో

# వేలకోట్ల కుంభకోణం

### 9 వేల ఎకరాల్లో రియల్‌ఎస్టేట్ వ్యాపారం

### గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన బిజెపి

### ప్రభుత్వ అక్రమాలకు నిరసనగా 7న ధర్నా



**హైదరాబాద్, డిసెంబర్ 1 (నినాదం):** హిల్ట్ పాలసీ పేరుతో రూ.వేలకోట్ల కుంభకోణం జరుగుతోందని గవర్నర్‌కు బిజెపి ఫిర్యాదు చేసింది. తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు నేతృత్వంలో పార్టీ ప్రతినిధుల బృందం గవర్నర్‌ను కలిసింది. అక్రమాలు జరగకుండా చూడాలని వినతిపత్రం అందజేసింది. గవర్నర్‌ను కలిసిన వారిలో భాజపా శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ...మిగతా 2లో

## హిల్ట్ పాలసీపై విపక్షం అవాస్తవాలు ప్రచారం

2

### గతంలో బిఆర్ఎస్ హయాంలో ఇచ్చిన జివో అమలు

### కాలుష్య నియంత్రణకు పరిశ్రమలు తరలిస్తున్నాం: శ్రీధర్ బాబు

## అందుబాటులోకి

# కైలాసగిరి గ్లాస్ బ్రిడ్జి

### ప్రారంభించిన ఎంపి శ్రీరత్

2





## మహిళా సంఘాలకు మరో 448

# అద్దె బస్సులు

**హైదరాబాద్,డిసెంబర్1(నినాదం):** తెలంగాణలోని మహిళా సంఘాల సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఊతమిచ్చింది. మహిళా సంఘాలకు మరో 448 అద్దె బస్సులు ...మిగతా 2లో

## పాలమూరు బిడ్డగా

# ఈ గడ్డను అభివృద్ధి చేస్తా

### బూర్గుల తరవాత నాకే అవకాశం ఇచ్చారు

- దశాబ్దాల జిల్లా కరువును పారదోలుతా
- గత పదేళ్ల బిఆర్ఎస్ కాలంలో తీవ్రనిర్లక్ష్యం
- నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతలను పూర్తి చేస్తా
- సర్పంచ్‌లుగా మనవారినే గెలిపిస్తే మంచిది
- మక్తల్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



2



## కేరళ సిఎం పినరయ్ విజయన్‌కు

# ఇడి నోటీసులు

### రూ.2,000 కోట్ల మసాలా బాండ్ కేసులో నోటీసులు జారీ

**తిరువనంతపురం, డిసెంబర్1 (నినాదం):** కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ షాకిచ్చింది. రూ.2,000 కోట్ల మసాలా బాండ్ కేసులో నోటీసులు జారీ చేసింది. సీఎంతోపాటూ ఆయన పర్సనల్ సెక్రటరీ, ఆర్థికశాఖ మాజీ మంత్రి థామస్ ఐజాక్‌కు సోమవారం షోకాజ్ నోటీసులు పంపింది. 2019లో మసాలా బాండ్ జారీలో విదేశీ మారకపు నిర్వహణ చట్టాన్ని ఉల్లంఘించారనే ఆరోపణలపై ఈ నోటీసులు జారీ ...మిగతా 2లో



## తిరుమల పరకామణి కేసు నేడు హైకోర్టుకు సిఐడి నివేదిక

మొదటి పేజీ తరువాయి

ఉంది. హైకోర్టు ఆదేశాల మేరకు పరకామణి కేసును అక్టోబర్ 27న సీఐడీ అడిషనల్ డీజీ రవిశంకర్ అయ్యనార్ నేతృత్వంలో సీఐడీ విచారణ చేపట్టింది. ఈ కేసులో వైసీపీ ప్రభుత్వ హయాంలో టీటీడీ చైర్మన్లుగా పని చేసిన వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి, అప్పటి ఈవో ధర్మారెడ్డితో పాటు పలువురిని సీఐడీ అధికారులు విచారించారు. మొత్తం 35 మందిని విచారించారు. అలాగే ఈ కేసులో ఫిర్యాదుదారుడు సీఐ సతీష్ కుమార్ విచారణకు వెళ్తూ హత్యకు గురవడం మరో సంచలనమనే చెప్పుకోవాలి. చెన్నై, బెంగుళూరు, విశాఖపట్నం, హైదరాబాద్, తిరుపతిల్లో నిందితుడు రవికుమార్, ఆయనకు సంబంధించిన వారి ఆస్తులను పరిశీలించి, వాటి డాక్యుమెంట్లను సీఐడీ సేకరించింది. గత ప్రభుత్వంలో లోక్ అదాలత్ రాజీ నేపథ్యంలో తిరుపతి రెండవ అదనపు కోర్టు సిబ్బందిని కూడా సీఐడీ అధికారులు ప్రశ్నించారు. నేటితో ఈ కేసు విచారణ పూర్తి కానుంది. దీంతో సుమారు 156 పేజీల నివేదికను రేపు హైకోర్టుకు సీఐడీ సమర్పించే అవకాశం ఉంది.

### అందుబాటులోకి

## కైలాసగిరి గ్లాస్ బ్రిడ్జి

**విశాఖపట్నం,డిసెంబర్1 (నినాదం):**

విశాఖనగరంలోని కైలాసగిరిపై ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన గ్లాస్ బ్రిడ్జిని ఎంపీ శ్రీభరత్, మేయర్ పీలా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రణవ్‌గోపాల్ మాట్లాడుతూ.. వీఎంఆర్డీఏ ద్వారా పర్యాటకానికి పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. విశాఖను పర్యాటక రాజధానిగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. సుమారు రూ.7 కోట్ల నిధులతో గ్లాస్ బ్రిడ్జిని నిర్మించినట్లు తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూడా తట్టుకునేలా గ్లాస్ బ్రిడ్జి డిజైన్ చేశామన్నారు. త్వరలో కైలాసగిరిపై త్రిశూల్ ప్రాజెక్టు కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి 40 ఎంఎం మందం కలిగిన ల్యామినేటెడ్ గాజును జర్మనీ నుంచి దిగుమతి చేసుకున్నట్లు తెలిపారు. ఒకేసారి 500 టన్నుల బరువు మోయగలదని.. గంటకు 250కి.మీ వేగంతో గాలులు వీచినా తట్టుకోగలదన్నారు. ఒకేసారి 40 మంది పర్యాటకులు ఎక్కి ప్రకృతి అందాలు వీక్షించవచ్చని తెలిపారు.

## మహిళా సంఘాలకు మరో 448 అద్దె బస్సులు

మొదటి పేజీ తరువాయి

కేటాయించింది. ఈ మేరకు ప్రభుత్వ నిర్ణయాన్ని మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ వెల్లడిరచారు. రాష్ట్రంలో మహిళాశక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల ద్వారా బస్సులను కొనుగోలు చేయించి, వాటిని ఆర్టీసీకి అదెకు ఇప్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే మొదటి విడతలో ఉమ్మడి వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాల్లోని 150 మహిళా సంఘాలకు 150 బస్సులను కొనుగోలు చేసింది.

## కేరళ సిఎం పినరయ్ విజయన్‌కు ఇడి నోటీసులు

మొదటి పేజీ తరువాయి

చేసింది. రూ.466 కోట్ల లావాదేవీలకు సంబంధించి ఈ నోటీజులు జారీ చేసినట్లు తెలిసింది. రాష్ట్ర అభివృద్ధి కోసం రూ.50 వేల కోట్లను సేకరించే ప్రణాళికలో భాగంగా పినరయి విజయన్ ప్రభుత్వం ఈ బాండ్లను తీసుకువచ్చింది. అయితే ఈ నిధులను అక్రమంగా మళ్లించారని, ఫెమా చట్టాన్ని ఉల్లంఘించారని ఈడీ ఆరోపిస్తోంది. దానిలో భాగంగా ఈ జనవరిలో థామస్‌కు దర్యాప్తు సంస్థ సమన్లు జారీ చేసింది. ప్రస్తుతం ఇచ్చిన షోకాజ్ నోటీసులు రూ.468 కోట్ల లావాదేవీలకు సంబంధించినవని అధికారులు వెల్లడిరచారు. ఈ నోటీసుల కింద సీఎం వ్యక్తిగతంగా దర్యాప్తు సంస్థ ముందు హాజరుకావాల్సిన అవసరం లేదు.2019లో మసాలా బాండ్ జారీలో విదేశీ మారకపు నిర్వహణ చట్టాన్ని ఉల్లంఘించారనే ఆరోపణలపై ఈ నోటీసులు జారీ అయ్యాయి. 2019లో కేరళ రాష్ట్రం మసాలా బాండ్లను జారీచేసింది. ఆ తరహా బాండ్లను జారీ చేసిన తొలి రాష్ట్రం కేరళనే. భారత సంస్థలు విదేశాల్లో స్థానిక కరెన్సీలో కాకుండా భారత కరెన్సీలో వీటిని జారీ చేశాయి. దేశీయంగా వృద్ధికి దోహదపడేలా విదేశీ ఇన్వెస్టర్ల నుంచి నిధులు సేకరించడం, రూపాయి అంతర్జాతీయాకరణ వీటి ఉద్దేశం. ఈ బాండ్ల ద్వారా కేరళ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ బోర్డ్ రూ.2వేల కోట్లమేర సమీకరించింది. తర్వాత అవి లండన్ ఎక్స్ఛేంజీకి ఎంట్రీ ఇవ్వడం ద్వారా ఆ మొత్తం విలువ రూ.2,150 కోట్లకు పెరిగింది.

## విపక్షాల ఆందోళన.. వాయిదాల పర్వం

మొదటి పేజీ తరువాయి

ప్రధాని మోదీ ప్రసగించారు. లోక్‌సభలో ప్రశ్నోత్తరాలు జరుగుతుందంటూ స్పీకర్ ప్రకటించారు. కానీ ముందుగా తాము ప్రతిపాదించిన సమస్యలపై చర్చ జరగాలంటూ విపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. అన్ని అంశాలపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నమని స్పీకర్ ఓం బిర్లా విపక్షాలకు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రశ్నోత్తరాలకు సహకరించాలంటూ విపక్షాలకు ఆయన స్పష్టం చేశారు. కానీ విపక్ష సభ్యులు మాత్రం ముందుగా తాము ప్రతిపాదించిన అంశాలపై చర్చ జరగాలని డిమాండ్ చేశారు. దీంతో విపక్ష ఎంపీల తీరుతో స్పీకర్ ఓం బిర్లా తీవ్ర అసహనం చెందారు. ఈ సభను మధ్యాహ్నం 12.00 గంటకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమయంలో సైతం విపక్ష ఎంపీ తీరు అదే విధంగా ఉండడంతో.. తిరిగి సభను మధ్యాహ్నం 2.00 గంటలకు మరోసారి స్పీకర్ వాయిదా వేశారు. మరోవైపు బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి బాధ నుంచి ప్రతిపక్షాలు బయటకు రాలేదంటూ ప్రధాని మోదీ చేసి వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ స్పందించారు. పార్లమెంట్‌లో ప్రజాసమస్యలు లేవనెత్తడం డ్రామా కాదని ఆమె పేర్కొన్నారు. విమర్శకుల నోరు మూయిస్తున్నారంటూ కేంద్రంపై ప్రియాంకాగాంధీ మండిపడ్డారు.

# సూపర్ సిక్స్ పథకాలను సక్సెస్ చేసి చూపాం

మొదటి పేజీ తరువాయి

కాదని, ఒక మార్పు రావాలని సీఎం చంద్రబాబు అన్నారు. అభివృద్ధి పనుల వివరాలన్నీ సచివాలయంలో అందుబాటులో ఉండాలని చెప్పారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్న ఏకైక ప్రభుత్వమిది. మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించే సౌకర్యం కల్పించాం. ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం అమలు చేస్తున్నాం. సూపర్ సిక్స్ హామీలు ఇస్తే.. అవి అసాధ్యమన్నారు. వాటిని సక్సెస్ చేశాం. 18 నెలల్లో పింఛన్ల కోసమే రూ. 50వేల కోట్లు ఖర్చు పెట్టాం. ఐదేళ్లలో రూ.1.65లక్షల కోట్లు పింఛన్లకు ఖర్చు చేస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ స్థాయిలో పింఛన్ల ఖర్చు లేదు. ఒకప్పుడు ఒక నెల పింఛను తీసుకోకపోతే వాటిని ఇచ్చేవారు కాదు. ఇప్పుడు 2,3 నెలల పింఛను ఒకేసారి తీసుకునే వెసులుబాటు కల్పించాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు అమలు చేస్తున్నాం అని వివరించారు. మహిళలకు స్త్రీశక్తి ద్వారా ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాం. రైతాంగం ఆదాయం మెరుగవ్వడం కోసం పంచ సూత్రాలు అమలు చేస్తున్నాం. త్వరలో చింతల పూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తాం.




పోలవరం కుడి కాలువ ద్వారా ఈ ప్రాంతానికి నీళ్లు ఇస్తాం. తద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయి. రైతు సేవా కేంద్రాల ద్వారా ఏయే పంటలు వేయాలి? ఏ మందులు వాడాలి? నీటి సంరక్షణ తదితర వివరాలు తెలియజేస్తాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన మాట అమలు చేసి చూపుతున్నాం అన్నారు. ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తున్నాం. మహిళలను ప్రోత్సహిస్తున్నాం. రాయితీలు ఇస్తాం. ప్రతి జిల్లాల్లో పరిశ్రమలు రావాలి.. కుటుంబానికో పారిశ్రామికవేత్త రావాలి. వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూనే పరిశ్రమలు తీసుకొస్తాం.

కొల్లేరు సరస్సు సమస్య.. ఎన్నో ఏళ్ల నుంచి ఉంది. దానికి పరిష్కారం చూపుతాం. 2027 గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి చేసి జాతికి అంకితమిస్తాం అని పునరుద్ఘాటించారు. అమరావతి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. 2028 నాటికి మొదట దశ పనులు పూర్తవుతాయి. ప్రపంచంలోనే ఇదొక సుందర రాజధాని అవుతుంది. రోడ్ల విషయంలో సమస్యలున్నాయి. జనవరిలోపు రోడ్లపై ఉన్న గుంతలు పూడుస్తామని హామీ ఇస్తున్నా. పవన్ కల్యాణ్ ఒక మాట పదేపదే చెబుతుంటారు. మరో 15 ఏళ్లు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండాలని అంటుంటారని చంద్రబాబు తెలిపారు. తమ ప్రభుత్వంలో పింఛన్ల పంపిణీకి ఏడాదికి రూ.33వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో వంద మందిలో పదమూడు మందికి పెన్షన్లు ఇస్తున్నామని.. వారిలో 59శాతం మంది మహిళలే ఉన్నారని వివరించారు. తమ ప్రభుత్వానికి కష్టాలు, అప్పులు ఉన్నాయని, ఆదాయం లేదని.. అయినా ఒకేసారి రూ.4వేలకు పింఛన్లు పెంచామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం ముక్కుతూ, మూలుగుతూ రూ. 250ల చొప్పున పెంచిందని విమర్శించారు. జనాభాను పెంచాల్సిన అవసరం ఉందని.. లేకపోతే మిషన్లతో పనిచేయించాల్సి ఉంటుందని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.

గత వైసీపీ ప్రభుత్వం రైతులకు రూ.1650 కోట్లు బకాయిలు పెట్టిందని మండిపడ్డారు. ఆ బకాయిలను తీర్చడమే కాదని, ఇప్పుడు కొనుగోలు చేసిన ధాన్యానికి కూడా నాలుగు గంటల్లో పైసలు ఇస్తున్నామని వివరించారు. 25 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు పథకాన్ని వినియోగించుకున్నారని గుర్తుచేశారు. ఇప్పటి వరకు రూ.550 కోట్లు ఉచిత బస్సు పథకానికి ఖర్చు చేశామని వెల్లడిరచారు. చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. ఇదిలావుంటే ఏలూరు కలెక్టర్ పనితీరుపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. స్వయంగా తానే గ్రామసభ నిర్వహిస్తున్నానని చెప్పుకొచ్చారు. ప్రజాసమస్యలపై సిబ్బంది కనీస అవగాహన లేకుండా గ్రామసభకు ఎలా వచ్చారని కలెక్టర్ వెట్రి సెల్వినీ సీఎం ప్రశ్నించారు. ఒక గ్రామంలో ఎన్ని టాయిలెట్స్, ఎన్ని ఇళ్లు ఉన్నాయనే కనీస అవగాహన లేకుండా గ్రామసభకు ఎలా వచ్చారని ఫైర్ అయ్యారు. తమ ప్రభుత్వం మొక్కుబడిగా గ్రామసభలు నిర్వహించడం లేదని మండిపడ్డారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల ఆదాయం పెరిగే విధంగా అధికారులు

## పాలమూరు బిడ్డగా ఈ గడ్డను అభివృద్ధి చేస్తా

**నారాయణపేట,డిసెంబర్1(నినాదం):**

పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులను పదేళ్లపాటు గత బిఆర్‌ఎస్ పాలకులు తీవ్ర నిర్లక్ష్యం చేశారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ, ప్రత్యేక తెలంగాణలోనూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఈ ప్రాంతానికి ఏదైనా చేయాలని గతంలో ఏ నేత కూడా అనుకోలేదని విమర్శించారు. అందుకే ఈసారి ఇక్కడి ప్రజలు 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపించారన్నారు. నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన` ప్రజా విజయోత్సవాల బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి కావొస్తుంది. రెండేళ్ల విజయోత్సవ సభను మక్తల్‌లో నిర్వహించుకోవడం సంతోషంగా ఉంది. స్వాతంత్య్రం వచ్చిన తొలినాళ్లలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి బూర్గుల రామకృష్ణారావు సీఎం అయ్యారు. ఆ తర్వాత 75 ఏళ్లలో ఎవరూ కాలేదు. ఇన్నాళ్లకు పాలమూరు బిడ్డ రాష్ట్ర సీఎంగా మీ ముందు నిలబడ్డారు. పాలమూరుకు ఏది కావాలన్నా చేసి మీ రుణం తీర్చుకుంటానని అన్నారు. దశాబ్దాలుగా పాలమూరు జిల్లా కరవు, వలసలకు మాత్రమే పేరు పొందింది. ఇక్కడి నుంచి ఎంపీగా చేసిన మాజీ సీఎం కెసిఆర్ కూడా ఈ జిల్లాకు ఏం చేయలేదు. ప్రాజెక్టులను పదేళ్లపాటు నిర్లక్ష్యం చేశారు. ఈసారి పాలమూరు బిడ్డను ప్రజలు గెలిపించి అధికారం కట్టబెట్టారని సీఎం రేవంత్ అన్నారు. కేసీఆర్ రూ.8 లక్షల కోట్ల అప్పు చేశారు. ఆ అప్పులు తీరుస్తూనే.. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. అభివృద్ధిని అడ్డుకునే వాళ్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించొద్దు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న వాళ్లను గెలిపిస్తే.. గ్రామం అభివృద్ధి చెందదు. మంత్రుల వద్దకు వెళ్లి గ్రామానికి నిధులు అడిగే నేతలను సర్పంచ్‌లుగా గెలిపించుకోవాలి. ఈసారి పాలమూరు జిల్లా ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని నిర్ణయించాం. పదేళ్లు నిర్లక్ష్యానికి గురైన నారాయణపేట` కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టాం. ఈ ప్రాజెక్టుపై కేసులు వేసి అడ్డుకున్నారు. రైతులు నష్టపోవద్దని ఎకరాకు రూ.20 లక్షల పరిహారం ఇచ్చేందుకు ముందుకొచ్చాం. పాలమూరు జిల్లాలో కృష్ణానది పారుతున్నా.. ఇక్కడి నేలకు నీళ్లు అందలేదు. మాయగాళ్ల మాటలు విని.. ప్రాజెక్టులు, అభివృద్ధి




పనులను అడ్డుకోవద్దు. ఇరిగేషన్, ఎడ్యుకేషన్‌లను ప్రాధాన్య అంశాలుగా తీసుకున్నాం అని సిఎం రేవంత్ అన్నారు. మక్తల్ పర్యటనలో భాగంగా రూ.200 కోట్లతో సమీకృత గురుకుల పాఠశాల సముదాయ భవనాలు, మక్తల్` నారాయణపేట మధ్య నాలుగు లైన్ల రోడ్డు, మక్తల్‌లో క్రీడాభవనం తదితర అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అంతకుముందు వనపర్తి జిల్లా ఆత్మకూరులో పర్యటించారు. రూ.151.92 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. జూరాల దిగువన హైలెవల్ వంతెన నిర్మాణం, ఆత్మకూరు మున్సిపాలిటీలో 50 పడకల ఆస్పత్రి నిర్మాణం వంటివి ఇందులో ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో, ప్రత్యేక తెలంగాణ సిద్ధించిన తర్వాత కూడా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నిర్లక్ష్యానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను పట్టించుకోలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ పాలనలో జిల్లాకు తీరని అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే.. ఆటోడ్రైవర్లను మాజీ మంత్రి కేటీఆర్ అండ్ కో రెచ్చగొట్టి తమ మీదకు పంపుతున్నారని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు గట్టి వార్నింగ్ ఇచ్చారు సీఎం. తమ ప్రభుత్వంలో పేదలకు కూడా సన్నబియ్యం ఇస్తున్నామని గుర్తుచేశారు. మహిళలను వ్యాపార వేత్తలుగా మార్చేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. దేశానికి, రాష్ట్రానికి పాలమూరును ఆదర్శంగా మారుస్తామని వివరించారు. ఇప్పటిదాకా మక్తల్ నారాయణపేట కొడంగల్‌కు సాగునీరు ఇవ్వాలని ఎవ్వరికీ అనిపించలేదు. కానీ 12 మందిని మీరు ఆశీర్వదించి పంపిస్తే నాకు ఇక్కడి ప్రజలకు సేవ చేసే అవకాశం వచ్చింది. మన కష్టాలను తీర్చేందుకు ఎవ్వరూ బాధ్యత తీసుకోలేదు. కానీ మీ సోదరుడిగా.. మీతో పాటు పెరిగిన బిడ్డగా సీఎంగా వచ్చాను. పాలమూరు గడ్డ ప్రేమిస్తే ప్రాణం ఇస్తుంది. కానీ మోసగిస్తే పాతాళానికి తొక్కింది.. ఇది కేసీఆర్ విషయంలో జరిగింది. గతంలో కేసీఆర్‌ను ఎంపీగా గెలిపించి.. సీఎంగా చేస్తే.. మన జిల్లాలో ఎలాంటి ప్రాజెక్టు పూర్తి చేయలేదు. రూ.12 కోట్లు కేటాయించి సంగంబండ రిజర్వాయర్ పూర్తి చేయలేదు. అందుకే ఎవరికో పెద్దరికం ఇవ్వొద్దని.. మన బిడ్డ సీఎంగా ఉండాలని మీరు కోరుకున్నారు. మంత్రి మండలి సహకారంతో.. ఇక్కడ అన్ని ప్రాజెక్టుల పనులు పూర్తి చేస్తున్నాం.. గతంలో జీవో నెంబరు` 69 ద్వారా వచ్చిన నారాయణపేట ` కొడంగల్ ప్రాజెక్టును పక్కన పెట్టారు. కానీ మేము అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేస్తున్నాం. ఇప్పటికీ కొంతమంది అడ్డంకులు పెట్టారు.. కానీ మా మంత్రి వాకిటి శ్రీహరి రైతులతో మాట్లాడి.. ఎకరానికి రూ.20 లక్షల పరిహారంతో 95 శాతం మంది రైతులు భూములు ఇవ్వడానికి ఒప్పుకోవడంతో పనులు ప్రారంభించాం. ఇది నా జీవితంలో చాలా సంతోషకరమైన విషయం. రెండు సంవత్సరాల్లో ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తాం.. ఈ ప్రాజెక్టుకు ఎవరైనా అడ్డుపడితే ఊరుకోం' అని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. 'విద్యాభివృద్ధి కూడా ముఖ్యం. బీసీ లెక్క చేసి.. దేశానికి ఆదర్శంగా నిలిచాం. సంక్షోభం దిశలో ఉన్న రాష్ట్రాన్ని సక్కగా చేస్తున్నా. స్థానిక ఎన్నికలపై మాట్లాడుతూ.. కాళ్లల్లో కట్టెలు పెట్టే వారిని సర్పంచులుగా గెలిపిస్తే.. మళ్లీ అడ్డంకులు సృష్టిస్తారు. డిసెంబరు 8, 9వ తేదీల్లో గ్లోబల్ సమ్మిట్ పెట్టుకుని.. మన తెలంగాణ రాష్ట్ర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటుదాం. ఇన్ని చేస్తుంటే.. మీరు సర్పంచులుగా వేరే వారిని గెలిపిస్తే.. అభివృద్ధిని అడ్డుకుంటారు. పార్టీలను పదేళ్లు పక్కన పెడదాం.. మన పాలమూరును అభివృద్ధి చేసుకుందాం. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైతే మమ్మల్ని గెలిపించారో.. ఇప్పుడు సర్పంచులుగా కాంగ్రెస్ నేతలను ఆశీర్వదించి.. మన ప్రభుత్వ అభివృద్ధిని కొనసాగించాలి. మీ అందరి ఆశీర్వాదం తీసుకుని తెలంగాణ రాష్ట్రం మొత్తం తిరుగుతా' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఓటమిని కూడా అంగీకరించలేని విపక్షం


మొదటి పేజీ తరువాయి

కోసం విపక్షాలు కూడా మాతో కలిసి రావాలి. అన్ని అంశాలపై సానుకూల చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నాను. దేశ ప్రగతి కోసం సలహాలు, సూచనలు ఇవ్వాలి. కొత్త ఎంపీలకు స్ఫూర్తి కలిగించేలా మన ప్రవర్తన ఉండాలి' అని ప్రధాని పేర్కొన్నారు.బిహార్ ఓటమి నుంచి ఇంకా బయటకు రాలేదంటూ ప్రతిపక్షాలకు ప్రధాని నరేంద్ర మోదీ చురకలంటించారు. ఓటమి బాధ నుంచి బయటకు రావాలంటూ ఇండి కూటమిలోని భాగస్వామ్య పక్షాలకు ఆయన సూచించారు. మీ బాధ్యతను మీరు నిర్వర్తించండంటూ ఆయా పార్టీలకు ప్రధాని హితవు పలికారు. పార్లమెంటులో బలమైన అంశాలతోపాటు ప్రశ్నలు లేవనెత్తండంటూ వారికి కీలక సూచన చేశారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం అంటే ఈ రోజు నుంచి ప్రారంభమయ్యాయి. తమ ప్రధాన లక్ష్యం దేశాభివృద్ధి మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో అందరి అభిప్రాయాలు తెలుసుకోవాలన్నారు. చట్టసభల్లో సమయానుకూలంగా చర్చలు తప్పనిసరి అని వివరించారు. అన్ని అంశాలపై సానుకూల చర్చలు జరుగుతాయని తాను ఆశిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు.ఈ పార్లమెంట్ సమావేశాల్లో అన్ని అంశాలపై చర్చలు సానుకూలంగా జరుగుతాయని ఆశిస్తున్నాను. దేశ ప్రగతి కోసం మంచి సూచనలు, సలహాలు ఇవ్వాలని చట్టసభ సభ్యులను విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రజాస్వామ్య దేశంలో అందరి అభిప్రాయాలు తెలుసుకోవాలి. కొత్త ఎంపీలకు స్ఫూర్తి కలిగించేలా మన ప్రవర్తన ఉండాలి. నినాదాలు చేస్తూ సభా కార్యక్రమాలకు అడ్డుతగలవద్దని కోరుతున్నాను. విపక్షాలు ఓటమి నిరాశను అధిగమించాలి. అవి తమ బాధ్యతను నిర్వర్తించాలి. బలమైన అంశాలను లేవనెత్తాలి అని మోదీ సూచించారు. గత పదేళ్లుగా ప్రతిపక్షాలు ఆడుతున్న ఆట దేశ ప్రజలకు ఇక ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. వారు తమ వ్యూహాన్ని మార్చుకోవాలి. వారికి కొన్ని టిప్స్ ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నాను అని ప్రధాని విపక్షాలకు చురకలంటించారు. జీఎస్టీ సంస్కరణల తర్వాత ప్రజలు సంతోషంగా ఉన్నారని మోదీ ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ ప్రధాన లక్ష్యం దేశాభివృద్ధి మాత్రమేనని వెల్లడిరచారు. వికసిత్ భారత్ లక్ష్యం సాధించేందుకు ప్రయత్నిస్తున్నామని, ఈసారి పార్లమెంట్ సెషన్ కూడా దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు బాటలు పరుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. సోమవారం ఉదయం 11 గంటలకు ఈ సమావేశాలు ప్రారంభంకాగా, ఇవి ఈనెల 19వ తేదీ వరకు కొనసాగుతాయి. సెలవు రోజులు మినహా మొత్తం 15 రోజులపాటు ఈ శీతాకాల సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులు ఆమోదం పొందనున్నాయి. ఈ సమావేశాలు సజావుగా సాగేందుకు సహకరించాలని విపక్షాలను కేంద్రం కోరింది. ఆదివారం రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షతన న్యూఢల్లీలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ భేటీ అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. పార్లమెంట్ సజావుగా సాగేందుకు సహకరించాలని, ఆటంకాలు సృష్టించ వద్దని విపక్షాలను కోరామన్నారు. దాదాపు గంటన్నర పాటు ఈ అఖిలపక్ష భేటీ జరిగింది.

## హిల్ట్ పాలసీ పేరుతో వేల కోట్ల కుంభకోణం

మొదటి పేజీ తరువాయి

వీరేందర్ గౌడ్, ఎన్వీ సుభాష్ తదితరులు ఉన్నారు. హైదరాబాద్ పారిశ్రామిక ప్రాంతాల్లోని భూములను బహుళ వినియోగ జోన్లుగా మార్చేందుకు ప్రభుత్వం 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్' (హిల్ట్) పాలసీని అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. 'హిల్ట్ పాలసీ ద్వారా అక్రమాలు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. 9 వేల ఎకరాలను రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేసేందుకు యత్నిస్తోంది. అప్పటి, ఇప్పటి ధరలు పోల్చి చూస్తే అక్రమాలు తెలుస్తున్నాయి. కోకాపేటలో భూముల ధర ఇటీవల ఎంత పలికిందో మనం చూశాం. ఈ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అమలు చేస్తోంది. ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ డిసెంబర్ 7న ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహిస్తాం. జీహెచ్‌ఎంసీ విస్తరణలోనూ



అనేక కుట్రలు ఉన్నాయని నేతలు ఆరోపించారు.అనంతరం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. హిల్ట్ పాలసీని వ్యతిరేకిస్తూ గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇండస్ట్రియల్‌కు కేటాయించిన భూములను హిల్ట్ పేరుతో రియల్ ఎస్టేట్‌గా మారుస్తూ కోట్ల రూపాయలు అవకతవకలకు తెర లేపుతున్నారని ఆరోపించారు. మార్కెట్ వాల్యూ కన్నా తక్కువ రేట్లకు ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. 6 లక్షల 30 వేల కోట్ల విలువైన 9292 వేల ఎకరాల భూములను కేవలం 5 వేల కోట్లకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందా..? పరిపాలన చేస్తుందా.. అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందింది కాబట్టే ఇండస్ట్రియల్ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెట్టి లబ్ది పొందుతున్నారని వ్యాఖ్యలు చేశారు. హిల్ట్‌కు వ్యతిరేకంగా ఈనెల 7న ఇందిరా పార్కు వద్ద మహాధర్నా చేపట్టబోతున్నామని ప్రకటించారు. హిల్ట్ పాలసీపై ప్రభుత్వంతో చర్చిస్తానని గవర్నర్ హామీ ఇచ్చారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు వెల్లడించారు.

## హిల్ట్ పాలసీపై విపక్షం అవాస్తవాలు ప్రచారం

**హైదరాబాద్,డిసెంబర్1(నినాదం):**

హిల్ట్ పాలసీపై విపక్షం అవాస్తవాలు ప్రచారం చేస్తోందని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. లీజుకు ఇచ్చిన ప్రభుత్వ భూములను కన్వర్షన్ చేసే అవకాశం ఇవ్వలేదని స్పష్టం చేశారు. పట్టాలు ఉండి.. సొంత భూములు ఉన్నవారికే కన్వర్షన్ ఫీజు పెట్టామని తెలిపారు. గత సర్కారే ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసే జీవో ఇచ్చిందన్నారు. భారత రాష్ట్ర సమితి హయాంలో ప్రభుత్వ భూములపై యాజమాన్య హక్కులను పారిశ్రామికవేత్తలకు ఇచ్చే జీవో తీసుకొచ్చారు. ఖాయిలా పడిన పరిశ్రమల భూములను వినియోగంలోకి తెచ్చే ప్రయత్నమే హిల్ట్ పాలసీ. ప్రభుత్వ భూమిపై హక్కును బదిలీ చేస్తున్నామనేది అబద్ధం. హిల్ట్ పాలసీలో ఎస్ఆర్‌వో రేటు కంటే ఎక్కువ ఫీజు నిర్ణయించాం అని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఇందులో రైతులకు సంబంధించిన భూములు లేవన్నారు. ఇకపోతే బిఆర్‌ఎస్ తెచ్చిన జీవోనే తాము ముందుకు తీసుకుని వెళుతున్నామని అన్నారు. నగరాన్ని కాలుష్యం నుంచి కాపాడాలన్న ఉద్దేశ్యంతోనే నగరంలో బాలానగర్, ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న పరిశ్రమలను ఓఆర్‌ఆర్‌కు ఆవలకి తరలిస్తున్నామని అన్నారు.

IN THE COURT OF THE HON'BLE II ADDL. SENIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT
O.S.No. 810 of 2025

Between:-
1) Rallabhandi Prasad Venkata Lakshmi Narasimha
2) Rallabhandi Sujatha Rani
Both are Rep. by their G.P.A. holder Smt. K. Sowdhamini
.... Petitioners / Plaintiffs
AND
1) The Tahsildar, Uppal Mandal, Medchal Malkajgiri District.
2) All Concerned
.... Respondents / Defendants

Please take notice that the Petitioners/Plaintiffs have filed the above Suit for Declaration to declare the Plaintiffs as Legal Heirs of Late Rallabhandi Goutama Purnachandra Rao. The same is posted to 16-12-2025 for objections. In this regard, General Public are hereby informed that anybody is having any objection for declaring them as legal heirs to late Rallabhandi Goutama Purnachandra Rao and the Hon'ble Court ordered for notice for calling objections.

If anybody having any objection for declaring the petitioners as legal heirs may appear before the Hon'ble II Addl. Senior Civil Judge, Medchal Malkajgiri District at 10.30 AM on 15-12-2025 either in person or through an advocate, failing which matter will be decided as per law in your absence.

(By the Order of the Court)

M/s Gokul Rama Rao, V.Raju Goud, M.Krishna Sai, B.Shanmuka Srinivas, K.Anusha Sri & D.Mahimanvitha, Counsel for the Plaintiffs
H. No. 16-2-705/39/A, Professor Colony, Malakpet, Hyderabad-500036. Mobile: 9393053555 | 9089385555. Email: ramaragogul@gmail.com

IN THE COURT OF THE HON'BLE IV ADDL. JUNIOR CIVIL JUDGE RANGA REDDY AT: L.B. NAGAR
O.S.NO.858 OF 2025

Between:
SMT. KANCHANPALLY RAMA DEVI AND ANOTHER ....Plaintiffs
AND
1. THE MANDAL REVENUE OFFICER/TAHSILDAR, Saroornagar Mandal, Ranga Reddy District and another ...Defendants

To
1. THE MANDAL REVENUE OFFICER/TAHSILDAR, Saroornagar Mandal, Ranga Reddy District.
2. ALL CONCERNED

Take notice that above Plaintiffs Smt. Kanchanpally Rama Devi and another filed above suit to declare Smt. Kanchanpally Rama Devi and Sri. Kanchanpally Vinod Kumar alone as legal heirs and successors to the estate i.e. Suit Schedule Property of Late Sri. K. Krishna Rao and for other reliefs. The above matter is posted to 15.12.2025, therefore any person, Financial Institutions, Banks, Government or its agencies having any right to whatsoever nature may inform their objections if any on 15.12.2025 at 10.30 A.M. before the Hon'ble IV Addl. Junior Civil Judge, Ranga Reddy, L.B. Nagar, in person or by an Advocate duly instructed. If no objections are received the matter will be heard and determined in accordance with law.

SUIT SCHEDULE PROPERTY
All that part and parcel of land marked as Plot No.120, in Survey No.585 admeasuring 236 Sq.Yds or equivalent to 197.31 Sq.Mts situated at Nadergul Village, Saroornagar Mandal, Ranga Reddy District and bounded as follows
NORTH: Plot No.121 SOUTH: Plot No.119 EAST Plot No.123, WEST 25' Wide Road

(BY ORDER OF THE COURT)
VIKRAM RAGI, Advocate,
#16-11-511/D/33, Shalivahana Nagar, Moosarambagh, Hyderabad 500 036,
M: 9885064886

## ధాన్యం అన్‌లోడింగ్ వేగవంతం చేయాలి

**అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** మిల్లర్లకు ధాన్యం అన్‌లోడింగ్ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ సూచించారు. సోమవారం వెంకటేశ్వర పారా బాయిల్డ్ రైస్ మిల్లునుఆయన సందర్శించి, ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. సీఎంఆర్ (కస్టమ్ మిల్లేడ్ రైస్) సరఫరాను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అన్‌లోడింగ్, డ్రైయింగ్, స్టోరేజ్, ప్రాసెసింగ్ వంటి దశలను వివరంగా పరిశీలించిన ఆయన అలస్యాలు జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని మిల్లర్లను ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు – అన్‌లోడింగ్ ప్రక్రియ సమయానికి పూర్తి కావాలని ఆయన సూచించారు. ఈ పర్యటనలో డీసీఎస్‌ఓ కిరణ్ కుమార్, సివిల్ సప్లై అధికారి సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

**బ్యాంక్ ఆఫ్ బరోడా**
ఇంటి నెం. 4-5-148, కమాన్ నుండి ఝుండా రోడ్, పెద్దపల్లి-505172, పెద్దపల్లి జిల్లా.

**బంగారం వేలము ప్రకటన**

దిగువ తెలిపిన రుణ గ్రహీతలకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమనగా, మీ మీ లోన్ ఖాతాలలో గల బకాయిలను సకాలంలో చెల్లించడంలో మీరు విఫలమయ్యారు. ఈ విషయమై పోస్ట్ ద్వారా మీకు పంపిన నోటీసులు మీకు అందినవి/బ్యాంకుకు తిరిగి పంపబడినాయి. కనుక, మీరు మీ రుణ ఖాతాలలోని బకాయిలు మరియు ఇతర సంబంధిత ఛార్జీలను తక్షణమే చెల్లించి, తాకట్టు పెట్టిన భద్రతా ఆస్తులను **17.12.2025 (తేది)**న లేదా అలోగా విడిపించుకోవలసిందిగా విజ్ఞప్తి. తదుపరి ఎటువంటి నోటీసు లేకుండా, బ్యాంకు విచక్షణ మేరకు నిర్దేశించిన **తేది 18.12.2025**న **(ఉ. 11.00 గం॥లకు)** లేదా ఆ తరువాత ఏదైనా అనుకూలమైన తేదీన బ్యాంకు కార్యాలయ ప్రాంగణంలో బహిరంగ వేలం ద్వారా ఆ భద్రతా ఆస్తులను రుణగ్రహీతల యొక్క ఖర్చులపై విక్రయించడం జరుగుతుందని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణము తేది | రుణము నంబరు | రుణగ్రహీత పేరు మరియు చిరునామా | వేలం ప్రదేశం |
|---|---|---|---|---|
| 1. | 13.12.2022 | 49640600004668 | ఎండి బాబు, 3-49/4, రంగంపల్లి, పిపి కాలనీ, పెద్దపల్లి జిల్లా, తెలంగాణ-505174 | పెద్దపల్లి బ్రాంచ్ నెం. 4-5-148, కమాన్ నుండి ఝుండా రోడ్డు, పెద్దపల్లి-505172. PEDDAP@bankofbaroda.com |
| 2. | 09.10.2023 | 49640600004856 | ముక్కెర రమేష్, ఇంటి నెం. 1-38/సి, లోకాపేట, ఎలిగైడ్ మం॥, పెద్దపల్లి జిల్లా, తెలంగాణ-505525. | పెద్దపల్లి బ్రాంచ్ నెం. 4-5-148, కమాన్ నుండి ఝుండా రోడ్డు, పెద్దపల్లి-505172. PEDDAP@bankofbaroda.com |
| 3. | 15.02.2022<br>15.07.2022 | 49640600003275<br>49640600003908 | గౌస్ పాషా, ఇంటి నెం. 4-4-464, రాజీవ్ నగర్, మదీన మజీద్ దగ్గర, పెద్దపల్లి, తెలంగాణ-505172. | పెద్దపల్లి బ్రాంచ్ నెం. 4-5-148, కమాన్ నుండి ఝుండా రోడ్డు, పెద్దపల్లి-505172. PEDDAP@bankofbaroda.com |

తేది: 02.12.2025,
ప్రదేశం: పెద్దపల్లి
సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

## అభివృద్ధిలో తెలంగాణను దేశానికే రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దడమే ధ్యేయం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**





**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 1 (నినాదం):** తెలంగాణను అభివృద్ధిలో దేశానికే రోల్ మోడల్ గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు.సోమవారం వనపర్తి జిల్లా ఆత్మకూరు పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రూ. 15 కోట్ల వ్యయంతో ఆత్మకూరు నగర అభివృద్ధి పనులకు, రూ. 15 కోట్ల వ్యయంతో అమరచింత నగర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆత్మకూరు మున్సిపాలిటీలో రూ. 22 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఆత్మకూరు మున్సిపాలిటీ పి.జె.పి క్యాంపు ఆవరణలో ఏర్పాటు చేసిన శిలాఫలకాల ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి కె.అరవింద్ ప్రసాద్ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కి పూల బొకే ఇచ్చి స్వాగతం పలకగా అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు సహచర మంత్రులు వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి దామోదర రాజనర్సింహా, రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడలు మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి, దేవరకద్ర శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి,వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి, గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, వనపర్తి జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్, ఇతర నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**బ్యాంక్ ఆఫ్ బరోడా**
**ఇసిఐఎల్ క్రాస్ రోడ్ బ్రాంచ్,**
బ్లాక్ నెం. 1, శ్రీ యష్ టవర్స్, డోర్ నెం. 1-10-285, ప్లాట్ నెం. సి & బి, కుషాయిగూడ రోడ్, హైదరాబాద్, తెలంగాణ 500086.

**బంగారు వేలము ప్రకటన**

దిగువ తెలిపిన రుణ గ్రహీతలకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమనగా, తమ లోన్ ఖాతాలలో గల బకాయిలను సకాలంలో చెల్లించడంలో మీరు విఫలమయ్యారు. ఈ విషయమై పోస్ట్ ద్వారా మీకు పంపిన నోటీసులు మీకు అందినవి/బ్యాంకుకు తిరిగి పంపబడినాయి. కనుక, మీరు మీ రుణ ఖాతాలలోని బకాయిలు మరియు ఇతర సంబంధిత ఛార్జీలను తక్షణమే చెల్లించి, తాకట్టు పెట్టిన భద్రతా ఆస్తులను **17.12.2025**న **మ. 12.00 గం॥లలోపు** విడిపించుకోవలసిందిగా విజ్ఞప్తి. తదుపరి ఎటువంటి నోటీసు లేకుండా, బ్యాంకు విచక్షణ మేరకు నిర్దేశించిన **తేది 18.12.2025**న **మ. 03.00 గం॥లకు** లేదా ఆ తరువాత ఏదైనా అనుకూలమైన తేదీన బ్యాంకు కార్యాలయ ప్రాంగణంలో బహిరంగ వేలం ద్వారా ఆ భద్రతా ఆస్తులను రుణగ్రహీతల యొక్క ఖర్చులపై విక్రయించడం జరుగుతుందని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణ ఖాతా నెం. | రుణగ్రహీత పేరు & చిరునామా | గరిష్ట బరువు గ్రాములలో | నికర బరువు గ్రాములలో | బకాయి మొత్తం |
|---|---|---|---|---|---|
| 1. | 64700600003251 | శ్రీ బాల వీరయ్య శివధానం, చిరునామా: ప్లాట్ నెం. 58/2, దేవీ నగర్, జమ్మిగడ్డ, కాప్రా, ఇసిఐఎల్ పోస్ట్, తెలంగాణ-500062. | 44.9 | 40.3 | రూ. 4,26,000/- |
| 2. | 64700600003366 | శ్రీ బాల వీరయ్య శివధానం, చిరునామా: ప్లాట్ నెం. 58/2, దేవీ నగర్, జమ్మిగడ్డ, కాప్రా, ఇసిఐఎల్ పోస్ట్, తెలంగాణ-500062. | 45.7 | 40.2 | రూ. 4,10,000/- |

తేది: 02.12.2025
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

## ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లు వేగవంతం చేయాలి



**ముఖ్యమంత్రి పర్యటించే సభా వేదిక కార్యక్రమాలను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

**అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి**

**హుస్నాబాద్, డిసెంబర్ 1 (నినాదం):** డిసెంబర్ మూడో తేదీ ఎన్నికల్లో గెలిచి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రులు శాసనసభ్యులు హుస్నాబాద్ నియోజకవర్గానికి వస్తున్నారని ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించిన సమావేశం సిద్దిపేట హనుమకొండ జిల్లాల వాళ్లు కూడా ఇక్కడికి వస్తారని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు సోమవారం ముఖ్యమంత్రి పర్యటించే సభా ప్రాంగణాన్ని మంత్రి పరిశీలించారు గ్రామాల నుండి ప్రజలు స్వచ్ఛందంగా రావాలని కోరారు తెలంగాణలో అభివృద్ధి చేయడానికి కోర్ అర్బన్ రీజియన్ సెమీ అర్బన్ రీజియన్ రూరల్ ఏరియాలో విభజించి ప్రత్యేక ప్రణాళికల ద్వారా ఒక విజయంతో ముందుకు పోతున్నామని అన్నారు గ్రామాలలో ఎన్నికల కోడ్ ఉంది మేము ఏర్పాటు చేయడం లేదని వాళ్లే వస్తున్నారని మంత్రి స్పష్టం చేశారు హుస్నాబాద్ లో సభలో ముఖ్యమంత్రి విద్య వ్యవసాయం ఉపాధికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని ముఖ్యమంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారని మంత్రి తెలియజేశారు.

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**మిర్యాలగూడ-1 బ్రాంచ్ (SOL ID: 56690) -**
మహబూబ్‌నగర్ రీజియన్, ఫోన్:: 9885020290,
ఇ-మెయిల్: ubin0556696@unionbankofindia.Bank

Ref:56690/SARFAESIA/Demand Notice/270307373/2025-26 Date: 04.11.2025

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు**

**దిగువవారికి: రుణగ్రహీత/దరఖాస్తుదారు: శ్రీ అంబటి నరేందర్ తండ్రి అంబటి సోమయ్య చిరునామా:** బ్లాక్ నెం. 18, సర్వే నెం. 875, శాంతి నగర్, మిర్యాలగూడ టౌన్, మిర్యాలగూడ మం॥ & మున్సిపాలిటీ, నల్గొండ జిల్లా, తెలంగాణ-508207, మొబైల్ నెం. 8179292743. **సహ-దరఖాస్తుదారు: శ్రీమతి అంబటి సునీత భర్త అంబటి నరేందర్, చిరునామా:** బ్లాక్ నెం. 18, సర్వే నెం. 875, శాంతి నగర్, మిర్యాలగూడ టౌన్, మిర్యాలగూడ మం॥ & మున్సిపాలిటీ, నల్గొండ జిల్లా, తెలంగాణ-508207.

సర్/మేడమ్,

**విషయము:** ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చర్య ప్రకటన- మాచే మీరు వినియోగించుకున్న క్రెడిట్ సదుపాయాలకు సంబంధించి-03.11.2025న ఎన్‌పిఎగా వర్గీకరించడమైనది.

శ్రీ అంబటి నరేందర్ (రుణగ్రహీత) తండ్రి అంబటి సోమయ్య & శ్రీమతి అంబటి సునీత (సహ-దరఖాస్తుదారు) భర్త అంబటి నరేందర్ ల పేరున మిర్యాలగూడ-1 బ్రాంచ్ (SOL ID: 56690) క్రింద మీ ఖాతాలోని బకాయిలు/వాయిదాలు/వడ్డీ తిరిగి చెల్లించడములో విఫలమైనందున 03.11.2025న ఎన్‌పిఏ ఖాతాగా వర్గీకచించడమైనది. ఈ తేది నాటికి రూ. 36,24,154/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల ఇరవై నాలుగు వేల నూట యాభై నాలుగు మాత్రమే) + వడ్డీ + ఈ తేదీ వరకు ఇతర ఛార్జీలు మరియు రూ. 9,09,745/- (రూపాయలు తొమ్మిది లక్షల తొమ్మిది వేల ఏడు వందల నలభై ఐదు మాత్రమే) + వడ్డీ + ఈ తేదీ వరకు ఇతర ఛార్జీలు మీ ఖాతాలో రావలసిన బకాయిలుగా దిగువ చూపిన విధముగా చూపించడమైనది.

| సదుపాయ స్వభావం | పరిమితి మొత్తం రూ.లలో | వర్తించే వడ్డీ రేటు (% సంవత్సరానికి) | మొత్తం బకాయిలు (రూ. లలో) |
|---|---|---|---|
| TLU15-566906650000140 | రూ. 40,00,000/- | 8.85 | రూ. 36,24,154/- + వడ్డీ మరియు ఈ తేదీ వరకు ఇతర చార్జీలు |
| HL005-566904120000012 | రూ. 12,20,000/- | 9.90 | రూ. 9,09,745/- + వడ్డీ మరియు ఈ తేదీ వరకు ఇతర చార్జీలు |
| మొత్తం | రూ. 52,20,000/- | | రూ. 46,33,899/- + వడ్డీ మరియు ఈ తేదీ వరకు ఇతర చార్జీలు |

మేము పలుమార్లు డిమాండ్ చేసినప్పటికీ మీ ఖాతాలో బకాయిగా ఉన్న దాని నిమిత్తం ఎటువంటి మొత్తాన్ని మీరు చెల్లించలేదు/మీ రుణ బాధ్యతలను తీర్చలేదు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సదరు రుణ మొత్తం **రూ. 46,33,899/- (రూపాయలు నలభై ఆరు లక్షల ముప్పై మూడు వేల ఎనిమిది వందల తొంభై తొమ్మిది మాత్రమే) + వడ్డీ + ఈ తేదీ వరకు ఇతర చార్జీలతో 04.11.2025** నుండి నెలవారి వాయిదాలతో వడ్డీతో పాటు పూర్తి రుణ బకాయిని ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి **60 రోజులలోగా** అమలు పరిచిన రుణ పత్రములలోని అంగీకరించిన వడ్డీ రేటు ప్రకారం మరియు నియమ నిబంధనలను అనుసరించి చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది. విఫలమైనచో సదరు చట్టంలోని [illegible]

భీమ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మిర్యాలగూడ-1 బ్రాంచ్ (SOL ID: 56690)

**చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
Chola Enter a better life
కార్పొరేట్ ఆఫీస్ : చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032. టి.ఎన్.

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది చట్టము") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్")లోని నిబంధనల క్రింద

చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్)** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీతలను కోరడమైనది. డిమాండ్ నోటీసు(లు) స్వీకరించకుండా రుణగ్రహీత(లు) తప్పించుకుంటున్నారని క్రింది సంతకందారు విశ్వసనీయంగా భావిస్తున్నారు. అందువలన రూల్స్ ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా నోటీసు యొక్క సర్వీసును అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(ల) అంశాలు దిగువ పేర్కొనబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత/లు మరియు సహ రుణగ్రహీత/లు పేరు మరియు చిరునామా | రుణ మొత్తం | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం | ఆస్తి/ సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నం.(లు): HL23EIL000101601 **1. శ్రీ/శ్రీమతి కనవత్ మహేష్ 2. శ్రీ/శ్రీమతి కనవత్ లక్ష్మి** **చిరునామా:** ఇం. నం. 5-33-2-214/1, గ్రౌండ్ ఫ్లోర్, జై శ్రీ రామ్ కాలనీ కాకతీయ కాలనీ మేడిపల్లి చెంగిచెర్ల మేడ్చల్-మల్కాజిగిరి తెలంగాణ-500092, శ్రీకరా బార్ అండ్ రెస్టారెంట్ దగ్గర, హైదరాబాద్, తెలంగాణ - 500092. **మరియు** ఫ్లాట్ నం. 105 మొదటి అంతస్తు, మణిదీప రెసిడెన్సీ నం.1-22/1/ఎం/జి1/105, ప్లాట్ నెం. 72/పి, 73/పి, 74/పి, 87/పి, 88/పి, 89/పి, భాగము బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్, చెంగిచెర్ల గ్రామం, బోడుప్పల్ మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ-500051. | రూ. 19,87,000/- | 26.11.2025 26.11.2025 నాటికి రూ. 20,48,258/- (రూపాయలు ఇరవై లక్షలు నలభై ఎనిమిది వేల రెండు వందల యాభై ఎనిమిది మాత్రమే) | 1.తెలంగాణ, జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ మున్సిపాలిటి మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా, మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్, (గతంలో చెంగిచర్ల గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ఘట్‌కేసర్ మండలం, రంగారెడ్డి జిల్లా) చెంగిచర్ల గ్రామం వద్ద సర్వే నం.5, ప్లాట్ నెం.72/పి, 73/పి, 73/పి, 74/పి, 87/పి, 88/పి, 88/పి, & 89/పి, ఎన్ యొక్క భాగం పై నిర్మితమైన మొత్తం 466.66 చ.గ.లు లేదా 390.12 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణం లోని 19.44 చ.గ.లు లేదా 16.25 చ.మీ.ల సమానమైన విస్తీర్ణం గల అవిభాజ్యవాటాతో కార్ పార్కింగ్ ఏరియా మరియు 690 చ.అ.ల ప్లింత్ ఏరియాతో (కామనె ఏరియాలతో కలిపి) మనిదీప రెసిడెన్సీ లోని 1వ అంతస్తులో నెం.105,ఇం.నం. 1-22/1/ఎం/ఓ1/105, (పిటిఐఎన్ నెం.1197018522) గల ఆస్తి యావత్తు. **ప్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం. 87/పి, 74/పి, దక్షిణం: ప్లాట్ నం. 89/పి & 72/పి, తూర్పు: ప్లాట్ నం. 72/పి & 73/పి లో భాగము, ప్లాట్ నం. 73/పి & 74పి, పశ్చిమం: 25" వెడల్పు గల రోడ్డు, మొదటి అంతస్తులో ఫ్లాట్ నం. 105 కోరకు సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నం. 106, దక్షిణం: ఫ్లాట్ నం. 104, తూర్పు: 6" కారిడార్, పశ్చిమం: ఖాళీ ప్రదేశం.** |
| 1. | రుణ ఖాతా నం.(లు): LAP1MED000125659 **1. శ్రీ/శ్రీమతి నక్కా జోసెఫ్, 2. శ్రీ/శ్రీమతి నక్కా సామెల్, 3. శ్రీ/శ్రీమతి నక్కా శ్వేత, చిరునామా:** ఇం.నం.4-4 కోనాపూర్ గ్రామం, రామాయంపేట మండలం మెదక్ జిల్లా, ప్రధాన రోడ్డు, మెదక్, తెలంగాణ-502102. **మరియు:** ఇం. నం. 4-1, కోనాపూర్ గ్రామం **మరియు** కోనాపూర్, రామాయంపేట, మెదక్, సిఎస్ఐ చర్చి రోడ్, తెలంగాణ - 502101. **4. శ్రీ/శ్రీమతి. విజయరాజ్ ఎన్., చిరునామా:** ఇంటి పేరు 4-69 కోనాపూర్ గ్రామం రామాయంపేట మండలం మెదక్ జిల్లా ప్రధాన రహదారి మెదక్ తెలంగాణ - 502102 ఇండియా. | రూ. 19,00,000/- | 26.11.2025 26.11.2025 నాటికి రూ. 20,12,873/- (రూపాయలు ఇరవై లక్షలు పన్నెండు వేల ఎనిమిది వందల డెబ్బై మూడు మాత్రమే) | మెదక్ జిల్లా, రామాయం పేట్ మండలం, కోనాపూర్ గ్రామం వద్దగల ఎసిసి ప్లైట్ ఏరియా 277.5 చ.అ.లు మరియు 589.62 చ.అ.ల. నిర్మిత ఆర్‌సిసి ప్లింత్ ఏరియాతో 243.77 చ.గ.లు లేదా 203.81 చ.మీ.ల. మొత్తం విస్తీర్ణం పిటిఐఎన్ 320679300393, ఇం.నం.4-1 గల ఏసిసి మరియు ఆర్‌సిసి రూఫ్ యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం: 21' వెడల్పు జి.పి. రోడ్డు, దక్షిణం: కుతురు సుమంత్ కుమార్ యొక్క ఖాళీ స్థలం తర్వాత 2 అడుగుల వెడల్పు వరసంధి, తూర్పు: పిడబ్ల్యుడి రోడ్డు, పశ్చిమం: మందారపు సంజీవ రావు ఇంటి తర్వాత 4 అడుగుల వెడల్పు వరసంధి.** సదరు ఆస్తి మెదక్ జిల్లా, రామాయంపేట మండలం, కోనాపూర్ గ్రామం వద్ద ఉన్నది. |
| 3. | రుణ ఖాతా నం.(లు): HL05ODA000061457 **1. శ్రీ/శ్రీమతి పసుపులేటి రాజశేఖర్, 2. శ్రీ/శ్రీమతి పసుపులేటి జానకమ్మ చిరునామా:** ఇం.నం.7-227, మేళ్లచెరువు, మేళ్లచెరువు, హై స్కూల్ బ్యాక్ స్ట్రీట్, హుజూర్ నగర్, తెలంగాణ-508246. **మరియు:** సర్వే నెం. 9, 10, 11, 12, 13, 21, 447, 448, 449 & 450, ప్లాట్ నెం.666, హెచ్. నెం. 1-485, చింతలపాలెం మండలం, తమ్మవరం గ్రామపంచాయితీ, హుజూర్‌నగర్, సబ్‌రిజిస్టర్ సూర్యాపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం. తమ్మవరం గ్రామం న్యూ కాలనీ ఆఖరి వీధి హుజూర్‌నగర్ 508246. | రూ. 12,00,000/- | 26.11.2025 26.11.2025 నాటికి రూ. 20,48,457/- (రూ. ఇరవై లక్షల నలభై ఎనిమిది వేల నాలుగు వందల యాభై ఏడు మాత్రమే) | సూర్యాపేట జిల్లా, చింతిసాలా పాలెం మండలం, తమ్మవరం గ్రామపంచాయతి రెవెన్యూ పరిధిలో సర్వే నం. 9, 10, 11, 12, 13, 21, 447, 448, 449, 450, లో ప్లాట్ నం. 666 బ్లాక్ నం. 1లో ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 250 చ.అ.లు. 242 చ.గ.ల విస్తీర్ణంలో నిర్మించబడి ఇం.నం. 1-485 గల గృహము యావదాస్తి. రెండు సం॥ల కు ముందు నిర్మంచబడిన ఇట్టి **సరిహద్దులు తూర్పు: 30' వెడల్పు జి.పి. బజార్, పశ్చిమం: ఆలూరి శంబమ్మ స్థలం, ఉత్తరం: బందరు గురవర స్థలం. దక్షిణం: బందరు వీరయ్య స్థలం.** |

డిమాండ్ నోటీసు(ల)నందు పేర్కొనబడిన అంశాలను అనుసరించవలసిందిగా మరియు చెల్లింపు వసూలయ్యే తేది వరకు వర్తించు వడ్డీ అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో పాటు అందులో మరియు ఇకమీదట పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి **60 రోజులలోగా** చెల్లించవల్సిందిగా రుణగ్రహీత(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** ఒక సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం రుణగ్రహీత(ల)చే తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినటువంటి స్థిరాస్తి/ ఆస్తులపై సెక్యూర్డ్ రుణమని రుణగ్రహీతలు గమనించవలెను. రుణగ్రహీత(లు) నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తిగా, రుణ బాధ్యతలు చెల్లించడంలో విఫలమైతే అందులోని చట్టం క్రింద మరియు అందులోని నిబంధన క్రింద అమ్మకం లేదా లభించే ఏదేని ఇతర పరిష్కారం కోరడం ద్వారా దానిని పరిమిత బదిలీ కాకుండా దానితో పాటు సెక్యూర్డ్ అస్తు(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ హక్కు కలిగియుంటారు మరియు చెల్లింపు వసూలు చేసుకుంటారు. అమ్మకం లేదా బదిలీకి గల హక్కులు వినియోగించుకునే ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల) **అటాచ్ చేయుటకు మరియు/ లేదా సీలు** వేయుటకు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ సాధికారత కలిగియున్నారు. సెక్యూర్డ్ అస్తు(ల) అమ్మకం తరువాత సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించబడే బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేనట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ను మరియు తదుపరి చట్టంలోని సెక్షన్ 13(13)ను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. దీని ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏవేని సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం, లీజ్ లేదా ఇతరత్ర (సాధారణ వ్యాపార కార్యకలాపాలు కాకుండా) బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం లేదా వ్యవహారం నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/ నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకందారు నుండి ఏ పని రోజునైన సాధారణ కార్యాలయ పని వేళలో తీసుకోవచ్చును.

ప్రదేశం: రంగారెడ్డి/ మెదక్ / సూర్యాపేట / తెలంగాణ.
తేది: 26.11.2025
సం/- అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది)** నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేది: | డిమాండ్ నోటీసు |
|---|---|---|
| | 31.03.2018 | తేది: 10.11.2025 |
| **(1) మధిరాల పుల్లయ్య, తండ్రి ఎం. ముగెన్న,** వయస్సు 55 సంవత్సరాలు, వృత్తి: ప్రింటింగ్స్ బిజినెస్, నివాసం: ఇంటి నెం: 43-6, దుర్గయ్య నగర్, హెచ్‌ఎంటి రోడ్డు, కుత్బుల్లాపూర్, హైదరాబాద్ జిల్లా, పిన్: 500054, ఫోన్: 8099795881. **(2) మధిరాల జయమ్మ, భర్త ఎం. పుల్లయ్య,** వయస్సు 52 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి నెం. 46-6, దుర్గయ్య నగర్, హెచ్‌ఎంటి రోడ్డు, కుత్బుల్లాపూర్, హైదరాబాద్ జిల్లా, పిన్: 500054, ఫోన్: 9502416421. **3. బాణాల సాయి కుమార్, తండ్రి బి. తిరుపతి,** వయస్సు 65 సంవత్సరాలు, వృత్తి: కుటీర పరిశ్రమల వ్యాపారం, నివాసం: ఇంటి నెం: 49-190/40, ఎన్‌టిఆర్ నగర్, పద్మా నగర్ దగ్గర, ఫేజ్ -1, ఐడిపిఎల్ కాలనీ, కుత్బుల్లాపూర్, హైదరాబాద్ జిల్లా, పిన్: 500037, ఫోన్: 9393511420. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రావలసిన బకాయి మొత్తం రూ. 57,95,342/- | రుణము మొత్తం రూ. 15,00,000/- |

**BLNGRTF1705310001 - స్థిరాస్తి యొక్క వివరణ:** మెడ్చల్ -మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్‌ఎంసి పరిధి క్రింద, కుత్బుల్లాపూర్ మం॥, కుత్బుల్లాపూర్ గ్రా॥, చందానగర్ వద్ద బ్లాక్ నెం. 5 క్రింద కవర్‌చేయబడి, సర్వే నెంలు. 158 & 163 లలో 111.0 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 92.80 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 29 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 23, **దక్షిణం:** 10'-0" వెడల్పు లేన్, **తూర్పు:** ప్లాట్ నెం. 30, **పడమర:** ప్లాట్ నెం. 28.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 10.11.2025
ప్రదేశం: కుత్బుల్లాపూర్, హైదరాబాద్
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది)** నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.
| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేది: | డిమాండ్ నోటీసు |
|---|---|---|
| | 31.05.2016 | తేది: 10.11.2025 |
| [illegible] | రావలసిన బకాయి మొత్తం రూ. 43,98,363/- | రుణము మొత్తం రూ. 8,00,000/- |

**BLNGRTF1509140001 - స్థిరాస్తి యొక్క వివరణ:** [illegible]

తేది: 10.11.2025
ప్రదేశం: కుత్బుల్లాపూర్, హైదరాబాద్
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# అభివృద్ధికి నోచుకోని జగిత్యాల - ధర్మపురి రహదారి

## గ్రీన్ ఫీల్డ్ హైవేతో ధర్మపురి అభివృద్ధి ప్రశ్నార్థకం కానుందా?





**ధర్మపురి ప్రతినిధి, డిసెంబర్ 01(నినాదం):** 1989వ సంవత్సరంలో నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నుండి జగ్దల్పూర్ జాతీయ రహదారిని కేంద్ర ప్రభుత్వం తలపెట్టింది. నాటి నుండి నేటి వరకు మూడు దశాబ్దాలుగా ఈ రహదారి పనులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధుల కేటాయింపు విషయంలో సవతితల్లి ప్రేమ చూపించి చేతులు దులుపుకున్నాయి. జిల్లా కేంద్రం జగిత్యాల నుండి 30 కిలోమీటర్ల వరకు ఉన్న ధర్మపురి పుణ్యక్షేత్రం రహదారి మాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఈ రహదారిలో ప్రమాదకరమైన మూలమలుపులు , లో లెవల్ వంతెనలతో ప్రయాణికులకు ప్రమాదకరంగా మారుతున్నాయి. 2022 లో కేంద్రప్రభుత్వం 17 కోట్ల నిధులు మంజూరు చేసినా ఆనిధులతో జగిత్యాల వరకు మరమ్మత్తులు, చిన్న చిన్న నిర్మాణాలు చేపట్టారు కానీ జగిత్యాల - ధర్మపురి రోడ్డును అధికారులు, అప్పటి నాయకులు పట్టించుకోలేదు. దీనితో అనంతారం, నేరెళ్ళ బూరుగుపల్లె వద్ద గల లోలెవల్ వంతెనలు మూడు దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోకుండా మిగిలిపోయాయి.

### గ్రీన్ ఫీల్డ్ హైవేతో అలైన్మెంట్ మార్పు

ప్రజల సౌకర్యం సురక్షితమైన రవాణా సౌకర్యాలను కల్పించ డంలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రహదారుల ఆధునీకరణకు ప్రణాళికలు సిద్ధం చేసిన నేపథ్యంలో అలైన్మెంట్ మార్పుతో జగిత్యాల - ధర్మపురి రహదారి కి నీలినీడలు అలుము కున్నాయి. అటు జగిత్యాల నుండి మెట్పల్లి వరకు ఉన్న గ్రామప్రజలు,ఇటు మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట వరకు ఉన్న పుణ్యక్షేత్రాలైన ధర్మపురి,గూడెం ప్రజల నుంచి అభ్యంతరాలు రావటం వలన అప్రోచ్ రహదారుల నిర్మాణ పనులు శివారు ప్రాంతాలైన కల్లెడ షెకెల్ల యశ్వంతరావు పేట నుండి ప్రారంభమై బుగ్గారం మండలం మీదుగా ధర్మపురి మండలం రాయపట్నం వైపుగా కొత్తపల్లికి రహదారిని మార్చారు. దీనితో జగిత్యాల - ధర్మపురి రహదారికి మోక్షం కలగక పోగా ఈ రహదారి మధ్యలో ఉన్న లో లెవల్ కల్వర్టు నిర్లక్ష్యానికి గురై వానకాలం లో వంతెనలు నీట మునగటంతో రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఇతర కాలాల్లో ప్రమాదాలకు కారణం అవుతున్నాయి.

### ప్రమాదాల అడ్డాగా .. ఆకుసాయి గుట్ట

ధర్మపురి నుండి ఆకుసాయిగుట్ట మీదుగానే జిల్లా కేంద్రం జగిత్యాలకు ప్రతినిత్యం ఆర్టీసీ బస్సులు వేలాది ప్రైవేట్ వాహనాలు వెళుతుంటాయి. ధర్మపురి మీదుగా వెళ్ళే వాహనాలకు గుట్ట ప్రాంతంలో ప్రమాదకరమైన మూలమలుపు ఉండటం మలుపు తిరగగానే లోలెవల్ వంతెన ఉన్నాకారణంగా వాహనచోదకులు తీవ్ర ఇబ్బందుల పాలు అవుతున్నారు. జగిత్యాల మీదుగా ధర్మపురికి వచ్చే వాహనాలు లోలెవల్ వంతెన దాటగానే మూలమలుపు ఉండటం మూలాన ఆ ప్రాంతంలో అదుపుతప్పి నేరుగా ఎదురుగా ఉన్న గుట్టను ఢీకొట్టి ప్రమాదాలకు గురవుతున్నాయి. కొంతభాగం గుట్టను తవ్వి ప్రమాదాలు జరుగకుండా అధికారులు చర్యలు తీసుకున్నప్పటికీ అవి సత్ఫలితాలను ఇవ్వటంలేదు.

### గ్రీన్ ఫీల్డ్ రహదారితో ధర్మపురి పుణ్యక్షేత్రం అభివృద్ధి ప్రశ్నార్థకం

విశ్వసనీయ సమాచారం మేరకు మంచిర్యాల నుండి - జగిత్యాల వరకు మాత్రమే దాదాపు 2500 కోట్ల రూపాయల ప్రతిపాదనతో కూడిన గ్రీన్ ఫీల్డ్ రహదారిని కావాలనే కొందరు స్వార్థపరులు వారి స్వార్థంకోసం ధర్మపురి పుణ్యక్షేత్రం మీదుగా వెళ్లనీయకుండా అడ్డుపడుతున్నారన్న వాదనలు లేకపోలేదు. ప్రభుత్వం ప్రతిపాదించిన గ్రీన్ ఫీల్డ్ రహదారి నిర్మాణం ధర్మపురి నుండి దూరంగా వెళ్ళడం వల్ల వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ధర్మపురికి వచ్చే భక్తుల సంఖ్య తగ్గే అవకాశం ఉందని, పర్యాటకులు భక్తుల రాక తగ్గి అభివృద్ధికి నోచుకోకుండా మిగిలి పోతుందేమో అని పలువురు మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం గ్రీన్ ఫీల్డ్ అలైన్మెంట్ మార్చక పోయినప్పటికీ ధరపురి పుణ్యక్షేత్రం ను అనుసంధానం చేసేవిధంగా మద్దునూరు గండి నుండి బోల్ చెరువు బంధం మీదుగా రామయపల్లె వరకు 2 కిలోమీటర్ల ప్రత్యేక రహదారి నిర్మాణం చేపట్టినట్లయితే ధర్మపురి, సారంగాపూర్, బీర్పూర్ ప్రజలకు, ప్రతినిత్యం ఇతర ప్రాంతాల నుండి ధర్మపురికి వచ్చే భక్తులకు, భవిష్యత్తులో పుష్కరాల సమయంలో ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఆ దిశగా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సమాలోచన చేయాలని ప్రజలు కోరుతున్నారు.



## జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు : ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (డిసెంబర్ 1 నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తారోకోలు,నిరసనలు,ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, నిబంధనలకు విరుద్దంగా డి.జే వినియోగించరాదని తెలిపారు. పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని ఎస్పీ సూచించారు.

# రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

## మంత్రి తుమ్మల



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్1(నినాదం) :** మున్నేరు నదిపై జరుగు పలు అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశించారు. సోమవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో మున్నేరు నదిపై రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి నిర్మాణం, ఖమ్మం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులపై నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మున్నేరు నదికి ఇరువైపులా నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, ప్రస్తుతం వర్కింగ్ సీజన్ నడుస్తుందని, పనులు వేగవంతం చేయాలని అధికా రులను ఆదేశించారు. మున్నేరు నదిపై రిటైనింగ్ వాల్ నిర్మాణానికి బైపాస్ రోడ్డు నుంచి కేబుల్ బ్రిడ్జి వరకు మొదటి ప్రాధాన్యతగా, కేబు ల్ బ్రిడ్జి నుంచి ప్రకాష్ నగర్ బ్రిడ్జి వరకు రెండవ ప్రాధాన్యతగా పెం డింగ్ భూ సేకరణ త్వరగా క్లియర్ చేయాలని మంత్రి తెలిపారు. మున్నేరు నదికి ఇరు వైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు సమాంత రంగా జరగాలని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం భూముల బదలాయింపు కోసం అడ్వాన్స్ పొజిషన్ వెంటనే అందించాలని సంబంధిత రాష్ట్ర స్థాయి అధికారులను మంత్రి చరవాణిలో ఆదేశించారు. మార్చి 2026 నాటికి మున్నేరు నది రీటైనింగ్ వాల్ నిర్మా ణ పనులు పూర్తి చేయాలని, ప్రతి నెల ఎంత మేరకు పనులు పూర్తవుతాయో నిర్దిష్ట ప్రణాళిక తయారు చేసి సమర్పించాలని మంత్రి సంబంధిత కాంట్రాక్ట్ ఏజెన్సీలకు, అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నూతన టెక్నాలజీతో కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులు జరగాలని, హైదరాబాద్ దుర్గం చెరువు, కరీంనగర్ మానేరు నదిపై గతంలో కేబుల్ బ్రిడ్జిలు ఉన్నాయని, రాష్ట్రంలో 3వ కేబుల్ బ్రిడ్జి ఖమ్మంనగరంలో నిర్మాణం అవుతుందని, కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి అనుగుణంగా అవసరమైన పవర్ లైన్స్, విద్యుత్ స్తంభాల తరలింపు పనులు 15 రోజులలో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. డ్రైనేజీ పైప్ లైన్, పవర్ లైన్ తరలింపు పనులు సమాంతరంగా జరగాలని అన్నారు. కేబుల్ బ్రిడ్జిపై లైటింగ్ అద్భుతంగా ఉండేలా చూడాలని, రాష్ట్రంలో 3 కేబుల్ బ్రిడ్జిలలో మన కేబుల్ బ్రిడ్జి ఆకర్షణీయంగా ఉండేలా చూడాలని, దీనికి సంబంధించి అవసరమైన అదనపు నిధుల ప్రతిపాదనలు ఉంటే సమర్పించాలని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఎస్.టి.పి. నిర్మాణ నికి అవసరమైన భూ సేకరణ పనులు వెంటనే పూర్తి చేయాలని, క్షేత్ర స్థాయిలో ప్రజలను ఒప్పించి భూ సేకరణ పూర్తి చేసి సంబంధిత ఏజెన్సీలకు త్వరగా భూమి అప్పగించాలని అన్నారు. ఈ సమావేశం లో వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, విద్యుత్ ఎస్ఈ, తహసీల్దార్లు రాంప్రసాద్, సైదులు, ఏజెన్సీ ప్రతి నిధులు, సంబంధిత అధికా రులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాభివృద్ధి కోసం ఆధునిక స్టేడియం అవసరం

### ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 1 (నినాదం) :** నిజామాబాద్‌లో క్రీడా అభివృద్ధి కోసం ఆధునిక స్టేడియం ఏర్పాటు అవసరమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. నిజామాబాద్ అర్బన్ పరిధిలో కీశే ఎంపీ.సుబ్బారావు స్మారకంగా నిర్వహిస్తున్న "నిజామాబాద్ అర్బన్ అంతర పాఠశాల క్రీడోత్సవాలు" మంగళ వారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ హాజరై జ్యోతి ప్రజ్వలన వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. నిజామాబాద్ అర్బన్ ప్రాంతంలో ఇటువంటి క్రీడా పోటీలను నిర్వహించడం ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు. గత 13 సంవత్సరాలుగా అర్బన్‌లో ఇలాంటి క్రీడా పోటీల ను గెలిచిన తెలిసి విచారం వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే జరిగిన మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే క్రీడాకారులకు న్యాయం చేయాలని, నిజామాబాద్‌లో క్రీడా అభివృద్ధి కోసం ఆధునిక స్టేడియం ఏర్పాటు అవసరాన్ని ప్రభుత్వానికి విన్నవించినట్లు తెలిపారు. నిజామాబాద్ కలెక్టర్ గ్రౌండ్‌కు ప్రత్యేకమైన చరిత్ర ఉందని, ఈ స్టేడియంలో ప్రాక్టీస్ చేసి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన క్రీడాకారులు, హాకీ క్రీడాకారిణి యెండల సౌందర్య, బాక్సింగ్ స్టార్ నిఖత్ జరీన్, ఫుట్‌బాల్ క్రీడాకారిణి సౌమ్య, బాక్సర్ హుస్సాముద్దీన్ వంటి ముద్దుబిడ్డలు నిజామాబాద్ కు గర్వకారణమని పేర్కొన్నారు. భారతదేశ క్రీడారంగంలో అత్యున్నత పురస్కారమైన అర్జున అవార్డు మన నిజామాబాద్ అర్బన్‌కు చెందిన ఇద్దరు క్రీడాకారులు నిఖత్ జరీన్, హుస్సాముద్దీన్ అందుకోవడం మన ప్రాంతానికి గొప్ప గౌరవమని తెలిపారు. విద్యార్థులు చదువు తో పాటు, క్రీడా ప్రతిభను మెరుగుపరచడంలో ఇలాంటి క్రీడోత్సవాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడలు క్రమశిక్షణ, జట్టు భావన, శారీరక-మానసిక వికాసానికి దారితీస్తాయని, ప్రతి విద్యార్థి క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు అభినందనలు తెలుపుతూ, పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కేశవ వేణు, డీఈఓ అశోక్ కుమార్, ఎస్జీఎఫ్ సెక్రెటరీ నాగమణి, కన్వీనర్ బొబ్బిలి నరసింహా, సౌత్ ఎంఈఓ సాయి రెడ్డి కబడ్డీ ప్రశాంత్, స్థానిక బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల జోరు
# ఆచార్లగూడెం ఏకగ్రీవం కు నామినేషన్లు



**పాలేరు డిసెంబర్.01.( నినాదం ):** స్థానిక పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్లు రెండో రోజు జోరుగా జరిగింది. మండలం లోని 32 గ్రామ పంచాయతీ లలో నామినేషన్లకు ప్రక్రియను చేపట్టారు. 10 నామినేషన్ కేంద్రాలలో నామినేషన్లు వేయటానికి డప్పు, వాయిద్యాలతో భారీ ర్యాలీ నడుమ నామినేషన్లు సందడి నెలకొంది. ఆచార్లగూడెం గ్రామ పంచాయతీ ఎస్సీ మహిళ కు రిజర్వ్ చేయటంతో అన్ని పార్టీలు సమావేశం ను నిర్వహించి ఏకగ్రీవం చేసుకునేందుకు సింగిల్ నామినేషన్ వేశారు. సర్పంచ్,8 వార్డులకు నామినేషన్ వేశారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి పసుపులేటి శ్రీలత భారీ ర్యాలీ నడుమ నామినేషన్ దాఖలు చేశారు. మోటాపురం లో సొసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు నామినేషన్ వేశారు. నామినేషన్ కేంద్రాలను జిల్లా పరిషత్ కాంగ్రెస్ అభ్యర్థి పసుపులేటి శ్రీలత భారీ ర్యాలీ నడుమ నామినేషన్ దాఖలు చేశారు. మోటాపురం లో సొసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు నామినేషన్ వేశారు. నామినేషన్ కేంద్రాలను జిల్లా పరిషత్,సీఈవో,దీక్షా,సందర్శించారు.

# చట్టప్రకారం ఫిర్యాదులను పరిష్కరించాలి



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 1 (నినాదం):** పోలీస్ ప్రజా వాణి ఫిర్యాదులను చట్టప్రకారం పరిష్కరించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అధికారులకు సూచించారు. నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ ప్రజావాణి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి 11 అర్జీలను స్వీకరించారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛం దంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలని సూచించారు. వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు.

## ఎయిడ్స్ వ్యాధి నివారణకు
# ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 1 (నినాదం) :** ఎయిడ్స్ వ్యాధి నివారణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లోని ఏడవ అంతస్తులో గల సెమినార్ హాల్లో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ యూనిట్, స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్నేహ టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్టు నిజామాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ హాజరై ప్రసంగించారు. తప్పని పరిస్థితుల్లో వృత్తిని ఎంచుకోని జీవనోపాధి పొందుతున్నారని అన్నారు. మీ కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని తమ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్‌తోపాటు సరైన పోషకాహారాన్ని తీసుకోవాలని సమయానుకూలంగా మందులు వాడలని సూచించారు. ప్రతి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సెక్స్ వర్కర్ల సంక్షేమం వారి మంచి కోసం కృషి చేస్తున్న స్నేహ సొసైటీ నిర్వహిస్తున్న స్నేహ టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్ట్ నిర్వాహకులు ఎస్.సిద్దయ్య అందించిన పౌష్టికాహార కిట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల వైద్య అధికారులు, ఆస్పత్రి అధికారులు, వైద్యులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సుర్దేపల్లి కూటమి సర్పంచ్ అభ్యర్థిగా
# కడియాల సుమతి నామినేషన్ దాఖలు..



**పాలేరు డిసెంబర్.01.( నినాదం):** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి లో టిఆర్ఎస్ టిడిపి సీపీఎం బలపర్చిన కూటమి సర్పంచ్ అభ్యర్థిగా కడియాల సుమతి-శ్రీనివాసరావు నిన్న నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి కడియాల సుమతి కడియాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఒక అవకాశం ఇస్తే సుర్దేపల్లి గ్రామాన్ని ఆదర్శంగా అభివృద్ధి పథంలో ముందుంచి నేలకొండపల్లి మండలంలో అగ్రగామిగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

# నేలకొండపల్లి బిజెపి సర్పంచ్ అభ్యర్థిగా
# ఎలిగేటి కల్పనా నామినేషన్ దాఖలు



**పాలేరు డిసెంబర్. 01.( నినాదం):** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ఎలిగేటి కల్పన (భర్త గిరి) నిన్న నామినేషన్ దాఖలు చేశారు. ఉన్నత విద్యావంతురాలు ఎలిగేటి కల్పన నేలకొండపల్లిలో బోటిక్ నిర్వహిస్తు న్నారు. భర్త ఎలిగేటి గిరి,సెల్ ఫోన్ టెక్నీషియన్ గా ఇరువురికి నేలకొండపల్లిలో విస్తృత పరిచయాలు సైతం ఉన్నాయి. గిరి బిజెపి పార్టీలో ఆర్ ఎస్ ఎస్ లో చురుకైన కార్యకర్తగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఎలిగేటి కల్పనా -గిరి మీడియాతో మాట్లాడుతూ నేలకొండపల్లి గ్రామ ప్రజలు అక్క అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామని తెలిపారు.

# నారాయణలో ఘనంగా ఎన్ పీఎల్ క్రీడా పోటీలు



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 1 (నినాదం) :** కామా రెడ్డి పట్టణం లోని నారాయణ పాఠశాలలో ఎన్ పీఎల్ క్రీడా పోటీలు సోమవారం ఘనంగా నిర్వహించారు. గత నెల 27న ఈ పోటీలు నిర్వహించగా విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగావారి క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. గెలుపొందిన విద్యార్థులకు ఏజీఎం బహుమతుల ప్రధానం చేశారు. ఏజీఎం శివాజిపటేల్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు కూడా ముఖ్యమని అన్నారు. క్రీడలు పాఠశాల ప్రిన్సిపాల్ కిషోర్ అధ్యక్షతన నిర్వహించగా జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం వెంకట రమణారెడ్డి, రాకేష్ , కోఆర్డినేటర్ సురేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# చెరకు గానుగ ప్రారంభించిన మాజీ ఎంపీ నామ







**దేశంలో తొలిసారిగా టన్ను చెరుకు సరఫరా చేసిన రైతుకు అరకిలో పంచదార ఉచితం – మాజీ ఎంపీ నామ.**
**రైతు బిడ్డగా రైతుల కష్టాలు తెలుసు – మాజీ ఎంపీ నామ.**
**రైతన్నలకు అండగా ఉంటా : మాజీ ఎంపీ నామ.**

**పాలేరు,డిసెంబర్1.(నినాదం):** నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం లోని మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ 2025-26 సీజన్ చెరకు గానుగ సోమ వారం ఉదయం ఘనంగా ప్రారంభ మైంది. బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు,కర్మాగార వ్యవస్థాపకులు నామ నాగేశ్వరరావు చిన్నమ్మ దంపతులు ఫ్యాక్టరీ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేకపూజలోపాల్గొని చెరకు గానుగ ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన రైతులను నామ ఆప్యాయంగా పలకరించి, వారి బాగోగులు గురించి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ కర్మాగారం కొన్నప్పటి నుండి ఆర్థికంగా భారీ నష్టాలు వస్తున్నప్పటికీ ఒక రైతు బిడ్డగా రైతుల కష్టాలు తెలిసిన వాడిగా రైతన్నలకు అండగా ఉంటూ రైతు శ్రేయస్సు దృష్ట్యా కర్మాగారాన్ని నడిపిస్తున్నా ము అని తెలిపారు. దేశంలోనే తొలి సారిగా రైతు సోదరుల కోరిక మేరకు టన్ను చెరుకు సరఫరా చేసిన రైతులకు అరకిలో పంచదార 2026-27 గానుగ సీజన్లో ఉచితంగా ఇస్తామని నామ ప్రకటించారు. ఈ కర్మాగారం అభివృద్ధికి మేనేజింగ్ డైరెక్టర్ నామ కృష్ణయ్య అహర్నిశలు, కృషి, చేస్తున్నారని, భవిష్యత్తులో కూడా సిబ్బంది అంకిత భావంతో పని చేస్తూ ముందుకు సాగాలన్నారు. కర్మాగారాన్ని నమ్ముకొని దాని వెనుక వేలాది మంది రైతులు,వందలాది కుటుంబాల జీవనం ఉందని,అందుకే ఎన్ని కష్టాలు,నష్టాలూ వచ్చినప్పటికీ నిబద్ధతతోనూ ఈ కర్మాగారాన్ని ముందుకు తీసుకుపోతున్నామని నామ స్పష్టం చేశారు. రైతు సోదరులందరూ చెరకు విరివిగా సాగు చేసి కర్మాగారం అభివృద్ధికి తోడ్పడటంతోపాటు రైతు సోదరులు అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నామన్నారు. రైతులు అభివృద్ధి తనకు ముఖ్యమని,రైతులతోనే కర్మాగారం ముందుకు సాగుతుందని నామ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఏ చెక్కర కర్మాగారం ఇవ్వని విధంగా టన్నుకు అత్యధిక మద్దతు ధర ఇవ్వడంతో పాటు, రైతులకు ప్రభుత్వం ప్రకటించిన సబ్సిడీకి కంటే మధుకాన్ చెక్కర కర్మాగారం అధిక సబ్సిడీ ఇవ్వడం విశేషంగా చెప్పుకోవచ్చు. దేశీయంగా అనేక రాష్ట్రాల్లో చెక్కర పరిశ్రమలు మూతబడుతున్నప్పటికీ తెలంగాణ బిడ్డగా చెరకు రైతుల సంక్షేమం కొరకు కర్మాగారాన్ని నడిపిస్తూ కృషి చేస్తున్న నామను రైతన్నలు పెద్ద ఎత్తున అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల చెరకు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని చెరకు గానుగ ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం,చేశారు. కెన్ అసిస్టెంట్ కమిషనర్ రవీందర్ రావు,ఏవిపి వై. కోటయ్య, డీజీఎం కేన్ అప్పారావు,ఏజీఎం హెచ్ఆర్ నరేష్, విభాగాధిపతులు,ఫ్యాక్టరీ ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులుతో పాల్గొని కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు.

# మీడియా సెంటర్ నిర్వాహణపై భీమ్లా నాయక్ రాజ్యలక్ష్మి సంతృప్తి






**నాగర్ కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 1 (నినాదం):** మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ కేంద్రాన్ని ఎన్నికల సాధారణ పరిశీలకులు, భీమ్లా నాయక్, రాజ్యలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు మీడియా సెంటర్ నిర్వాహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ సెంటర్ ను (యంసియంసి) జిల్లాకు కేటాయించిన సాధారణ పరిశీలకులు రాజ్యలక్ష్మి వ్యయ పరిశీలకులు భీమ్లా నాయక్ లు సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మీడియా సెంటర్ ను పరిశీలించి, ఇప్పటి వరకు వివిధ దిన పత్రికల్లో వచ్చిన వార్తలపై ఆరా తీశారు. అన్ని వివరాలు రికార్డులో రాయాలని, స్థానిక మీడియాలో వచ్చే వార్తలపై దృష్టి సారించాలని సూచించారు. అన్ని రికార్డులను ప్రతి రోజూ నమోదు చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీరాములు, నోడల్ అధికారులు సీతారాం నాయక్, భాస్కర్, మీడియా సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులను అప్రమత్తత చెయ్యండి

### నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 1 (నినాదం) :** వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఈనెల , 2వ, 3వ తేదీలలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో వరి ధాన్యం, పత్తి, తడవకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి ముందస్తు ఏర్పాట్లు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.
ప్రస్తుతం జిల్లాలో పంట సాగు చేసిన వరి కోతలు కోసిన పంటలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ధాన్యం వర్షానికి తడవకుండా చూడాలని వ్యవసాయ, మార్కెటింగ్ డిఆర్డిఏ పౌరసరఫరాల శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ తన ఛాంబర్ లో రెండు రోజుల పాటు జిల్లాలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.
సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ రైతులకు అన్ని విధాలా సహకరించాలని కోరారు.
ముఖ్యంగా కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యం తడవకుండా అవసరమైన తాట్పాళ్ళను రైతులకు అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సహాయ చర్యలు తీసుకోవాలని, వరి, పత్తి రైతులను అప్రమత్తం చేస్తూ అధికారులు కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్,జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నరసింహారావు, మార్కెటింగ్ శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా, నగర కాంగ్రెస్
# అధ్యక్షుల ప్రమాణ స్వీకారం



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్1 (నినాదం) :** నిజా మాబాద్ జిల్లా కాంగ్రెస్, నగర కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుల ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం ఘ నంగా నిర్వహించారు. కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహా దారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ ముఖ్య అతి థులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షు డిగా కాటేపల్లి నగేష్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్య క్షుడిగా బొబ్బిలి రామకృష్ణలు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం గ్రామస్థాయి వరకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల సమస్యలు తీర్చడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షుడు మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, పార్టీ సీనియర్ నాయ కులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూత నంగా బాధ్యతలు స్వీక రించిన అధ్యక్షులకు అభినం దనలు తెలియజేశారు.

### ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అనుచరుల
# వ్యాఖ్యలను ఖండిస్తున్నాం
### తెలంగాణ జాగృతి నాయకులు



**నిజామాబాద్ ప్రతినిధి,డిసెంబర్ 1 (నినాదం):** ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అనుచరులు తెలంగాణ జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవితపై చేసిన వ్యాఖ్యలను తెలంగాణ జాగృతి రైతు విభాగం అధ్యక్షులు నవీన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. సోమవారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నవీన్ రెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు ఏ ఒక్క ఎకరానికి నీరు కూడా రాలేదని కవిత పేర్కొన్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాలుగేళ్ళలో ఎందుకు రెట్టిపు అయ్యిందో బీఆర్ఎస్ నాయకులు చెప్పాలని సవాల్ విసిరారు. ఈ కుట్ర వెనుక ఉన్నది బాల్కొండ ఎమ్మెల్యే కాదా అని ప్రశ్నించారు. తొమ్మిదేళ్ళు బీఆర్ఎస్ అధికారంలో ఉన్న తర్వాత కూడా పనులు పూర్తికాక నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు సాగునీరు రాలేదన్న రైతుల ఆవేదనను కవిత ఎత్తి చూపారని అన్నారు. ఇసుక దందా, గంజా యి దందా, గ్రానైట్ దందాలో ప్రశాంత్ రెడ్డి హస్తం లేదా అని ప్రశ్నించారు. సమావేశంలో తెలంగాణ జాగృతి నాయకులు కరిపె రాజు, మీసాల శంకర్, అంబటి శ్రీనివాస్, శేఖర్ రాజు, యెండలప్రసాద్, జనార్దన్, హరీష్, సందీప్, ఆకాష్ , మహిళ నాయకురాలు శోభ, సరిత, రేఖ తదితరులు పాల్గొన్నారు.

# పట్టు కోసం కాంగ్రెస్.. ఉనికి కోసం విపక్షాలు...

## పంచాయతీల్లో రసవత్తర రాజకీయం.... కాంగ్రెస్ ఓటమి లక్ష్యంగా కూటమి ఏర్పాటుకు మంతనాలు..?



**ఇల్లందు, డిసెంబర్1 (నినాదం):** ఇల్లందు నియోజకవర్గ చరిత్రలో ఎమ్మెల్యేగా గెలుపొందిన కాంగ్రెస్, సీపిఐ, టిడిపి పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల్లో పట్టు సాధించిన దాఖలాలు ఇప్పటివరకు లేవు. సిపిఐ ఎంఎల్ పార్టీ పట్టున్న కొన్ని రోజులు గ్రామీణ ప్రాంతాల్లో ఏ ఇతర పార్టీలు పోటీ చేసిన దాఖలాలు లేవు. గడిచిన దశాబ్ద కాలంగా మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఇప్పుడిప్పుడు పట్టణానికి సమీపంలో ఉన్న గ్రామపంచాయతీలో అన్ని పార్టీలు పోటీ చేశాయి. నేడు ఆ చరిత్రకు ముగింపు పలికి నియోజకవర్గంలోని అన్ని పంచాయతీల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తాను బలపరిచే సర్పంచ్ అభ్యర్థులను పోటీలోకి దింపి ఈ చరిత్రను తిరగ రాయాలనే పట్టుదలతో ఎత్తులకు పైఎత్తులు వ్యూహాలు రాజకీయ ఎత్తుగడలు ఆర్థిక అంగ బలం అధికారిక బలాన్ని ఉపయోగించే ప్రయ త్నంలో నిమగ్నమయింది. గతఎన్నికల్లో 29 పంచా యతీ ల్లో కాంగ్రెస్ ఐదు పంచాయతీల్లో విజయం సాధించగా,అప్పటి అధికార బిఆర్ఎస్ లోకి కొందరు వెళ్లగా మరికొందరు పార్టీనే నమ్ముకుని ఇప్పటి వరకు కొనసాగారు. మొదట నుండి పార్టీనే నమ్ముకొని సర్పంచులుగా ఎన్నికైన వారి స్థానాల్లో తిరిగి వారిని ఇప్పుడు పోటీ చేయించేందుకు అధినాయకత్వం నిర్ణయం తీసుకోగా మిగిలిన స్థానాల్లో అభ్యర్థుల కోసం వేట సాగిస్తోంది. ఈ క్రమంలో గెలుపొందిన అభ్యర్థులు ఏ పార్టీలో ఉన్నా వారిని కాంగ్రెస్ లోకి ఆహ్వానించటం వారికి అన్ని రకాల మద్దతు అండగా ఉండేందుకు సిద్ధమైంది.

**ఉనికి కోసం సిపిఐ ఎంఎల్ పాట్లు...**
దాదాపు మూడు దశాబ్దాలకు పైగా ఇల్లందు నియోజకవర్గంలో ఏకచిత్రాధిపత్యంగా కొనసాగిన సిపిఐ ఎంఎల్ పార్టీ నేడు ఉనికి కోసం నానా పాట్లుపడుతుంది. నియోజకవర్గ పునర్విభజన తో తన పట్టును కోల్పోయి ఏకంగా ఎమ్మెల్యే సీటు సైతం కోల్పోయిన ఎంఎల్ నేడు సర్పంచు, వార్డు సభ్యుల గెలుపు కోసం ఆపసోపాలు పడాల్సిన పరిస్థితి. ఈక్రమంలో పార్టీలో చెలరేగిన వర్గ విభేదాలు నేపథ్యంలో ఎంఎల్ పార్టీ మూడు ముక్కలుగా చీలిపోయింది. ఈ మూడు వర్గాలు లో ఇద్దరు ఏకం కాగా మరొక వర్గం వేరుగానే ఉండిపోయింది. సిపిఐ ఎంఎల్, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మాస్ లైన్ గా కొనసాగుతున్నాయి. ఈ రెండు డి అంటే డి అన్నట్టుగా అన్ని పంచాయతీల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయి. గత ఎన్నికల్లో ఈ పార్టీలు 8 పంచాయతీలను కైవసం చేసుకోగా ఈ సారి ఆ ఎనిమిదిని కాపాడుకొని మరో మెట్టు ఎక్కుతారా లేక పట్టు కోల్పోతారా అనేది చూడాలి.

**మిగిలిన పార్టీల పరిస్థితి అంతంతే..**
ఇక నియోజకవర్గంలో మిగిలిన పార్టీల పరిస్థితి అంతంత మాత్రమే. ఇప్పటివరకు నియోజకవర్గ శివారు పంచాయతీల్లో అధికార పార్టీలు ఏవి పంచాయతీని గెలుచుకున్న దాఖలాలు లేవు. ఇప్పుడిప్పుడే ప్రజల్లో యువనాయకత్వంలో వస్తున్న మార్పుల నేపథ్యంలో అక్కడక్కడ అధికార పార్టీతో పాటు ఇతర పార్టీల అభ్యర్థులు గెలుపొందుతూ వస్తున్నారు. ఈ క్రమంలో ఈసారి జరిగే ఎన్నికల్లో అన్ని పార్టీల అభ్యర్థులు పంచాయతీ వార్డు సభ్యుల, సర్పంచ్ స్థానాలకు పోటీ చేసేందుకు కోరుతున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయం రంజుగా మారింది.

**కాంగ్రెస్ ఓటమే లక్ష్యంగా కూటమి..?**
రైతాంగ ప్రజా వ్యతిరేక పాలనగా ముద్ర వేసు కున్న కాంగ్రెస్ ఓటమి లక్ష్యంగా కూటమి ఏర్పాటుకు అన్ని పార్టీలు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఎన్నికలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందిన కాంగ్రెస్‌ను ఎట్టైనా ఓడించాలని ఉద్దేశం బుద్ధి చెప్పాలని లక్ష్యంతో పలు పంచాయతీల్లో టిఆర్ఎస్ టిడిపి సిపిఐ సిపిఎం ఎంఎల్ పార్టీలు ఏకమై కూటమిగా ఏర్పడి ఓడించాలనే లక్ష్యంతో రహస్య మంతనాలు చర్చలు అంతర్గత ఒప్పందాలు చేసుకుంటున్నట్లు సమాచారం. అసెంబ్లీలో పొత్తు పెట్టుకున్న సిపిఐ స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి పట్టిన స్థానాలను అడిగేందుకు సిద్ధమవుతున్నప్పటికీ వారి కోరే స్థానాలు గతంలో సిట్టింగ్ పంచాయతీ సర్పంచ్ స్థానాలు కావడంతో వాటిని వదులుకునేందుకు కాంగ్రెస్ నాయకత్వం సిద్ధంగా లేదు. ఒకవేళ స్థానిక నాయకులను కార్యకర్తలను విస్మరించి పొత్తుల్లో సిపిఐ కేటాయిస్తే సహకరించే పరిస్థితి లేదని దీంతో పొత్తుల విషయంలో కాంగ్రెస్ నాయకత్వం ఆచితూచి అడుగులు వేస్తుంది. ఈ క్రమంలో కాంగ్రెస్ సిపిఐ పొత్తు చెదిరితే సిపిఐ విపక్ష కూటమి చేరే అవకాశం లేకపోలేదు. దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలు రసవత్తరంగా మారాయి.

# సూపర్ సిక్స్ పథకాలను సక్సెస్ చేసి చూపాం

**పెన్షన్ల పంపిణీ ఏపిలోనే ఎక్కువ**
**రాష్ట్రాన్ని గాడిలో పెట్టే పనిలో ఉన్నాం**
**అమరావతిని పరుగులు పెట్టిస్తున్నాం**
**గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి**
**మహిళలకు ఉచితబస్సు, సిలిండర్లు ఇస్తున్నాం**
**ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో సిఎం చంద్రబాబు**






**ఏలూరు, డిసెంబర్1(నినాదం):** సూపర్ సిక్స్ పథకాలను సక్సెస్ చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పింఛన్లకు ఏపీ కంటే ఏ రాష్ట్రం కూడా ఎక్కువ ఖర్చుపెట్టడం లేదని తెలిపారు. సోమవారం ఏలూరు జిల్లాలోని గోపీనాథపట్నంలో చంద్రబాబు పర్యటించారు. మహిళ నాగలక్ష్మికి పెన్షన్ అందజేశారు. నల్లమాడులో స్టాళ్లను సీఎం, మంత్రులు పరిశీలించారు. అనంతరం ప్రసంగించారు. తాను, తన మిత్రుడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఒకే విధంగా ఆలోచిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునఃనిర్మాణం చేసే పనిలో ఉన్నామన్నారు. సుపరిపాలనకు నాంది పలుకుతామని ముందే హామీ ఇచ్చామని, ఇచ్చిన హామీలు నమ్మి ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించారని తెలిపారు. గ్రామసభలు అంటే మొక్కుబడిగా నిర్వహించడం కాదని, ఒక మార్పు రావాలని సీఎం చంద్రబాబు అన్నారు. అభివృద్ధి పనుల వివరాలన్నీ సచివాలయంలో అందుబాటులో ఉండాలని చెప్పారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్న ఏకైక ప్రభుత్వమిది. మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించే సౌకర్యం కల్పించాం. ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం అమలు చేస్తున్నాం. సూపర్ సిక్స్ హామీలు ఇస్తే.. అవి అసాధ్యమన్నారు. వాటిని సక్సెస్ చేశాం. 18 నెలల్లో పింఛన్ల కోసమే రూ. 50వేల కోట్లు ఖర్చు పెట్టాం. ఐదేళ్లలో రూ.1.65లక్షల కోట్లు పింఛన్లకు ఖర్చు చేస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ స్థాయిలో పింఛన్ల ఖర్చు లేదు. ఒకప్పుడు ఒక నెల పింఛను తీసుకోకపోతే వాటిని ఇచ్చేవారు కాదు. ఇప్పుడు 2,3 నెలల పింఛను ఒకేసారి తీసుకునే వెసులుబాటు కల్పించాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు అమలు చేస్తున్నాం అని వివరించారు. మహిళలకు స్త్రీశక్తి ద్వారా ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాం. రైతాంగం ఆదాయం మెరుగవ్వడం కోసం పంచసూత్రాలు అమలు చేస్తున్నాం. త్వరలో చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తాం. పోలవరం కుడి కాలువ ద్వారా ఈ ప్రాంతానికి నీళ్లు ఇస్తాం. తద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయి. రైతు సేవా కేంద్రాల ద్వారా ఏయే పంటలు వేయాలి? ఏ మందులు వాడాలి? నీటి సంరక్షణ తదితర వివరాలు తెలియజేస్తాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన మాట అమలు చేసి చూపుతున్నాం అన్నారు. ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తున్నాం. మహిళలను ప్రోత్సహిస్తున్నాం. రాయితీలు ఇస్తాం. ప్రతి జిల్లాల్లో పరిశ్రమలు రావాలి.. కుటుంబానికో పారిశ్రామికవేత్త రావాలి. వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూనే పరిశ్రమలు తీసుకొస్తాం. కొల్లేరు సరస్సు సమస్య.. ఎన్నో ఏళ్ల నుంచి ఉంది. దానికి పరిష్కారం చూపుతాం. 2027 గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి చేసి జాతికి అంకితమిస్తాం అని పునరుద్ఘాటించారు. అమరావతి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. 2028 నాటికి మొదట దశ పనులు పూర్తవుతాయి. ప్రపంచంలోనే ఇదొక సుందర రాజధాని అవుతుంది. రోడ్ల విషయంలో సమస్యలున్నాయి. జనవరిలోపు రోడ్లపై ఉన్న గుంతలు పూడుస్తామని హామీ ఇస్తున్నా. పవన్ కల్యాణ్ ఒక మాట పదేపదే చెబుతుంటారు. మరో 15 ఏళ్లు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండాలని అంటుంటారని చంద్రబాబు తెలిపారు. తమ ప్రభుత్వంలో పింఛన్ల పంపిణీకి ఏడాదికి రూ.33వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో వందమందిలో పదమూడు మందికి పెన్షన్లు ఇస్తున్నామని.. వారిలో 59శాతం మంది మహిళలే ఉన్నారని వివరించారు. తమ ప్రభుత్వానికి కష్టాలు, అప్పులు ఉన్నాయని, ఆదాయం లేదని.. అయినా ఒకేసారి రూ.4వేలకు పింఛన్లు పెంచామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం ముక్కుతూ, మూలుగుతూ రూ. 250ల చొప్పున పెంచిందని విమర్శించారు. జనాభాను పెంచాల్సిన అవసరం ఉందని.. లేకపోతే మిషన్లతో పనిచేయించాల్సి ఉంటుందని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. గత వైసీపీ ప్రభుత్వం రైతులకు రూ.1650 కోట్లు బకాయిలు పెట్టిందని మండిపడ్డారు. ఆ బకాయిలను తీర్చడమే కాదని, ఇప్పుడు కొనుగోలు చేసిన ధాన్యానికి కూడా నాలుగు గంటల్లో పైసలు ఇస్తున్నామని వివరించారు. 25 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు పథకాన్ని వినియోగించుకున్నారని గుర్తుచేశారు. ఇప్పటి వరకు రూ.550 కోట్లు ఉచిత బస్సు పథకానికి ఖర్చు చేశామని వెల్లడించారు. చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. ఇదిలావుంటే ఏలూరు కలెక్టర్ పనితీరుపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. స్వయంగా తానే గ్రామసభ నిర్వహిస్తున్నానని చెప్పుకొచ్చారు. ప్రజాసమస్యలపై సిబ్బంది కనీస అవగాహన లేకుండా గ్రామసభకు ఎలా వచ్చారని కలెక్టర్ వెట్రి సెల్వినీ సీఎం ప్రశ్నించారు. ఒక గ్రామంలో ఎన్ని టాయిలెట్స్, ఎన్ని ఇళ్లు ఉన్నాయనే కనీస అవగాహన లేకుండా గ్రామసభకు ఎలా వచ్చారని ఫైర్ అయ్యారు. తమ ప్రభుత్వం మొక్కుబడిగా గ్రామసభలు నిర్వహించడం లేదని మండిపడ్డారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల ఆదాయం పెరిగే విధంగా అధికారులు ఆలోచించాలని సూచించారు. అధికారులు విధుల్లో నిర్లక్ష్యంగా ఉండవద్దని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కొలుసు పార్థసారథి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు సిఎంకు పలువురు స్వాగతం పలికారు.

## నెల్లూరులో వైద్య విద్యార్థి ఆత్మహత్య

**నెల్లూరు, డిసెంబర్1(నినాదం):** నెల్లూరు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎంబీబీఎస్ మూడో సంవత్సరం చదువుతున్న నాగ మహేశ్వర్(20) అనే విద్యార్థి హాస్టల్ గదిలో ఉరేసుకుని మృతి చెందాడు. విద్యార్థి సూసైడ్ విషయాన్ని వైద్య కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది గోప్యంగా ఉంచారు. ప్రిన్సిపల్, సిబ్బంది వేధింపులతోనే ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తిరుమల పరకామణి కేసు

**నేడు హైకోర్టుకు సిఐడి నివేదిక**

**తిరుపతి, డిసెంబర్1(నినాదం):** టీటీడీ పరకామణి కేసు విచారణ సోమవారంతో పూర్తి అయినట్లు సమాచారం.. ఈకేసుకు సంబంధించి డిసెంబర్ 2న నివేదికను సమర్పించాల్సిందిగా హైకోర్టు గడువు విధించిన విషయం తెలిసిందే. దీంతో సీఐడీ అధికారులు మంగళవారం హైకోర్టుకు నివేదికను సమర్పించే అవకాశం ఉంది. హైకోర్టు ఆదేశాల మేరకు పరకామణి కేసును అక్టోబర్ 27న సీఐడీ అడిషనల్ డీజీ రవిశంకర్ అయ్యనార్ నేతృత్వంలో సీఐడీ విచారణ చేపట్టింది. ఈ కేసులో వైసీపీ ప్రభుత్వ హయాంలో టీటీడీ ఛైర్మన్లుగా పని చేసిన వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి, అప్పటి ఈవో ధర్మారెడ్డితో పాటు పలువురిని సీఐడీ అధికారులు విచారించారు. మొత్తం 35 మందిని విచారించారు. అలాగే ఈ కేసులో ఫిర్యాదుదారుడు సీఐ సతీష్ కుమార్ విచారణకు వెళ్తూ హత్యకు గురవడం మరో సంచలనంగా చెప్పుకోవాలి. చెన్నై, బెంగుళూరు, విశాఖపట్నం, హైదరాబాద్, తిరుపతిల్లో నిందితుడు రవికుమార్, ఆయనకు సంబంధించిన వారి ఆస్తులను పరిశీలించి, వాటి డాక్యుమెంట్లను సీఐడీ సేకరించింది. గత ప్రభుత్వంలో లోక్ అదాలత్ రాజీ నేపథ్యంలో తిరుపతి రెండవ అదనపు కోర్టు సిబ్బందిని కూడా సీఐడీ అధికారులు ప్రశ్నించారు. నేటితో ఈ కేసు విచారణ పూర్తి కానుంది. దీంతో సుమారు 156 పేజీల నివేదికను రేపు హైకోర్టుకు సీఐడీ సమర్పించే అవకాశం ఉంది.

## జోరుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**నెల్లూరులో వర్షంలోనే మంత్రి నారాయణ పర్యటన**



**అమరావతి, డిసెంబర్1(నినాదం):** రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ప్రక్రియ శరవేగంగా సాగుతోంది. సోమవారం ఉదయం నుంచే గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేపట్టారు. ఈ క్రమంలో ఉదయం 9:00 గంటలకే 62.40 శాతం మంది లబ్దిదారులకు పింఛన్ల సొమ్ము అందజేశారు.డిసెంబర్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు రూ.2,738 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ఈనెల ఇచ్చే పింఛన్లతో కలిపి రూ.50,763 కోట్లు పేదల కోసం కూటమి సర్కార్ ఖర్చు చేసింది. నెల్లూరు జిల్లా 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో మంత్రి నారాయణ, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి పర్యటించారు. జోరు వానలో ఇంటింటికీ వెళ్లి పెన్షన్లను అందజేశారు. వర్షంలో కూడా తమ ఇంటికి వచ్చి పెన్షన్ అందచేసిన నేతలకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెల్లారి ఆరు గంటల నుంచే 68 లక్షల మందికి పెన్షన్ల పంపిణీ జరుగుతోందన్నారు. వర్షంలో కూడా పెన్షన్ పంపిణీకి వచ్చిన మీకే మా ఓటని సంతోషంగా చెప్పారని అన్నారు. తాము ఓటు కోసం రాలేదు ఇచ్చిన మాట కోసం వచ్చామని లబ్దిదారులకు చెప్పినట్లు మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఏలూరులో ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ పాల్గొన్నారు. ఏలూరులో 2వ డివిజన్ పరిధిల రామానగర్‌లో వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఎమ్మెల్యే పింఛన్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బడేటి చంటి.. లబ్దిదారులకు స్వయంగా పింఛన్ల డబ్బులు అందజేశారు. ఏలూరు నియోజకవర్గంలో కొత్తగా 32 మందికి నూతన పింఛన్లు మంజూరు చేశారు. 27 మంది వితంతువులకు, ఐదుగురు డయాలసిస్‌తో బాధపడుతున్న పేషెంట్లకు 10 వేల రూపాయలను అధికారులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు ప్రజల కోసమే కష్టపడుతున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కోసమే పాటు పడుతుందని ఎమ్మెల్యే బడేటి చంటి వెల్లడించారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్‌లో అవినీతిపై సిబిఐ విచారణ

**సిఐటియు నేత సిహెచ్ నర్సింగరావు డిమాండ్**





**విశాఖపట్టణం, డిసెంబర్1(నినాదం):** విశాఖ స్టీల్ ప్లాంట్‌లో అవినీతిపై సిబిఐ విచారణ చేయాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు డిమాండ్ చేశారు. విశాఖపట్నం జగదాంబ జంక్షన్‌లో ఉన్న నందూరి ప్రసాదరావు భవనంలో సోమవారం స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎం.జగ్గునాయుడు, సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వికుమార్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో 'కోక్ ఓవెన్' డిపార్టుమెంట్లో గత 35 సంవత్సరాలలో ఎన్నడూ వాడని నాసిరకం కోక్‌ను వాడుతున్నారన్నారు. దీనివల్ల నాణ్యతలేని స్టీల్ ఉత్పత్తి అవుతుందని, దీనిని కొనుగోలుదారులు తిరస్కరిస్తున్నారని తెలిపారు. ఈ చర్యల వల్ల విశాఖ స్టీల్ బ్రాండ్‌ను చెడిపోయే ప్రమాదముందన్నారు. నేరుగా విదేశాల నుంచి దిగుమతిచేసే కోకింగ్ కోల్ బదులు మార్కెట్లోని నాసిరకం కోక్‌ను కమిషన్ల కోసం కొంటున్నారన్నారు. గతంలో నాసిరకం ఇనుపఖనిజం వాడడంపై సిబిఐకి సిఐటియు ఫిర్యాదు చేసిందన్నారు. జగ్గయ్యపేటలోని విశాఖస్టీల్ ఎ÷-లాంట్‌కు స్వంత గనుల నుంచి వచ్చే సున్నపురాయి (లైమ్ స్టోన్) సరఫరా లేకపోవడంతో రెండురోజులు అతిముఖ్యమైన స్టీల్ మెల్టింగ్ షాప్ (ఎస్ఎంఎస్)లో ఉత్పత్తి ఆగిపోయిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు మార్కెట్లో ఉన్న మంచిపేరును దెబ్బతీయడానికే సిఎండి, కేంద్ర ప్రభుత్వం కావాలని ఇటువంటి తప్పుడు పద్ధతులకు దిగజారారని విమర్శించారు. 2024 నుంచి మిల్స్ డిపార్టుమెంట్లోని క్వాలిటీ ఇన్స్పెక్షన్‌ను ఎత్తివేశారన్నారు. విశాఖ స్టీల్‌ను దెబ్బతీయాలని, నష్టాల్లోకి నెట్టాలని చేస్తున్న తప్పుడు చర్య ఇది అన్నారు. స్టీల్ ప్లాంట్‌లో ఎప్పుడూ 45 రోజులకు సరిపడ ముడి ఖనిజాలు నిలవ ఉండాలన్నారు. కనీసం మూడు రోజులకు సరిపడ ముడిసరుకు నిల్వలు నేడు ఉండడం లేదన్నారు. విశాఖ స్టీల్ ఎ÷-లాంట్‌కు 2025 ఏప్రిల్ రూ.74 కోట్లు, మే నెలలో రూ.52 కోట్లు లాభాలు వచ్చాయన్నారు. అప్పటి వరకు రెండు బ్లాస్ట్ ఫర్నేష్‌లే నడిచాయన్నారు. 2025 జనవరి నుంచి జూన్ వరకు లాభాలు వచ్చాయన్నారు. 2025 జూన్ నుంచి మూడవ బ్లాస్ట్ ఫర్నేష్ ఉత్పత్తి ప్రారంభించిందన్నారు. 2025 జూలైలో రూ.121 కోట్లు, ఆగష్టులో రూ.157 కోట్లు నష్టాలు తెచ్చాయని, దీనికి బాధ్యులు ఎవరనే దానిపై సిబిఐతో విచారించాలని నర్సింగరావు డిమాండ్ చేశారు. 2025 జూన్ వరకు రెండు బ్లాస్ట్ ఫర్నేష్‌లలో 100 శాతం ఉత్పత్తి (రోజుకు15 వేల టన్నులు) అయిందన్నారు. జూన్ నుంచి నాసిరకం కోక్ బయట మార్కెట్ లో కొనడం వల్ల బ్లాస్ట్ ఫర్నేష్ లో ఉత్పత్తి 67 శాతంకు పడిపోయిందన్నారు. నాణ్యతలో పేరుగాంచి గతంలో 4 సంవత్సరాలు అత్యధికంగా విశాఖ స్టీల్ విదేశాలకు ఎగుమతులు చేసి అనేక అవార్డులు పొందిందని గుర్తు చేశారు. కానీ నేడు విశాఖ స్టీల్‌కు నాసిరకానికి రికార్డులు పొందే పరిస్థితిని తీసుకువచ్చిందన్నారు. 2024లో మొత్తం ఉత్పత్తిలో ముడిఖనిజాల ఖర్చు 63 శాతం ఉండగా, 2025లో ముడిఖనిజాల ఖర్చు 75 శాతంకు అమాంతంగా పెరిగిందన్నారు. ప్రపంచంలో ఏ స్టీల్‌లోనూ ముడిఖనిజం ఖర్చు ఈ స్థాయిలో లేదన్నారు. మన దేశంలో కూడా సెయిల్లో ముడిఖనిజం ఖర్చు సుమారు 50 శాతంగా ఉందన్నారు.ముడిసరుకు ఖర్చు పెంచి కావాలని విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ ను నష్టాల్లోకి నెట్టడానికి కారకులెవరని ప్రశ్నించారు.ముడిసరుకు ముఖ్యంగా కోక్ దిగుమతి చేయకుండా మార్కెట్ లో కొనుగోలు చేయడంలో కమిషన్ ఎవరికి ఎంత ముట్టిందో సిబిఐ విచారణ చేయాలని మరోసారి నర్సింగరావు డిమాండ్ చేశారు.గత ఒక్క సంవత్సరంలో 10 వేల మంది స్టీల్ కార్మికులను తొలగించి,పనిభారం పెంచి, నాణ్యతలేకుండా సిఎండి విశాఖ స్టీల్ ప్లాంట్ ను నడుపుతున్నారని విమర్శించారు. కార్మికులకు ఉత్పత్తి ప్రకారం జీతాలు చెల్లిస్తామని సర్క్యులర్ జారీచేసారన్నారు.నేడు రోజుకు 16 వేల టన్నుల హాట్మెటల్ మూడు బ్లాస్ట్ ఫర్నేష్ లలో ఉత్పత్తి అవుతుందన్నారు.19 వేల టన్నులకు పైగా హాట్మెటల్ ఉత్పత్తి అయితేనే పూర్తిజీతాలు చెల్లిస్తామని లింక్ పెట్టడం,ఇప్పుడిచ్చే జీతాలను కూడా దిగకోయడానికేనని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. విశాఖ స్టీల్ ప్లాంట్లోని మొత్తం పనులను 42 ముక్కలుగా చేసి బయట కాంట్రాక్టులకు ఇవ్వడానికి విశాఖ స్టీల్ యాజమాన్యం 2025 సెప్టెంబర్ లో ఇ.ఓ. ఇ లు ప్రకటించడం అందరికి తెలుసు అన్నారు.బయట కాంట్రాక్టర్లకు ఇవ్వడానికి సిద్ధం చేసిన టెండర్లలో వ్యయాన్ని విపరీతంగా పెంచారన్నారు.సింటర్ ఎ÷-లాంట్లో 2 మిషన్లు నడపడానికి గతంలో వ్యయం రూ.19 కోట్లును రూ.45 కోట్లకు పెంచారన్నారు. బ్లాస్ట్ ఫర్నేష్‌లో మెయింటెనెన్స్ పనులకు గతంలో రూ.15 కోట్లు ఉంటే అదే పనులను నిర్వహించడానికి రూ.85 కోట్లకు సిద్ధం చేశారన్నారు.స్టీల్ ఉత్పత్తి వ్యయం పెంచి మార్కెట్ లో కొనగోళ్లు పడిపోవడానికి చేస్తున్న కుట్ర ఇది అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్టీల్ ఎ÷-లాంట్ నష్టాలకు కారకులెవరో వెంటనే సమీక్షించాలని కోరారు. యాజమాన్యం అవినీతిని ప్రశ్నిస్తున్నందుకు కార్మికులను ద్రోహులుగా చిత్రీకరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇటీవల బిఎఫ్ 3 లో కన్వెయర్ బెల్ట్ ను కార్మికులు కట్ చేసారని సిఎండి చేసిన తప్పుడు ఆరోపణలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. సెకండ్ కు 2 మీటర్ల స్పీడ్ లో నడిచే కన్వెయర్ బెల్ట్ ను కట్ చేయడం అసాధ్యం అన్నారు.మెంటెనెన్స్ లోపం వల్ల సాఫ్ట్ విరిగి కన్వెయర్ బెల్ట్ కట్ అవడాన్ని కార్మికులపై నెపం మోపడం దుర్మార్గం అన్నారు.విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ ను తెల్లఏనుగు (వైట్ ఎలిఫెంట్) అని, కార్మికులను పనిచేయకుండా జీతాలు తీసుకుంటున్న గోడ్డు ఎంఎ÷-లాయిస్ అని తప్పుడు ఆరోపణలు చేసి,నష్టాలను కార్మికులపై నెడుతున్నారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను కార్పొరేట్లకు కట్టబెట్టాలనే నిర్ణయంలో భాగంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ ను నష్టాల్లోకి కావాలని నెడుతున్నాయని విమర్శించారు.రాష్ట్ర ప్రజలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి మార్చేందుకు వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు,ప్రజలు వత్తిడి పెంచాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్రగాయాలు

**తిరుపతి, డిసెంబర్1(నినాదం):** తిరుపతి-చెన్నై జాతీయ రహదారి కైలాసపురం సమీపంలో సోమవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. శ్రీకాళహస్తి నుంచి తిరుత్తణి వైపు బైక్‌పై వెళ్తున్న దంపతులను బీజీటి కంపెనీకి చెందిన ట్యాంకర్ లారీ ఢీకొట్టింది. దీంతో బైక్ వెనుక పక్క కుర్చున మహిళ కాళ్లు నుజ్జునుజ్జు అయ్యాయి. వెంటనే అక్కడున్న వారు 108కు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకుని మహిళను నగరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# తెలుగు సాహిత్యంలో ఆధునికతను తెచ్చిన మహాకవి గురజాడ





**హైదరాబాద్, (నినాదం):** తెలుగు సమాజంలో భావజాలపరంగాను, సాంస్కృతికంగానూ ఆధునికతను తెచ్చిన ఘనత గురజాడ వారికే దక్కుతుందని గురజాడ 110వ వర్ధంతి సందర్భంగా గురజాడ ఫౌండేషన్ వారు ఆదివారం రాత్రి అంతర్జాలం ద్వారా నిర్వహించిన గురజాడ 110 వ వర్ధంతి, స్మృత్యంజలి సభలో వక్తలు పేర్కొన్నారు. ఈ సమావేశానికి అమెరికా కేన్సర్ ఔషధ రూపకల్పక శాస్త్రవేత్త, ప్రకాశిక త్రైమాస పత్రిక ప్రధాన సంపాదకులు ఆచార్య కొవ్వలి గోపాల కృష్ణ అధ్యక్షత వహించారు. ప్రతి యేడాది గురజాడ అప్పారావు జయంతి, వర్ధంతులను ఆయన సాహిత్య అభిమానులు ఉభయ తెలుగు రాష్ట్రాల లోను, దేశంలోని వివిధ ప్రాంతాల్లో జరుపుకుంటున్నారనీ, అయినా అంతర్జాతీయ, భారతీయ గురజాడ ఫౌండేషన్ వారు కూడా సంయుక్తంగా నిర్వహిస్తున్నారని ఆయన వివరించారు. గురజాడ అప్పారావు స్థాపించిన 'ప్రకాశిక' పత్రికను గత ఐదేళ్లుగా నిర్విరామంగా ప్రచురిస్తూ, గురజాడ వారి రచనలను, సామాజిక స్పృహ గల ఇతరుల రచనలు ఈ సంచికలో ప్రచురిస్తున్నామని ఆయన చెప్పారు. ఈ ఐదో వార్షికోత్సవ సంచికలో అందెశ్రీకి నీరాజనాలు అర్పిస్తూ ఒక ప్రత్యేక వ్యాసం ప్రచురించి, గురజాడ అప్పారావు, అందెశ్రీ మానవత్వం, మనిషి తత్త్వం గురించి చర్చించుకుంటున్నట్లు కృత్రిమ మేధ సహాయంతో చిత్రీకరించిన చిత్రాన్ని ముఖచిత్రంగా తీసుకొచ్చామని ఆయన చెప్పారు. ఈ పత్రికను హెచ్‌సియు తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ప్రకాశిక పత్రిక అంతర్జాలం ద్వారా ప్రచురిస్తున్నప్పటికీ అచ్చు పత్రికను చదువుతున్న అనుభూతి కలిగేలా గురజాడ ఫౌండేషన్ ప్రచురిస్తుందనీ, దానితో పాటు వెబ్సైట్ ద్వారా యూనికోడ్‌లో చదువుకొనే సౌకర్యాన్ని కలిగిస్తుందని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వివరించారు. గురజాడ వారి ప్రకాశిక పత్రికను కొన్నాళ్లపాటు గురజాడ అరుణ గారు ప్రచురించడం వివిధ విశ్వవిద్యాలయాలలో సమావేశాలు, సదస్సులు నిర్వహించి ప్రచారరావు తీసుకొచ్చారని తర్వాత ఆచార్య గోపాలకృష్ణ కొవ్వలి ప్రధాన సంపత్తులుగా ఒక సంపాదిక మండలిని ఏర్పాటు చేసి అందులో వివిధ రంగాలకు చెందిన వారిని తీసుకున్నారని అలా తనను కూడా కార్యనిర్వాహక సంపాదకులుగా ఎంపిక చేశారని వెంకటేశ్వరరావు తెలిపారు. గురజాడ వారు స్థాపించిన ఆ పత్రికకు సంపాదకుడిగా పని చేయడం తనకు జ్ఞానపీఠ్ పురస్కారం, సాహిత్య అకాడమీ పురస్కారం కంటే గొప్పదిగా భావిస్తున్నానని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. గతంలో పనిచేసిన సంపాదకమండలి సభ్యుల కృష్ణని గుర్తు చేసుకుంటూ ప్రస్తుతం ప్రకాశిక పత్రిక వస్తున్న తీరుతెన్నులను ఆయన వివరించారు. గురజాడ వారి ఆశయాలకు అనుగుణంగా పత్రిక వివిధ రచనలను ప్రచురిస్తూనే, సమకాలీన సాహిత్యంలో వస్తున్న ధోరుణలపై ప్రత్యేక సంచికలను కూడా తీసుకొచ్చిందని ఆయన వాటిని వివరించారు. కవిత్వోద్యమాలు, లఘు కవితాప్రక్రియలు, వాగ్గేయకార సాహిత్యం, ప్రాచీన సాహిత్యం- సామాజిక స్పృహ, గురజాడ భాషా విశేషాలు మొదలైన పేర్లతో ప్రత్యేక సంచికలు తీసుకొని రావడం, ఆ తర్వాత వాటిని పుస్తకాలుగా తీసుకురావడం ప్రకాశిక పత్రిక చేస్తున్న గొప్ప కృషి అని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఈ సంచికలు తీసుకొని రావడంలో ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి, ఆచార్య గారపాటి దామోదరం నాయుడు, ఆచార్య జి.యస్.మోహన్, ఆచార్య అయినవోలు ఉషాదేవి, డా. వింధ్యవాసినీదేవి, డా.గెడ్డం శ్యామల తదితరుల కృషి ఎంతగానో ఉందనీ, వారిని గురజాడ ఫౌండేషన్ వారు ప్రత్యేకంగా సంపాదకులుగా గౌరవించిందనీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆచార్య గోపాలకృష్ణ కొవ్వలి, ఆచార్య అయినవోలు ఉషాదేవి సంపాదకత్వంలో వచ్చిన 'గురజాడ సాహిత్యంలో భాషా విశేషాలు' గ్రంథాన్ని ప్రముఖ కవి, విమర్శకులు, తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఎస్.షమీఉల్లా, 'మనస్వినీయం' (ఆచార్య గోపాలకృష్ణ కొవ్వలి వారి వచన కవితా సంపుటి)ని ప్రముఖ కవయిత్రి, విమర్శకులు, తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.చెంగల్వ రామలక్ష్మి సమీక్షించారు. గురజాడ ఫౌండేషన్ (అమెరికా) అధ్యక్షులు గురజాడ అరుణ స్వాగతం పలికిన ఈ సమావేశంలో ప్రత్యేక అతిథిగా సహృదయ సాహితి, అధ్యక్షులు, శేఖరమంత్రి ప్రభాకరరావు మాట్లాడుతూ గురజాడ జయంతి ప్రతి ఏడాది భాషా దినోత్సవంగా నిర్వహించుకుంటామని ప్రభాకర్ రావు గారు తెలిపారు. కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు సాంస్కృతిక పునరుజ్జీవనానికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో గురజాడ ఫౌండేషన్ (ఇండియా) అధ్యక్షులు గురజాడర వీంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ఐదేళ్ల పాలనలో విధ్వంసం

- **రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేసిన ఘనుడు**
- **మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విమర్శలు**



**నెల్లూరు, డిసెంబర్1(నినాదం):** జగన్ హయాంలోని ఐదేళ్లలో ఏపీ అస్తవ్యస్థమైందని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధ్వంస పాలనకు జగన్ పాలన సాక్ష్యమని విమర్శలు చేశారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఛిన్నాభిన్నం చేసిందని ధ్వజమెత్తారు. సోమవారం నెల్లూరు జిల్లాలోని సంగం మండలం గాంధీజన సంఘం గ్రామంలో పర్యటించారు మంత్రి ఆనం. దిత్వా తుఫానును సైతం లెక్కచేయకుండా వర్షంలో పేదల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. ఏపీలో ప్రతీ నెలా ఒకటో తేదీన పండుగ వాతావరణం ఉంటుందని తెలిపారు. కొన్ని లక్షల ఇళ్లను కట్టకుండానే కట్టినట్లుగా చూపించి గత జగన్ ప్రభుత్వంలోని కాంట్రాక్టర్లు డబ్బులు దోచుకున్నారని ఆరోపించారు. ఏపీ ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ నిధులు సమకూర్చుకొని రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని వివరించారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 36,937 మంది అర్హులైన లబ్దిదారులకు పింఛన్లు అందజేస్తున్నామని చెప్పుకొచ్చారు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. కూటమి ప్రభుత్వం చెప్పిన మాటకు కట్టుబడి ఉందని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం పేదల శ్రేయస్సు కోసం ఎంతగానో కృషి చేస్తోందని తెలిపారు. వీర్లగుడిపాడు బ్రిడ్జి నిర్మాణానికి రూ.25 కోట్ల నిధులను మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంత సీసీ రోడ్లకు రూ.27 కోట్ల నిధులు మంజూరు చేశామని గుర్తుచేశారు. ఏపీలో ఎన్ని విపత్కర పరిస్థితులు వచ్చిన ప్రతి నెల ఒకటో తేదీన పెన్షన్ల పంపిణీ ఆగదని చెప్పుకొచ్చారు. ఇంత వయస్సులో సైతం సీఎం చంద్రబాబు నాయుడు ప్రజల కోసం నిరంతరం పరితపిస్తున్నారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

# అరటి రైతులను ఆదుకోండి

- **ఎమ్మెల్యే శ్రావణిశ్రీకి సోమవారం సిపిఎం వినతి**



**అనంతపురం, డిసెంబర్1(నినాదం):** పుట్లూరు మండలంలోని అరటి రైతులను ఆదుకోవాలని సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కి సోమవారం సిపిఎం నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి ఎస్ సూరి మాట్లాడుతూ.. పుట్లూరు మండలంలో అరటి రైతులకు ఎకరాకు 50వేల నష్ట పరిహారం కల్పించాలన్నారు. అరటి రైతులకు ప్రభుత్వమే నేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అరటి తన్నుకు 15000, మొక్కజొన్నకు కింటాకు 2,500 చొప్పున కల్పించాలన్నారు. అలాగే రైతులకు ఎరువులు నీళ్ల మందులు విత్తనాలు ప్రభుత్వమే సబ్సిడీ కూడా అందజేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో ఉపాధి హామీ పనులు కల్పించాలని రోజుకు 600 కూలి ఇవ్వాలని అలాగే 200 రోజులు పని కల్పించాలన్నారు. వితంతు పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సూరి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి టి.పెద్దయ్య, మండల రైతు సంఘం నాయకులు శివారెడ్డి, జే. పెద్దయ్య, బి భాస్కర్ రెడ్డి, కే నాగభూషణ్, టి ఆదినారాయణ , రైతులు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# అప్పులు తీర్చే మార్గాలు ఏవీ !

సంపాదకీయం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయి కొత్తంగా రెండు తెలుగు రాష్ట్రాలు ఏర్పడి దాదాపు పుష్కరకాలం కావస్తోంది. రెండు రాష్ట్రాల్లో ఇద్దరు సిఎంలు, కొన్ని పొలిటికల్ పదవులు, డిజిపిలు, సిఎస్‌లు ఏర్పడ్డా ఈ రెండు రాష్ట్రాల్లో సాధించిన అభివృద్ధి శూన్యం. ఉమ్మడి ఎపిగా ఉన్ననాటికి నేటికి..సాధించిన అభివృద్ధి ఏదయినా ఉందంటే అది అప్పులు మాత్రమే. రాజకీయ నేతలకు పాలన చేతగాక పోవడం వల్ల రెండు తెలుగు రాష్ట్రాలు దాదాపు 15లక్షల కోట్ల అప్పుల్లో మునిగిపోయాయి. ఈ అప్పులు ఏ అభివృద్ధికి తార్కాణమో పాలకులు చెప్పాలి. దీనికి ఎవరు బాధ్యులో చెప్పాలి. ఉచిత పథకాలతో రాష్ట్రాలను దివాళా తీయిస్తున్న పాలకుల తీరు వల్ల రాష్ట్రాలు ఎప్పటికీ అభివృద్ధి చెందవు. ప్రజలు కడుతున్న విలువైన ట్యాక్స్ మొత్తాలను ఇలా దుబారా చేయడం ఎంతవరకు న్యాయమో ప్రజలే ఆలోచన చేయాలి. ఎంతకాలమీ ఉచిత పథకాలు ఇస్తారో చెప్పాలి. దీనిని ఏ రకమైన అభివృద్ధి అంటామో కూడా తెలపాలి. ఎందుకంటే రోడ్లు వేయడానికి నిధులు లేవు. అభివృద్ధి పనులకు నిధులు లేవు. సకాలంలో జీతాలు, పెన్షన్లకు నిధులు లేవు. స్కూళ్లు, వైద్యశాలలు కునారిల్లుతున్నాయి. పన్నులు మాత్రం దండిగా వసూలు చేస్తున్నారు. దక్షుడు లేని ఇంటికి పదార్థ వే లక్షలు వచ్చినా..అన్న శతకకారుడి పద్యం ఇప్పుడు ఈ రెండు తెలుగు రాష్ట్రాలకు బాగా సరిపోతుంది. కిలో రూపాయికే బియ్యం, పెన్షన్లు, ఉచితబస్సు, ఉచిత విద్యుత, ఉచిత సిలిండర్, ఉచితంగా ఇళ్లు..ఇలా ఇంచుమించుగా ఇలాంటి పథకాలు రెండు తెలుగు రాష్ట్రాల్లో అమలవుతున్నాయి. ఇదే అభివృద్ధిగా చెబుతూ గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారు. పెన్షన్లు పంచడానికి ఎపిలో సిఎం చంద్రబాబు హెలికాప్టర్ వేసుకుని తిరుగుతున్నారు. ఇంతదండగ మారి ఖర్చు ఎందుకో బాబు చెప్పాలి. హెలికాప్టర్ ఖర్చులు తడిసి మోపెడు అవుతున్నాయి. ఇక తెలంగాణలో పదేళ్ల కేసిఆర్ పాలన అప్పులకుప్పగా నిలిచింది. వాటిని సరిచేసుకుని అభివృద్ధి చేసుకుంటూ పోవాల్సిన రేవంత్ సర్కార్ కూడా ఉచిత పథకాలను రద్దు చేయలేకపోతున్నది. ఓట్లు పోతాయన్న భయంతో ఈ పథకాలు కొనసాగిస్తున్నారు. కిలో రూపాయికి బియ్యం ఇవ్వడమే పెద్ద దగా అనుకుంటే ..సన్నబియ్యం ఇవ్వడం పెద్ద సంస్కరణగా చెప్పుకుంటున్నారు. ఇక దీనిని దేశవ్యాప్తంగా అమలు చేయాలని ఇటీవల కేంద్రానికి సిఎం రేవంత్ సూచించారు. ఇలాంటి పథకాలు ప్రజలు సోమరులై, ఇళ్లల్ఓ కూర్చుని పనులకు పోకుండా ఉంటున్నారు. గ్రామాల్లో లేబర్ కావాలన్నా దొరకడం లేదు. వ్యవసాయానికి కూలీలు దొరకడం లేదు. ఇవన్నీ తెలిసిన విషయాలే అయినా ఎవ్వరూ పెద్దగా చర్చించడం లేదు. ఇకపోతే రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్తు లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తున్న సందర్భంగా, ఈ విజన్ పాలసీ లక్ష్యాలు, ప్రణాళికలపై చర్చిస్తున్నారు. నిజానికి మిగులు ఆదాయం లేకుండా, అప్పులను ఎలా తీర్చాలో తెలప కుండా, ఉచిత పథకాల నుంచి గట్టెక్కడం ఎలాగో చెప్పకుండా తెలంగాణను 2037 వరకు 1 ట్రిలియన్ ఎకానమీగా మారుస్తామని ప్రకటించడం దారుణం. అంతేనా అంటే ప్రజలను మభ్య పెట్టడం తప్ప మరోటి కాదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సిఎంలు ఇద్దరూ అప్పులను తీర్చేందుకు ఉపాయాలు కోరడం లేదు. అప్పుల ఊబినుంచి బయటపడే ప్రయత్నం చేయడం లేదు. 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీగా ఎదగాలన్నదే మా తుది లక్ష్యం అని తెలంగాణ ప్రభుత్వం ఘనంగా ప్రకటించుకుంది. ఈ లక్ష్యాలను సాధించేందుకు వీలుగానే మేము తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ పాలసీని రూపొందిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ ప్రణాళికలో ముఖ్యంగా సంక్షేమం, అభివృద్ధి సమానంగా ఉండేలా చూస్తున్నామని, వాటి మధ్య సమతుల్యతను కొనసాగించాలన్నదే తమ ప్రధాన ఉద్దేశమని మంత్రి తెలిపారు. ఈ విజన్ డాక్యుమెంట్ నాలుగు కోట్ల మంది ప్రజల భవిష్యత్తుకు సంబంధించినదని పేర్కొంటు న్నారు. దాని రూపకల్పనలో విస్తృత ప్రజాభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నామని వెల్లడిరచారు. దాదాపు 4 లక్షల మంది ప్రజల సూచనలు, ముఖ్యంగా యువకుల అభిప్రాయాలు, సూచనలు తీసుకున్నా మని చెప్పారు. అంతేకాకుండా, అన్ని రంగాల్లోని మేధావులు, నిపుణులతో ఇప్పటివరకు దాదాపు 70 సమావేశాలు ఏర్పాటు చేశామని, అందరి అభిప్రాయాలను తీసుకున్న తరువాతే విజన్ డాక్యుమెంట్‌ను తుదిరూపు ఇస్తున్నామని తెలిపారు. మూడు ట్రిలియన్ ఎకానమీని ఎలా సాధ్యం చేయాలి అనే అంశాలపై ఇప్పటికే తమ బృందం విస్తృత కసరత్తు చేసిందని వివరించారు. ఈ విజన్ డాక్యుమెంట్‌ను డిసెంబర్ 8, 9 తేదీల్లో జరగబోయే గ్లోబల్ సమ్మిట్‌లో అధికారికంగా ఆవిష్కరించనున్నట్టు తెలిపారు. పెట్టుబడులతో పాటు, కీలకమైన సలహాలు ఇవ్వడానికి చాలా మంది పారిశ్రామిక వేత్తలు ఈ గ్లోబల్ సమ్మిట్‌కి వస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలియజేశారు. అయితే గ్రోత్ ఎలా ఉన్నా..ప్రస్తుతం ప్రభుత్వాలు నడపడానికే కనాకష్టంగా ఉంది. ఈ క్రమంలో తెలంగాణలో విలువైన ప్రభుత్వ ఆధీనంలోని భూములను తెగనమ్ము తున్నారు. భవిష్యత్ అవసరాలకు భూములు లేకుండా చేస్తున్నారు. ఎపిలో పోలవరం ఇంకా పూర్తి కాలేదు. జగన పోతూపోతూ ప్యాలెస్‌లు నిర్మించుకున్నారు. రాజధాని అమరావతికి ఇంకా భూసేకరణ చేస్తున్నారు. లక్ష ఎకరాలు టార్గెట్‌గా బాబు అడుగులు వేస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు పరిష్కరించకుండా విన్యాసాలు చేస్తూ, అధికారం అనుభవిస్తూ ఐదేళ్లు గడపడం పాలకులు అలవాటు చేసుకున్నారు. ఈ ఐదేళ్లలో ఇలాంటి సాధ్యం కాని ప్రయత్నాలు చేయడం,ప్రజలను మభ్య పెట్టడం చూస్తున్నాం. ఉమ్మడి ఎపి విడివడ్డాక తెలంగాణలో కెసిఆర్, ఎపిలో జగన్, చంద్రబాబులు చెప్పుకోదగ్గ ప్రజాభివృద్ధి కార్యక్రమాలు చేసిన దాఖలాలు శూన్యం. అప్పులు తీర్చే సమర్థత లేని నేతలు ఎన్ని చెప్పినా నమ్మడానికి లేదు. వీరు చేస్తారన్న భరోసా రాదు.

# తెలంగాణ రైజింగ్‌తో ఆర్థికాభివృద్ధి సాధ్యమేనా ?

## లక్ష్యాలను అనుకున్నట్లుగా తీసుకెళ్లే సామర్థ్యం ముఖ్యం

**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణలో సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళు పూర్త ఇచేసుకోబోతోంది. ఈ క్రమంలో 'తెలంగాణ రైజింగ్`2047 విజన్ డాక్యుమెంట్' రూపొందిస్తోంది. భవిష్యత్‌లో చేయబోయే కార్యక్రమాలు. అభివృద్ధిపై ఇందులో ప్రస్ఫుటంగా ప్రస్తావించ నున్నారు. ఏరకంగా ముందుకు వెళుతున్నదీ వివరించనున్నారు. అయితే ఇది అంత ఆషామాషీ విషయం కాదు. ఇప్పటికే నిధుల కొరత, అప్పుల ఊబిలాంటి సమస్యలు ఉన్నాయి. వీటిని అధిగమించాలి. ఇందుకు ఆర్థిక కట్టుబాట్లు కూడా అవసరం. ఇవన్నీ లేకుండా ఇంత పెద్ద లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడం అంత సులువు కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా, కేవలం ఉత్సవాలకే పరిమితం కాకుండా, భవిష్యత్ పాలసీ డాక్యుమెంట్‌ను రాష్ట్ర ప్రజలకు అంకితం చేయాలని నిర్ణయించింది. తెలంగాణ భవిష్యత్తు కోసం రూపొందిస్తున్న 'తెలంగాణ రైజింగ్`2047 విజన్ డాక్యుమెంట్'పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ డాక్యుమెంట్‌కు 'రైజింగ్ 2047'గా నామకరణం చేశారు. గతాన్ని అనుభవంగా తీసుకుని, ఆ అనుభవాల నుండి పాఠాలు నేర్చుకుంటూనే భవిష్యత్‌కు అడుగులు వేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి ఈ మేరకు ప్రకటించారు.

పాలసీలలో పెరాల్సిస్ వస్తే రాష్ట్ర భవిష్యత్ తీవ్రంగా నష్టపోతుందని హెచ్చరించారు. ఈ పాలసీ డాక్యుమెంట్ తయారీలో భాగంగా, తాము ఐఎస్‌బీ, నీతి ఆయోగ్ వంటి ప్రముఖ సంస్థల సలహాలు కూడా తీసుకున్నట్లు వెల్లడిరచారు. విజన్‌లో భాగంగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు ప్రకటించారు.

అందులో భాగంగానే తెలంగాణను మూడు ప్రధాన ఆర్థిక విభాగాలుగా వర్గీకరించారు. తెలంగాణ ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్రంలోని ప్రాంతాలను మూడు విభాగాలుగా విభజించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతం అంతా కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీగా పరిగణించబోతున్నారు. గతంలో ఔటర్ లోపలి ప్రాంతంలో ఉన్న నాలుగు విభాగాల గందరగోళం తొలగిపోతుందని, కాలుష్య రహిత నగరంగా ఉండాలంటే ఈ ప్రాంతాన్ని 'క్యూర్' చేయాల్సిందేనని వివరించారు. ఔటర్ రింగ్ రోడ్డు బయటి నుండి ఆర్‌ఆర్‌ఆర్ వరకు ఉన్న ప్రాంతాన్ని పెరి`అర్బన్ రీజియన్ ఎకానమీగా గుర్తించారు. 360 కి.మీ. పొడవైన ఆర్‌ఆర్‌ఆర్‌కు కేంద్రం అంగీకారం తెలిపిందని, ఇది నగరానికి రెండో అర్బన్ రీజియన్‌గా మారుతుందని భావిస్తున్నారు. ఈ ప్రాంతంలో గ్రీన్‌ఫీల్డ్ హైవేలతో పాటు, బుల్లెట్ ట్రైన్ వేయడానికి కేంద్రం నుండి అనుమతి తెచ్చామని, హైదరాబాద్`బెంగుళూరు మధ్య కనెక్టివిటీని పెంచి అభివృద్ధిని సిద్ధం చేస్తున్నామని సిఎం రేవంత్ ప్రకటించారు. ఆర్‌ఆర్‌ఆర్ బయటి నుండి తెలంగాణ సరిహద్దు వరకు ఉన్న ప్రాంతాన్ని రూరల్ అగ్రికల్చరల్ రీజియన్ ఎకానమీగా గుర్తించారు. ఆదాయం పెంచాలి? పేదలకు పంచాలి అనేది తమ ప్రభుత్వ విధానమని ఈ సందర్భంగా సీఎం స్పష్టం చేశారు. ఫుడ్ సమస్య లేకపోయినా, పోషకాహార సమస్య ఉందని, దాన్ని ఎలా పరిష్కారం చేయాలనే దానిపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ గ్రామాలకు చేరినప్పటికీ, ఇప్పుడు నాణ్యమైన విద్య, సాంకేతిక విద్య అందించడంపై దృష్టి పెట్టామని, విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. తెలంగాణను 'నాలెడ్జ్ హబ్'గా మారిస్తే, పెట్టుబడులు, కంపెనీలు క్యూ కడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాకుండా, ఎయిర్‌పోర్టుల విస్తరణలో భాగంగా వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెం, రామగుండంలో కొత్త ఎయిర్‌పోర్టులు తెస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడిరచారు. ఇవన్నీ సకారాం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నదే తెలంగాణ రైజింగ్ లక్ష్యంగా చెబుతున్నారు. అయితే ఇది ఎంతవరకు సాకారం అవుతుందన్నది ప్రభుత్వ చిత్తశుద్దిని పట్టి ఉంటుంది.

# 11 ఏళ్లుగా ప్రభుత్వం అణచివేత ధోరణి

గత సమావేశాల్లో హడావిడిగా 12 బిల్‌లు ఆమోదం

ప్రధాని వ్యాఖ్యలపై మండిపడ్డ విపక్షనేత ఖర్గే


ధన్‌కడ్‌కు ఉచిత వీడ్కోలు దక్కలేదని రాజ్యసభలో ప్రస్తావన

ఖర్గే వ్యాఖ్యలపై మండిపడ్డ కేంద్రమంత్రి కిరణ్ రిజిజు

**న్యూఢిల్లీ, నినాదం:**



పార్లమెంటరీ మర్యాదలను, పార్లమెంటరీ వ్యవస్థను గత 11 ఏళ్లుగా ప్రభుత్వం అణిచివేస్తూనే ఉందని రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. గత పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో 12 బిల్లులు హడావిడిగా ఆమోదించారని, కొన్ని బిల్లులు కేవలం 15 నిమిషాల్లో ఎలాంటి చర్చా లేకుండానే ఆమోదించారని గుర్తుచేశారు. జీఎస్‌టీ, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, రైతు వ్యతిరేక చట్టాలు పార్లమెంటు ద్వారా ప్రభుత్వం బుల్డోజింగ్ చేసిన బిల్లులని ఆక్షేపణ తెలిపారు.పరాజయాన్ని అంగీకరించే మనసు ప్రతిపక్షాలకు లేదని, వాళ్లు వ్యూహం మార్చుకుంటే కొన్ని 'టిప్స్' ఇవ్వడానికి తాను సిద్ధంగా ఉన్నానని, సభా సమయాల్లో మాత్రం డ్రామాలు వద్దని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే మండిపడ్డారు. శీతాకాల సమావేశాల తొలి రోజే పార్లమెంటు ముందున్న కీలక అంశాల గురించి మోదీ ప్రస్తావించే బదులు నాటకీయ ప్రసంగం సాగించారని ఖర్గే తప్పుపట్టారు. 11 ఏళ్లుగా పార్లమెంటరీ మర్యాదలు, వ్యవస్థను ప్రభుత్వం అణిచివేస్తోం దన్నదే అసలు నిజమని అన్నారు. మణిపూర్ వంటి కీలక అంశాలపై విపక్షాలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేంత వరకూ ప్రభుత్వం మౌనంగానే ఉండిపోయిందని, ఎన్నికల జాబితా ఎస్‌ఐఆర్ ప్రక్రియలో ఒత్తిడికి గురై బీఎల్‌ఓలు చనిపోతే ప్రభుత్వానికి ఎలాంటి పట్టింపులేదని విమర్శించారు. 'ఓటు చోరీ' వంటి కీలకాంశాలను విపక్షం లేవనెత్తుతూనే ఉంటుందని, ప్రభుత్వం డ్రామాలు కట్టిపెట్టి పార్లమెంటులో ప్రజాసమస్యలపై చర్చకు ముందుకురావాలని సూచించారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఆర్థిక అసమానత్వం, దేశ విలువైన వనరుల లూటీ వంటివి నిజమైన ప్రజాసమస్యలనీ, అయితే అధికారంలో ఉన్న వారు అధికార దురహంకారంతో డ్రామాలాడుతున్నారని ఖర్గే విమర్శించారు. బిహార్ ఓటమి నుంచి వాళ్లు బయటకు రావడం లేదంటూ మోదీ చేసిన వ్యాఖ్యలపై మాట్లాడుతూ, ప్రతికూల ధోరణి రాజకీయాల్లో పనికొస్తుందే కానీ జాతి నిర్మాణానికి సానుకూల ఆలోచనా దృక్పథం అవసరమని, ప్రతికూలతా ఆలోచలను ప్రభుత్వం పక్కన పెట్టి జాతినిర్మాణంపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్ ఇవాళ రాజ్యసభ చైర్మెన్‌గా తొలిసారి బాధ్యతలు నిర్వర్తించారు. చైర్మన్ చైర్ లో ఆయన కూర్చున్న సమయంలో ఖర్గే మాట్లాడారు. రాధాకృష్ణన్‌కు స్వాగతం పలికిన ఆయన తన ప్రసంగంలో మాజీ చైర్మెన్ జగదీప్ ధన్‌కర్ అంశాన్ని ప్రస్తావించారు. అనారోగ్య కారణాల వల్ల రాజ్యసభ మాజీ చైర్మెన్ జగదీప్ ధన్‌కర్ తన పదవికి అకస్మాత్తుగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ అంశాన్ని సోమవారం రాజ్యసభ ఎంపీ మల్లిఖార్జున్ ఖర్గే లేవనెత్తారు. జగదీప్ ధన్‌కర్‌కు సరైన రీతిలో వీడ్కోలు దక్కలేదని, దీని పట్ల బాధగా ఉందని ఖర్గే అన్నారు. ధన్‌కర్ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని కోరారు. ఖర్గే ఆరోపణలకు పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు కౌంటర్ ఇచ్చారు. ధన్‌కర్ రాజీనామా ఓ పవిత్ర సందర్భమన్నారు. గతంలో ధన్‌కర్ పట్ల విపక్షాలు అనుచిత రీతిలో ప్రవర్తించినట్లు రిజిజు పేర్కొన్నారు. ప్రతిపక్ష నేత ఈ సమయంలో ఎందుకు ఆ అంశాన్ని ప్రస్తావించారని అడిగారు. మాజీ ఉపరాష్ట్రపతిని తమ భాషతో అవమానించారన్నారు. ధన్‌కర్‌ను తొలగించేందుకు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఆయన గుర్తు చేశారు. ఆ విషయాన్ని తామేమీ మరిచిపోమని రిజిజు అన్నారు. ధన్‌కర్ రాజీనామా గురించి మాట్లాడవద్దు అని, చైర్ హుందాతనాన్ని ఎంతగా దిగజార్చారో తెలుసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని ప్రతి ఒక్కర్నీ గౌరవించాలని, ఇది చాలా దురదృష్టకరమన్నారు.




# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతోనే బానిసత్వానికి అడ్డుకట్ట

## డిసెంబర్ 2 అంతర్జాతీయ బానిసత్వ విముక్తి దినోత్సవం

ఇష్టం లేని పనిని వివిధ కారణాల వల్ల బలవంతంగా చేయిస్తూ శ్రమ దోపిడీకి గురి చేయడమే బానిసత్వం. పిల్లలవద్ద బలవంతంగా పని చేయించుకోవడం, బలవంతపు పెళ్ళిళ్ళు, ఇళ్ళల్లో వెట్టి చాకిరి, వ్యవసాయ కూలీలు, పిల్లలను అమ్మడం, ఇటుక బట్టీలు, బలవంతపు పడుపు వృత్తి, పిల్లల అక్రమ రవాణా లాంటి వివిధ రూపాలలో బానిసత్వం కనిపిస్తున్నది. భయపెట్టీ, హింసించి, మోసగించి, బెదిరించి, వివిధ రకాలుగా శ్రమ దోపిడీ జరగడం అనునిత్యం జరుగుతున్నదే. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి జరిగితే తప్ప పరిష్కారం లేదని విజ్ఞుల భావన. ప్రభుత్వాలు పలు పథకాలు చేపట్టినా ఇంకా అధిక శాతం పిల్లలు విధి లేక బాలకార్మికులు గానే ఉండి పోతున్నారు. బాలల శ్రేయస్సుకు కృషి జరుగుతున్నా ఆచరణలో ఫలితాలు కానరావడం లేదు. పాఠశాల సౌకర్యాలు లేక కొందరు, అవి ఉన్నా వివిధ కారణాల రీత్యా బడికి వెళ్లలేక మరికొందరు బాలలు తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారమయం చేసుకుంటున్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలతో ముడివడి సంక్షేమ పథకాలకు నోచుకోక, చదువు చెప్పించే స్థోమత లేక ఎందరో పేద తల్లి దండ్రులు గత్యంతరం లేని స్థితిలో చిన్నారులపై భారాన్ని మోపుతున్నారు. హోటళ్లు, కిరాణా దుకాణాలు, ఫ్యాక్టరీలు, మిల్లులు, క్వారీలు, గనులకు తమ పిల్లలను పనికి పంపుతున్నారు. వ్యవసాయ పను లకు కొందరు బాలలు వెళుతున్నారు. చివరికి కొందరు పిల్లలను భిక్షాటన వృత్తిలోకి బలవంతంగా నెడుతున్నారు. వివిధ రంగాలలో బాలకార్మికులు అవస్థలు పడుతూ అనుక్షణం శ్రమిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పెద్దలు చేయాల్సిన పనులను సైతం వీరే చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదిలి బాలల చేత వెట్టిచాకిరీ చేయించుకుంటున్నా, వారికి విముక్తి కలిగించాలన్న ధ్యాస సంబంధిత అధికారుల్లో లేకపోవడం బాధాకరం. యజమానులు చెప్పిందే చట్టంగా, వారు చేసేదే సంక్షేమంగా పరిస్థితులున్నా కార్మికశాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అప్పుడప్పుడు తూతూ మంత్రంగా దాడులు చేస్తున్నా దోషులకు ఎలాంటి శిక్షలు పడడం లేదు. 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ – ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలని భారత రాజ్యాంగం లోని 24వ నిబంధన స్పష్టం చేస్తున్నా అది కాగితాలకే పరిమితమవడం శోచనీయం. పేదరికం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పసి పిల్లల బంగారు కలలు చెదిరి పోతున్నాయి. పాలబుగ్గల లేత వయసులో వారు కార్మికులుగా మారడం బాధాకరం. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పిల్లల చేత పని చేయించుకునే యాజమాన్యాలు తగిన వేతనాలు ఇవ్వడం లేదు. పిల్లలు పనిచేసే చోట తగిన రీతిలో భద్రతా సౌకర్యాలను కల్పించక పోవడం ఆక్షేపణీయం. ప్రాథమిక హక్కులను పేర్కొన్న రాజాంగంలోని 3వ ప్రకరణంలోని 15(8)వ అంశం బాలల కోసం ప్రత్యేక శాసనాలు చేసే అధికారం ప్రభుత్వానికి కలుగజేస్తున్నది. 28వ అధికరణం ప్రకారం బాలలను వ్యాపార వస్తువుగా మార్చడం, నిర్బంధ సేవలను చేయించు కోవడం అపరా ధంగానే పరిగణించాలి. 14 సంవత్సరాల లోపు పిల్లలను కర్మాగారాలలో, గనులలో, ఇతర ప్రమాదకరమైన పనులలో నియమించడాన్ని 24వ ఆర్టికల్ నిషేధిం చింది. 39(ఇ) ప్రకారం బాలలను వారి వయసుకు తగని, శక్తికి మించిన పనులలో నియమించరాదు. పేదరికాన్ని సాకుగా చేసుకుని బాలలను పనుల్లో నియమించడం నిషేధించాలని రాజ్యాంగం ఆదేశిం చింది. కఠిన చట్టాలు ఎన్ని ఉన్నా చాలామంది పిల్లలు బాల కార్మికులు గానే మిగిలి పోతున్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న నిర్బంధ ప్రాథమిక విద్య ఈనాటికీ ఫలించని కలగానే మిగిలి పోతున్నది. ప్రపంచ బాలకార్మి కుల్లో మూడవ వంతు మంది మన దేశంలోనే ఉన్నారని ఒక అంచనా. దీంతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. 5 నుండి 15 సంవత్సరాల లోపు వయసు గల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు పలు కార్యక్రమాలను చేపట్టారు. పాఠశాలలో నమోదు కాని, మధ్యలో మాని వేసిన, అర్హతగల పిల్లల సమగ్ర వివరాలను సేకరించి వారిని తిరిగి తరగతులకు పంపేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ఆచరణాత్మక చర్యలను చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుల పండగ పేరుతో 2002 ఆగస్టు 1 నుండి 10వరకూ, 2003 సంవత్సరం నవంబర్ 24 నుండి 29వరకూ బడి బయట ఉన్న పిల్లలనందరినీ పాఠశాలలలో చేర్పించే బృహత్ కార్యక్రమాన్ని అమలు చేశారు. ఆ తర్వాత ఏటా ఆ కార్యక్ర మాన్ని అమలు చేస్తునే ఉన్నారు. అయినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదన్నది వాస్తవం. అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెబుతున్నా బాల కార్మికులు వివిధ పనుల్లో కొనసాగుతూనే ఉన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించ డానికి, నిర్బంధ ప్రాథ మిక విద్య అమలుకు మరింతగా చర్యలు చేపట్టవలసి ఉంది. ముందుగా వారి తల్లిదండ్రులకు చదువు పట్ల అవ గాహన కలిగించాలి. బాలకార్మికులకు వసతి సైతం కల్పించేలా ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేయాలి. నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక సమస్యలను తొలగించేలా వారికి సంక్షేమ పథకాలను అమలు చేయాలి. పిల్లల సంపాదనపై ఆధార పడకుండా తల్లిదండ్రులకు సాధికారత కల్పించాలి.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్**
**9440595494**



## విపక్షాల ఆందోళన..
# వాయిదాల పర్వం
## మొదలైన తొలిరోజు పార్లమెంట్ సమావేశం

**న్యూఢిల్లీ, నినాదం:**

లోక్‌సభ సమావేశాలు వాయిదాల పర్వంతో మొదలయ్యాయి. శీతాకాల సమావేశాల తొలిరోజే వాయిదా పడిరది. సోమవారం ఉదయం 12.00 గంటలకు మళ్లీ ప్రారంభమైన సభలో విపక్ష సభ్యులు.. తమ పట్టు వీడలేదు. సర్, ఢల్లీ బాంబు పేలుళ్లు, ఢల్లీలో కాలుష్యం తదితర అంశాలపై చర్చ జరగాల్సిందేనంటూ వారంతా పట్టు పట్టారు. దీంతో మధ్యాహ్నం 2.00 గంటల వరకు సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. ఉదయం 11.00 గంటలకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలు ప్రారంభం కావడంతో.. రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రసగించారు. లోక్‌సభలో ప్రశ్నోత్తరాలు జరుగుతుందంటూ స్పీకర్ ప్రకటించారు. కానీ ముందుగా తాము ప్రతిపాదించిన సమస్యలపై చర్చ జరగాలంటూ విపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. అన్ని అంశాలపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నమని స్పీకర్ ఓం బిర్లా విపక్షాలకు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రశ్నోత్తరాలకు సహకరించాలంటూ విపక్షాలకు ఆయన స్పష్టం చేశారు. కానీ విపక్ష సభ్యులు మాత్రం ముందుగా తాము ప్రతిపాదించిన అంశాలపై చర్చ జరగాలని డిమాండ్ చేశారు. దీంతో విపక్ష ఎంపీల తీరుతో స్పీకర్ ఓం బిర్లా తీవ్ర అసహనం చెందారు. ఈ సభను మధ్యాహ్నం 12.00 గంటకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమయంలో సైతం విపక్ష ఎంపీ తీరు అదే విధంగా ఉండడంతో.. తిరిగి సభను మధ్యాహ్నం 2.00 గంటలకు మరోసారి స్పీకర్ వాయిదా వేశారు.

# రోజూ బ్రెడ్ ఆమ్లెట్ తింటే ఏమవుతుంది..

## ఈ విషయాలు పక్కా తెలుసుకోండి.. లైట్ తీసుకుంటే..

బ్రెడ్ ఆమ్లెట్ ఆరోగ్యకరమైనదని పోషకాహార నిపుణురాలు డాక్టర్ రోహిణి పాటిల్ తెలిపారు. అయితే అందులో వాడే బ్రెడ్ రకం, నూనె పరిమాణం చాలా ముఖ్యం. గుడ్డు అనేది ప్రోటీన్, విటమిన్లతో నిండిన ఆరోగ్యకరమైన ఆహారం. ఇది కండరాలు పెరగడానికి, మెదడుకు బాగా పనిచేయడానికి సహాయపడుతుంది. బ్రెడ్ రకమే కీలకం: బ్రెడ్ ఆమ్లెట్ ఎంత ఆరోగ్యకరం అనేది మీరు ఎంచుకునే బ్రెడ్‌పై ఆధారపడి ఉంటుంది. తెల్ల రొట్టె: ఇందులో ఫైబర్ ఉండదు.

ఇది త్వరగా జీర్ణమై, రక్తంలో చక్కెరను పెంచుతుంది. త్వరగా ఆకలి వేస్తుంది. హెూల్ వీట్ బ్రెడ్ (గోధుమ బ్రెడ్): ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. జీర్ణక్రియ నెమ్మదిగా జరుగుతుంది. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంటుంది. అందుకే ఇది ఉత్తమం. బరువు నియంత్రణ: గుడ్లలో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది కాబట్టి త్వరగా కడుపు నిండిన అనుభూతిని ఇచ్చి, బరువు తగ్గడానికి సహాయపడతాయి.

హెూల్ వీట్ బ్రెడ్ తో పాటు తక్కువ నూనె ఉపయోగిస్తే బరువు నియంత్రణలో ఉంటుంది. బరువు పెరుగుదల ప్రమాదం: తెల్ల రొట్టెతో పాటు ఎక్కువ నూనె లేదా వెన్న ఉపయోగించడం వల్ల కేలరీలు పెరిగి, బరువు పెరిగే అవకాశం



ఉంటుంది. ఆమ్లెట్‌లో ఎక్కువ కూరగాయలను కలపడం, తృణధాన్యాల బ్రెడ్‌ను ఎంచుకోవడం ద్వారా పోషక విలువలను పెంచవచ్చు. అలాగే అధిక నూనె లేదా వెన్న వాడకూడదని నిపుణులు సలహా ఇస్తున్నారు. వీధి పక్కన లేదా క్యాంటీన్లలో కొనుగోలు చేసిన ఆమ్లెట్‌లను నివారించాలని డాక్టర్ పాటిల్ హెచ్చరిస్తున్నారు. షుగర్ లేదా గుండె జబ్బులు ఉన్నవారు మితంగా తీసుకోవడంపై వైద్యుల సలహా తీసుకోవడం తప్పనిసరి.

# కొత్త సమస్యలొస్తాయ్..

## ఇలాంటి వారు పొరపాటున కూడా వేడి నీళ్లు తాగకూడదు..

పస్తుత కాలంలో ఆరోగ్యంపై చాలా మంది అవగాహన పెంచుకుంటున్నారు. పలు అనారోగ్య సమస్యలు ఉన్నప్పుడు ఎలాంటి చర్యలు తీసుకోవాలి..? ఏ విధంగా తినాలి..? తాగాలి..?

అనే వాటిపై స్పృహను కలిగి ఉంటున్నారు.. ముఖ్యంగా మన ఆరోగ్యం క్షీణించినప్పుడు, ఇంకా శీతాకాలంలో మనం తరచుగా వేడి నీటిని తాగుతాము. సాధారణంగా, బరువు తగ్గడానికి ప్రయత్నించేవారు ప్రతిరోజూ వేడి నీటినీ లేదా గోరు వెచ్చని నీటిని తాగుతారు. వేడి నీటిని తాగడం వల్ల పలు సమస్యల నుంచి బయటపడొచ్చు.. ముఖ్యంగా బరువు తగ్గడంతోపాటు.. జీర్ణక్రియ మెరుగుపడుతుంది.. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది.. మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఇది శరీరాన్ని డిటాక్సిఫై చేసి.. ఒత్తిడిని తగ్గిస్తుంది.. ఇంకా జలుబు నుంచి కూడా ఉపశమనం కలుగుతుంది. అయితే.. వేడినీరు తాగడం వల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలు లభించవచ్చు.. కానీ కొంతమంది దీనిని నివారించాలంటున్నారు ఆరోగ్య నిపుణులు.. ఎందుకంటే ఇది వ్యతిరేక ప్రభావాన్ని చూపుతుందంటున్నారు.

జలుబు -దగ్గుతో బాధపడుతున్న వారు వేడి నీటిని తాగకూడదు. వేడి నీటిని తాగడం వల్ల వారి గొంతు వాపు - చికాకు పెరుగుతుంది. వేడి నీరు వారి పరిస్థితిని మరింత దిగజారుస్తుంది. వారు గోరువెచ్చనీ నీటిని త్రాగాలి.. ఇది వారి గొంతు ఎండిపోకుండా సహాయపడుతుంది. చిన్నపిల్లల జీర్ణవ్యవస్థ సున్నితంగా ఉంటుంది.. కాబట్టి వారు పెద్దల మాదిరిగా వేడి నీటిని తాగకూడదు. వేడి నీళ్లు తాగడం వల్ల వారి కడుపుకు హాని కలుగుతుంది. ఇప్పటికే కడుపు సమస్యలున్న వారు



సాధారణ నీళ్లు తాగాలి.. లేకుంటే, ఇంకా అనేక కడుపు సమస్యలను ఎదుర్కొవాల్సి ఉంటుంది. కాలేయ వ్యాధితో బాధపడేవారు వేడి నీటిని నివారించాలి. ఎందుకంటే ఇది వారి కాలేయంపై అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది. కాలేయం చాలా సున్నితమైన అవయవం.. వేడి నీరు తాగడం వల్ల.. శరీరంలోని వివిధ విధులను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. సున్నితమైన చర్మం ఉన్నవారికి వేడి నీరు మంచిది కాదు. సాధారణ నీటిని మాత్రమే త్రాగాలి. చాలా వేడిగా ఉన్న నీరు తాగడం వల్ల అన్నవాహికలోని కణజాలం దెబ్బతినవచ్చు. ఇది నోరు %-% నాలుకపై కాలిన గాయాలను కూడా కలిగిస్తుంది. అత్యంత వేడి నీరు రుచి మొగ్గలు కూడా దెబ్బతింటాయి.. అందుకే.. అధిక వేడి నీరు తాగే ముందు దాని ఉష్ణోగ్రతను తనిఖీ చేయడం చాలా ముఖ్యమని.. గోరు వెచ్చని నీరు సరైన ఎంపిక అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

# ఇవి నీటిలో కలిపి స్నానం చేసారంటే.. మీ ఇంట్లో అదృష్టం

ప్రతి రోజూ స్నానం చేయడం అనేది సర్వ సాధారణం. స్నానం చేయడం వల్ల శరీరం శుభ్ర పడటమే కాకుండా.. ఆరోగ్యం కూడా పెరుగు తుంది. కానీ మీరు స్నానం చేసే నీటిలో కొన్నిం టిని కలిపి స్నానం చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు అదృష్టాన్ని కూడా పెంచుకోవచ్చని వాస్తు శాస్త్రం చెబుతుంది. మరి నీటిలో ఏం కలిపితే ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో ఇప్పుడు తెలుసుకుందాం.

గులాబీ రేకులు వేసి స్నానం చేయడం వల్ల మీ జీవితంలో శాంతి అనేది పెరుగుతుంది. చర్మ సౌందర్యం కూడా మెరుగు పడుతుంది. యవ్వ నంగా కనిపిస్తారు. వైవాహిక జీవితంలో సఖ్యత నెలకుంటుంది. అదే విధంగా తేనె కలిపి స్నానం



చేస్తే ఆర్థిక సంక్షోభాల నుంచి బయట పడతారు.

నీటిలో పసుపు కలిపి స్నానం చేయడం వల్ల చాలా రకాల ప్రయోజనాలు ఉన్నాయి. చర్మ సమస్యలతో పాటు నెగిటివ్ ఎనర్జీ దూరమ వుతుంది. మీలో లీడర్ షిప్ క్వాలిటీస్ పెరుగు తాయి. ఆర్థికపరమైన ఇబ్బందులు అనేవి దూరమవుతాయి. అదృష్టం పెరుగుతుంది. మీరు స్నానం చేసే నీటిలో లావెండర్ ఆయిల్ వేసి స్నానం చేస్తే మానసిక ప్రశాంతత పెరిగి.. నెగిటివ్ ఆలోచనలు తగ్గిపోతాయి. స్నానం చేసే నీటిలో చిటికెడు ఉప్పు వేసి చేయడం వల్ల గ్రహ దోషాలు తొలగుతాయి. అదృష్టం అనేది పెరుగుతుంది. మీరు స్నానం చేసే నీటిలో తులసి ఆకులను వేసి స్నానం చేయడం వల్ల ఒత్తిడి, ఆందోళన అనేవి దూరమై మానసిక ప్రశాంతత పెరుగుతుంది. దురద వంటి చర్మ సమస్యలు కూడా దూరమవుతాయి. శరీరంలో నెగిటివ్ ఎనర్జీ దూరమై పాజిటివ్ ఎనర్జీ పెరుగుతుంది.

# సంపూర్ణ ఆరోగ్యం కోసం శీతాకాలపు సూపర్ ఫుడ్స్..

శీతాకాలంలో మన శరీరంలో రోగ నిరోధక శక్తి తగ్గుతుంది. దీని కారణంగా మనం తరచూ జలుబు, దగ్గు, జ్వరం, ఫ్లూ, గొంతు నొప్పి వంటి వ్యాధులు భారీన పడుతుంటాం. కాబట్టి ఈసీజన్‌లో మనం రోగనిరోధక శక్తిని పెంచుకొని వ్యాధులను ఎదుర్కొవడం ఎంతో ముఖ్యం. ఇందుకోసం మనం మంచి ఆహా రన్ని తీసుకోవాల్సి ఉంటుంది. కాబట్టి శీతా కాంలో మనకు ప్రయోజకరంగా ఉండే సూపర్ ఫుడ్స్ ఏవో ఇప్పుడు తెలుసుకుం దాం.

శీతాకాలంతో మన టైట్‌లో ఉండాల్సిన సూపర్ ఫుడ్స్ ఇవే

ఆమ్లా: చలికాలంలో మన డైట్‌లో ఉండాల్సిన సూపర్ ఫుడ్‌లో అమ్లా(ఉసిరి) ఇది మొదటి వరుసలో ఉంది. ఎందుకంటే ఉసరిలో విట మిన్ సి, యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉంటాయి. ఇవి మన శరీరంలో రోగనిరోధక శక్తి పెంచడానికి ఎంతగానో తోడ్పడుతాయి. అలాగే పేగు ఆరోగ్యానికి సహాయపడుతా యి. దాంతోపాటు సీజనల్ వ్యాధుల నుంచి మనను పూర్తిగా రక్షిస్తాయి. కాబట్టి శీతాకా లంలో మనం ఆరోగ్యంగా ఉండేందుకు మన డైట్‌లో ఉసిరి తప్పనిసరిగా ఉండాలని వైద్యులు చెబుతున్నారు.



సజ్జలు: ఇక మనం చలి కాలంలో తినే ఫుడ్స్‌లో ఉండాల్సినవి సజ్జలు. వీటిలో ఇనుము, మెగ్నీషియం, బి విటమిన్లు పుష్కలంగా ఉం టాయి. ఇవి మన జీర్ణక్రియను మెరుగుపరు స్తుంది, గుండె ఆరోగ్యానికి సహాయపడుతుం ది. అలాగే శీతాకాలంలో ఇది మన శరీరాన్ని వెచ్చగా ఉంచేందుకు సహాయపడుతుంది. శీతాకాలపు భోజనాలకు ఇది చాలా అనుకూలంగా ఉంటుంది.

నెయ్యి: ఈ ఆయుర్వేద సూపర్‌ఫుడ్ పలువబడే నెయ్యి కూడా మనకు ఎంతో ఆరోగ్యాన్ని ఇస్తుంది. ఇది జీవక్రియను పెంచుతుంది, అలాగే పోషకాల శోషణను పెంచుతుంది. రోజుకు కొద్ది మొత్తంలో నెయ్యిని తీసుకో వడం వల్ల ఇది శరీరాన్ని లోపలి నుంచి వెచ్చగా ఉంచుతుంది. అలాగే పేగు ఆరోగ్యానికి తోడ్పడుతుంది.

చిలగడదుంపలు: ఇవి కూడా శీతాకాలంలో ఆరోగ్యానికి ఎంతగానో ప్రయోజనకరంగా ఉంటాయి. వీటిలో బీటా కెరోటిన్, ఫైబర్, సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇవి మన శరీరానికి స్థిరమైన శక్తిని అందిస్తాయి. అలాగే జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. చలి రోజులలో మన శరీరాన్ని వెచ్చగా ఉంచడంతో ఇవి సహాయపడుతాయి.

నువ్వులు: ఇవి శీతాకాలంలో శక్తి కేంద్రంగా పరిగణించబడుతున్నాయి, వీటిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, కాల్షియం, ఇను ము సమృద్ధిగా ఉంటాయి. ఇది ఎముకల ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది, చర్మ ఆర్ద్రీ కర ణను మెరుగుపరుస్తుంది. అలాగే శరీరాన్ని వెచ్చగా ఉంచేందుకు సహాయపడుతుంది.

బెల్లం: ఇది ఖనిజాలతో నిండిన సహజ స్వీటెనర్, ఇది మన శరీరంలోని విషపదార్థాలను తొలగించేందుకుసహాయపడుతుంది. అలాగే రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచు తుంది. ఇందులో ఐరన్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరాన్ని వెచ్చగా ఉంచడంలో కూడా సహాయపడుతుంది.

# వీటిని తీసుకున్నారంటే.. మీ హ్యాంగోవర్ అంతా తుస్..

హ్యాంగోవర్ అంటే ఈ పాటికే అర్థం అయి ఉంటుంది. రాత్రిపూట ఫుల్లుగా మందు కొడితే.. ఉదయం లేచే సరికి తల పట్టేసినట్టుగా, తల నొప్పి, వికారం, ఒళ్లు నొప్పులు వస్తాయి. హ్యాంగోవర్ వస్తే ఎలాంటి పనులు కూడా చేయలేం. దేని మీద కూడా దృష్టి పెట్టలేం. మరి హ్యాంగోవర్‌ను తగ్గించుకోవాలంటే.. ఇప్పుడు చెప్పే రెమిడీలు చక్కగా పని చేస్తాయి. హ్యాంగోవర్‌ను తగ్గించడంలో టమాటా జ్యూస్ ఎంతో చక్కగా పని చేస్తుంది. ఈ జ్యూస్‌లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇది శరీర వాపు, కండరాల నొప్పులు, తలనొప్పి తగ్గుతాయి. వికారం, వాంతులు కూడా తగ్గుతాయి. ఇది ఆరోగ్యానికి కూడా మంచిదే. బచ్చలి కూర, నీళ్లు వేసి స్మూతీలా చేసుకోవాలి.



ఇది తాగినా హ్యాంగోవర్ త్వరగా తగ్గుతుంది. శరీరానికి బలాన్ని కూడా ఇస్తుంది. హ్యాంగోవర్ నుంచి త్వరగా బయట పడాలంటే ఈ స్మూతీ ఎంతో చక్కగా పని చేస్తుంది. అల్లం టీ తాగినా మంచి రిలాక్స్ లభిస్తుంది. కొబ్బరి నీళ్లతో కూడా హ్యాంగోవర్‌ను తగ్గించుకోవచ్చు. ఇందు లో పొటాషియం, మెగ్నీషియం, ఎలక్ట్రోలైట్లు లభిస్తాయి. ఉదయం లేవగానే ఈ నీటిని తాగితే హ్యాంగోవర్ నుంచి బయట పడొచ్చు. బాడీ కూడా హైడ్రేట్‌గా ఉంటుంది. దోసకాయ నీళ్లు తాగడం వల్ల కూడా హ్యాంగోవర్ నుంచి రిలీఫ్ పొందవచ్చు. దోసకాయను నీటిలో వేసి ఓ గంట తర్వాత ఆ నీటిని తాగాలి. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, ఎలక్ట్రోలైట్లు మెండుగా ఉంటాయి. ఇందులో నిమ్మకాయ కూడా పిండుకుని తాగవచ్చు.

# 4 గంటలు చాలు..




## చలికాలంలో అదిరిపోయే వ్యాపారం.. తక్కువ పెట్టుబడితో ఊహించని లాభాలు..


చలికాలం అంటే చలి మాత్రమే కాదు, సంపాదనకు అనేక అద్భుతమైన అవకాశాలను తెచ్చే సీజన్ కూడా. తక్కువ పెట్టుబడితో రోజువారీ అద్భుతమైన ఆదాయానికి హామీ ఇచ్చే ఒక అద్భుతమైన బిజినెస్ ఆప్షన్స్ ఉన్నాయి. మీ ఉద్యోగంతో పాటు అదనపు ఆదాయం కోసం చూస్తున్నా లేదా ఇంటి నుంచే చిన్న వ్యాపారం చేయాలనుకునేవారికి సూప్ అమ్మడం ఒక చాలా మంచి మార్గం. చలికాలంలో ప్రజలు వేడి వేడి సూప్ తాగడానికి ఇష్టపడతారు. ఈ డిమాండ్‌ను అందిపుచ్చుకుంటే గణనీయమైన ఆదాయం పొందవచ్చు.

సూప్ వ్యాపారం ఎందుకు బెస్ట్?

చలికాలంలో చలి నుంచి ఉపశమనం పొందడానికి రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి ప్రజలు తేలికైన, ఆరోగ్యకరమైన ఆహారం కోసం చూస్తారు. అటువంటి వారి మొదటి ఎంపిక ఫ్రెష్‌గా తయారుచేసిన సూప్. ప్యాక్ చేసిన సూప్‌లలో ఈ తాజాదనం ఉండదు కాబట్టి, ఈ వ్యాపారం బాగా వృద్ధి చెందుతుంది. అందుకే ఈ సీజన్‌లో ఈ వ్యాపారం తక్కువ రిస్క్‌తో వృద్ధి చెందుతుంది.

తక్కువ పెట్టుబడితో..

సూప్ వ్యాపారాన్ని ప్రారంభించడానికి పెద్దగా ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదు. గ్యాస్ స్టవ్, కొన్ని పాత్రలు, తాజా కూరగాయలు, మసాలా దినుసులు వంటి ప్రాథమిక వస్తువులతో ఈ వ్యాపారాన్ని మొదలుపెట్టవచ్చు. మీరు ఇంటి నుంచే తయారుచేసే డెలివరీ చేయాలనుకున్నా



లేదా చిన్న కార్నర్‌ను ఏర్పాటు చేయాలనుకున్నా, రెండు మార్గాల్లోనూ మంచి ఆదాయం పొందవచ్చు. ప్రతి సాయంత్రం 3-4 గంటలు మాత్రమే కేటాయించగలిగితే, ఈ వ్యాపారాన్ని మీ ప్రస్తుత ఉద్యోగానికి అదనపు ఆదాయ వనరుగా చేసుకోవడం చాలా ఈజీ.

సరైన స్థానంతో భారీ లాభాలు

మీరు దుకాణం తెరవాలనుకుంటే, స్థానం కీలకం. మార్కెట్ ప్రాంతాలు, కార్యాలయాల దగ్గర, పాఠశాలలు, కళాశాలలు లేదా బస్ స్టాండ్‌లు, రైల్వే స్టేషన్‌ల సమీపంలో వంటి జనాలు ఎక్కువగా ఉండే ప్రదేశాన్ని ఎంచుకుంటే ఆదాయం పెరుగుతుంది. ఈ ప్రదేశాలలో ప్రజలు త్వరగా అయ్యే చిరుతిండి కోసం చూస్తుంటారు. వేడి సూప్ వాకి మంచి ఆప్షన్.

రుచి, నాణ్యతే బలం

ఈ వ్యాపారంలో విజయానికి ముఖ్య కారణాలు రుచి, తాజాదనం. మీ సూప్ ఎంత రుచిగా ఉంటే, కస్టమర్‌లు అంత తొందరగా మీకు రెగ్యులర్ అవుతారు. టమాటో, స్వీట్ కార్న్, వెజిటబుల్ వంటి వివిధ రుచులను అందించడం ద్వారా కస్టమర్లను ఆకర్షించవచ్చు.

మీరు నాణ్యతను స్థిరంగా కొనసాగిస్తే, మీ చిన్న సూప్ కార్నర్ త్వరగా పెద్ద బ్రాండ్‌గా మారే అవకాశం ఉంటుంది. లాభాలు ఎంత?

సూప్ వ్యాపారంలో లాభాలు (మార్జిన్) చాలా ఎక్కువ.

ఖర్చు: ఒక గిన్నె సూప్ తయారు చేయడానికి సుమారు రూ.10 నుంచి రూ.15 మాత్రమే ఖర్చవుతుంది. అమ్మకం: దీనిని సులభంగా రూ.40 నుంచి రూ.50 వరకు అమ్మవచ్చు. ఆదాయం: మీరు నెలకు 2,000 గిన్నెలు అమ్మినా రూ.80,000 నుండి రూ.1 లక్ష వరకు ఆదాయం పొందవచ్చు. కాబట్టి తక్కువ పెట్టుబడితో ఎక్కువ సంపాదించాలనుకునేవారికి చలికాలంలో సూప్ వ్యాపారం ఒక మంచి అవకాశం.

# ఆల్‌టైమ్ రికార్డ్ బ్రేక్ చేయనున్న బంగారం ధరలు.. మరీ ఇంతలా..

బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. ధరలకుఎక్కడా బ్రేక్అనేది పడటం లేదు. రోజూ ఎంతకొంత పెరుగుతూనే సరికొత్త రికార్డులు నమోదు చేస్తున్నాయి.

అంతర్జాతీయంగా నెలకొన్న ఆర్థిక పరిణామాలతో రేట్లు పెరుగుతూ గోల్డ్ ప్రియులను షాక్‌కు గురి చేస్తున్నాయి. బంగారంతో పాటు వెండి ధరలు కూడా అదే స్థాయిలో కొనసాగుతున్నాయి. ప్రస్తుతం దాదాపు తులం బంగారం లక్షన్న రకు చేరుకోగా.. సామాన్య, మధ్యతరగతి జనం షాపుల వద్దకు వెళ్లాలంటేనే భయ పడుతున్నారు. దీంతో పెళ్లిళ్ల సీజన్ల సమ యంలో కూడా బంగారం షాపులు వెల వెలపోయి దర్శనమిస్తున్నాయి. కస్టమర్లు రాకపోవడంతో బంగారం షాపులకు కూడా డిమాండ్ ఉండటం లేదనే చెప్పు కోవాలి. ఈక్రమంలో బంగారం ధరలపై మరో షాకింగ్ న్యూస్ వచ్చింది. మరి కొన్ని వారాల్లో బంగారం ధరలు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆరు నుంచి ఏడు వారాల తర్వాత బంగారం



ధరలు మరింత చేయనున్నాయని బిజి నెస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. గత వారం బంగారం ధరలు 3 శాతం పెరి గాయి. ఈ వారం సరికొత్త రికార్డును సృష్టించే అవకాశముందని చెబుతు న్నారు. పది గ్రాములకు రూ.5 వేల వరకు పెరగొచ్చనే అభిప్రాయాలు వెలు వడుతున్నాయి. ఇండియాలో పెళ్లిళ్ల సీజ న్‌తోపాటు US సెంట్రల్ బ్యాంక్ త్వరలో వడ్డీ రేటును తగ్గించే అవకాశముంది. ఇక రష్యా, నాటో, ఉక్రెయిన్ మధ్య వివాదం ముదురుతోంది. ఈ కారణాలు బంగారం ధరల పెరుగుదలకు దారితీ యవచ్చనే వినిపిస్తున్నాయి. ఈ సంవత్స రంలో బంగారం ధరలు 60 శాతం పెరిగాయి. అక్టోబర్ 17న దేశ ఫ్యూచర్స్ మార్కెట్లో బంగారం ఆల్‌టైమ్ గరిష్ట స్థా యికి చేరుకుంది. ఈ వారంలో మరింత గరిష్ట స్థాయికి చేరుకునే ఛాన్స్ ఉందని బిజినెస్ వర్గాలు అంచనా కడుతున్నాయి. ఒకవేళ ఇదే జరిగితే బంగారం ప్రియులకు షాక్‌గా చెప్పుకోవచ్చు.

నేడు స్థిరంగా బంగారం ధరలు

నేడు బంగారం ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,29,810 వద్ద కొనసాగుతుం డగా.. 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,18,990 వద్ద ఉంది.

# వెల్లివిరిసిన గ్రామ స్వరాజ్యం.. దేశానికే ఆదర్శం గంగదేవి పల్లి

స్వాతంత్రం వచ్చిన నాటినుండి భారతదేశంలో నూటికి 70మంది జనాభా కంటే ఎక్కువ జనాభా గ్రామా ల్లోని నివసిస్తున్నారు. అసలు భారతదేశమే గ్రామాల్లో నివసిస్తుందని గ్రామీణ ప్రజలు పేదరికం నిరుద్యోగం దారిద్ర్యంతో బాధపడుతున్నారని చెప్పవచ్చు. దేశాభివృద్ధి గ్రామ అభివృద్ధిపై గ్రామీణ అభివృద్ధి ప్రజల ఆర్థిక అభివృద్ధి పైన ఆధారపడి ఉంటుంది. ఆర్థిక అభివృద్ధిలో ఉపాధి కల్పనకు ప్రముఖ స్థానం ఉంది. గ్రామాల్లో అధిక శాతం రైతు కూలీలు సాంప్రదాయ వృత్తుల వారు వీరికి ఏడాది పొడుగునా పని కల్పించి ఆదాయాన్ని వృద్ధి చేసుకునే అవకాశాలు కల్పించడానికి వారికి దారిద్ర నిర్మూలన పథకాల కింద ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టింది. గ్రామీణుల సర్వతో ముఖాభివృద్ధి కోసం ప్రవేశపెట్టి అమలు చేసిన చేస్తున్న ఈ కార్యక్రమాలను గ్రామీణ అభివృద్ధి పథకాలుగా చెప్పవచ్చు. భారతదే శంలో నివసిస్తున్న 70% జనాభా ఆదాయ స్థాయి చాలా తక్కువగా ఉండి సామాన్య వ్యక్తికి కావలసిన భౌతిక సదుపాయాలు లేక జీవన ప్రమాణ స్థాయి చాలా తక్కువగా ఉంది. అంటే గ్రామీణ ప్రాంతాలలో పేదరికం, నిరుద్యోగం, వంటి సమస్యల తీవ్రత దృష్ట్యా గ్రామీణ అభివృద్ధి కోసం పేదరిక నిర్మూలన కోసం వికేంద్రీకరణ పద్ధతులు అనేక కార్యక్రమాలు పథకాలు అమలు చేయబడుతున్నాయి. గ్రామీణ అభివృద్ధికి పథకాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా పరిషత్ బ్లాక్ స్థాయి మరియు గ్రామ ప్రాంతాలలోని ప్రభుత్వ యంత్రాంగం అమలు చేస్తుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా గ్రామాలలో పేదరిక నిర్మూలన పథకాలను అమలు చేయడం జిల్లా యంత్రాంగం బాధ్యత .నిరుపేద అట్టడుగు బలహీన వర్గాల అభివృద్ధికై ఉపాధి అవకాశాలు కల్పించడానికి అవసరమైన అవస్థాపన సౌకర్యాలను కల్పించడం ఇందులో భాగిమే. కేంద్రస్థాయిలో గ్రామీణ అభివృద్ధికి విధానాల రూపకల్పన సంపూర్ణ పర్యవేక్షణ పథకాల ఫలితాల సమీక్ష చేయడానికి అవసరమైన కేంద్ర ప్రభుత్వ నిధులను గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ విడుదల చేయిస్తుంది.

పల్లె ప్రాంత అభివృద్ధి పథకాలు: పన్నదం, జీవన్ అమృత యోజన, మధ్యన భోజన ప్రణాళిక, జనతా ఆవాస్ యోజన, సంపూర్ణ పారిశుద్ధ్య కార్యక్రమం, శాంతిప్రియ గ్రామాలకు ప్రత్యేక సహాయ పథకం, గ్రామీణ ప్రాంతాలలో తక్కువ రేటుకు ఇళ్ల స్థలాల కేటాయింపు పథకం, సమీకృత నిర్యోజన దీన దయాల్ ఉపాధ్యాయ ఆదర్శ గ్రామ యోజన, గ్రామీణ ప్రాంతాల్లోని పట్టణ సౌకర్యాల కల్పనా ప్రణాళిక తదితర పథకాలు.

ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం: గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆస్తులను సమకూర్చి వాటి ద్వారా ఇతర రంగాలలో స్వయం ఉపాధి ఏర్పరచుకునేటట్లు వారిని ప్రోత్సహించడానికి ఇంతకుముందు అమలు చేసిన కార్యక్రమాలు అన్నింటిని సంఘటిత పరిచి 1978బి 1979లో సమగ్ర గ్రామీణ అభివృద్ధికి ఈ పథకాన్ని ప్రారంభించారు. స్థానిక సాంకేతిక పద్ధతులను ఉపయోగించి గ్రామాలలో దొరికే స్థానిక వనరులను ఉపయోగించి గరిష్టం చేసి గ్రామీణుల ఆదాయం పెంచి వారి అభివృద్ధికి పాటుపడడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం. గ్రామీణ అభివృద్ధి వ్యవసాయ ఉత్పత్తి గుర్తించిన వర్గాల వారికి ప్రయోజనం చేకూర్చడం గ్రామీణులకు పూర్తి ఉద్యోగిత కల్పించడం ఈ పథకం యొక్క లక్ష్యాలు. అంటే పేదలను దారిద్ర రేఖకు కిందికి తీసుకురావడం వ్యవసాయ రంగంలోనూ పశుసంవర్ధక రంగంలోనూ ఉత్పాదతను పెంచడం ఉపాధి కల్పించడం ఈ పథకం యొక్క అభిమతం. భూమి లేని వ్యవసాయ కూలీలను చిన్న సన్నకారు రైతులకు గ్రామీణ పనివారికి కుటుంబాలకు ఈ పథకం నిర్దేశించారు. అంతేకాకుండా ప్రాథమిక వర్గానికి చెందిన వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలు చేనేత మొదలైన ద్వితీయ రంగానికి చెందిన వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలు లేదా వ్యాపారం సేవలు తదితర తృతీయ రంగా కార్యక్రమాలు మొదలైన స్వయం ఉపాధికి సంబంధించిన ఈ అంశాలను ఆర్థిక సహాయం అందించడం ఈ పథకం యొక్క ముఖ్య లక్ష్యం. సాంప్రదాయక వృత్తి పనులకు



ఆదరణ క్షీణిస్తున్నందువల్ల వీలైనంతవరకు 33% లబ్ధిదారులను ద్వితీయ రంగ కార్యక్రమాలలోకి ఆకర్షించాలని ఏడవ ప్రణాళిక కాలంలో నిర్వహించారు. ఐఆర్డీపీ ప్రవేశపెట్టిన వివిధ కార్యక్రమాలను జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ గ్రామ స్థాయిలో సమితి సిబ్బంది అమలు చేస్తారు. ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన సమన్వయ సంఘం పథకం అమలు జరుగుతున్న తీరును పర్యవేక్షిస్తుంది. నిరుపేదలకు ఈ పథకం వల్ల లబ్ధి చేకూరాలని ఉద్దేశంతో ఈ పథకాల కింద లభించే సహాయాన్ని లబ్ధిదారుల్లో 50% షెడ్యూల్ కులాలు తెగలవారు 40% మహిళలకు మూడు శాతం వికలాంగులకు కేటాయించారు. గ్రామ సర్పంచ్ అధికారుల సహాయంతో కుటుంబాలను ఎంపిక చేసి వారికి సహాయం అందిస్తారు. జాతీయ బ్యాంకులు ఇచ్చే రుణాలతో మూడింట ఒక వంతు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీగా ఇచ్చి ఆయా కుటుంబాలను ఆదుకుంటుంది. పంప్ సెట్లు పాడి ఆవులు గొర్రెలు కొనుగోలు చేయవచ్చు. ఇతర గ్రామీణ వ్యక్తులకు కూడా సహాయం అందించారు. కుటీర పరిశ్రమలు నెలకొల్పడానికి వీలుగా అనేక సదుపాయాలు తీసుకువచ్చారు.

గ్రామీణ పల్లెలకు పట్టుగొమ్మ గంగదేవి పల్లి: గంగదేవి పల్లి తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గీసుకొండ మండలంలోని ఒక రెవెన్యూ యేతర గ్రామం. ఈ గ్రామం ఒకప్పుడు మచ్చాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉండేవి. 1994 సెప్టెంబర్ లో మచ్చాపూర్ నుంచి విడదీసి దీనిని ఒక ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పరిచారు. ఆనాటి నుండి గ్రామస్తులంతా సంఘటితమై గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేయడం ఆరంభించారు. దాని ఫలితమే 2007లో ఈ గ్రామం నిర్మల్ జాతీయ పురస్కారం అవార్డు పొందింది. 1995 మరియు 2001లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచే కాక వార్డు సభ్యులందరూ మహిళలు కావడం గమనార్హం. ఇటీవల కాలంలో అక్కడ విషయాలను జరిగిన అభివృద్ధిని తెలుసుకొని భారత దేశంలోని వివిధ స్వచ్ఛంద సంస్థలు, పాలకులు, అభివృద్ధి సంఘాలు, ఈ ఆదర్శ గ్రామాన్ని సందర్శించి పర్యటించడంతో జాతీయస్థాయిలోను ఈ గ్రామం ప్రముఖంగా వార్తల్లోకి ఎక్కింది. గంగదేవి పల్లి 2007లో దేశంలోని ఉత్తమ పంచాయతీగా ఎంపికైంది. లోక్ సభ మాజీ సెక్రటరీ జనరల్ సుభాష్ కశ్యప్ నేతృత్వంలోని న్యాయ నిర్ణేత బృందం ఎంపిక చేసింది. గ్రామీణ భారత అధ్యయనం పరిశోధన అకాడమీ ఈ అవార్డును అందించింది . గంగదేవి పల్లి అప్పటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం చేతుల మీదుగా నిర్మల్ గ్రామ పురస్కారాన్ని అందుకుంది. వరంగల్ జిల్లాలో నాలుగు సార్లు ఉత్తమ పంచాయతీగా ఎంపికయింది. గ్రామంలోని కుటుంబాలన్నీ చిన్న

మొత్తపు పొదుపులో చేరినందుకు 1999లో కలెక్టర్ ప్రత్యేక అవార్డును అందించారు. కెనడా బంగ్లాదేశ్ నుంచి స్వచ్ఛంద సంస్థలు వచ్చి గంగదేవి పల్లి గ్రామ స్వరాజ్యాన్ని అధ్యయనం చేశాయి. తమిళనాడు, పాండిచ్చేరి, రాజస్థాన్, బృందాలు తదితర రాష్ట్రాల నుంచొని అనేకమంది వచ్చి ఈ గంగ దేవి పల్లి నీ సందర్శించారు. వీటన్నిటికీ ముఖ్య కారణం గంగదేవి పల్లె గ్రామస్తులు స్వయం కృషితో సాధించిన ప్రగతి విజయాలు. గ్రామంలో 100% అక్షరాస్యత, 100% మద్య నిషేధం, ఇంటింటికి 100% పారిశుధ్య సదుపాయంలో గ్రామంలో 100% కుటుంబాలలో కుటుంబ నియంత్రణ మొదలైన కార్యక్రమాలు గ్రామం సాధించిన ప్రగతికి సూచికలు. స్వయంకృషి సామూహిక ప్రయత్నం ద్వారా సమస్యలను అధిగమించవచ్చునని గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుకోవచ్చని ఈ గ్రామస్తులు నిరూపించారు. ఊరిలో ప్రవేశించగానే ఇరువైపులా కనిపించే బోర్డులు వారి క్రమశిక్షణకు కట్టుబాటుకు నిదర్శనాలు. మద్య నిషేధం పకడ్బందీగా అమలు, రూపాయకే ఫ్లోరైడ్ రహిత నీరు, గంగదేవి పల్లి సాధించిన ఘనతకు గీటురాయి. గంగదేవి పల్లి అభివృద్ధి వెనుక 14 ఏళ్ల కృషి 13 అభివృద్ధి కమిటీల శ్రమ ఉంది. ప్రతి విషయంలోనూ పారదర్శకత పాలనలో ప్రతి ఒక్కరికి బాధ్యత వంటి విషయాలు గంగదేవి పల్లినీ ఆదర్శ గ్రామంగా నిలిపాయి. గంగదేవిపల్లి మొదట్లో మచ్చాపురం గ్రామ పంచాయతీ శివారు గ్రామంగా ఉండేది. 1994లో ప్రత్యేక పంచాయతీగా గుర్తించారు. అప్పటి నుంచోని ఊళ్లో నాటు సారా ఏరులై పారేది. ఎన్నో జీవితాలు బలయ్యాయి. గ్రామస్తుల్లో ఆలోచన మొదలైంది. నాటు సారా పై సమర శంఖం పూరించారు. ఈ విధంగా గంగదేవిపల్లి గ్రామీణ స్వరాజ్య భారత్ లో ఒక భాగమై ప్రపంచ దేశాలను ఆకర్షించి పల్లెలే భారతదేశానికి పట్టుకొమ్మలు అనే నానుడికి సరైన నిర్వచనం లాగా గంగదేవిపల్లి అభివృద్ధి మిగతా భారతదేశ గ్రామాలకు గీటు రాళ్లు అయ్యాయి.

పందిరి శ్రీనివాసులు.
ఎంఏ ( జాగ్రఫీ) బీఈడీ,
ఎంసీజె (జర్నలిజం), పీజీ
డీసీజే (జర్నలిజం)
ఉస్మానియా యూనివర్సిటీ.



# అల్వాల్ డివిజన్‌లో ఎమ్మెల్యే పాదయాత్ర

## ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం

### సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే



**అల్వాల్, డిసెంబర్ 1( నినాదం):** అల్వాల్ డివిజన్ లో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి , స్థానిక కార్పొరేటర్ శ్రీమతి చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి అల్వాల్ డివిజన్ పరిధిలోని ప్రగతి కిష్టమ్మ ఎన్‌క్లేవ్ ఫేజ్ 1, 2, రంగధామ నగర్, పెంటా రెడ్డి కాలనీ, టెలికాం కాలనీల్లో విస్తృత పాదయాత్ర నిర్వహించారు. అధికారులు, కాలనీవాసులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రజలను ప్రత్యక్షంగా పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పర్యటనలో కాలనీల్లో ఉన్న ప్రధాన సమస్యలను గుర్తించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.పర్యటనలో ప్రగతి కిష్టమ్మ ఎన్‌క్లేవ్ ఫేజ్ 1. 2 లో పార్కును అభివృద్ధి చేసి ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ ఎక్విప్మెంట్స్ ఏర్పాటు చేయాలని పార్కుకు పర్మినెంట్ కాంపౌండ్ వాల్ నిర్మించాలని కాలనీలోవిద్యుత్ సమస్యల పరిష్కారం కోసం అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలి.

విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలను తొలగించాలని.స్ట్రీట్ లైట్లు, విద్యుత్ స్తంభాలు కొత్తగా ఏర్పాటు చేయాలని కాలనీలోసీసీ రోడ్లు నిర్మించాలని.డ్రైనేజీ వ్యవస్థను ఆధునికీకరించాలని బస్సు సదుపాయం కోసం బస్ స్టాప్ షెల్టర్ ఏర్పాటు చేయాలని.కిష్టమ్మ నగర్ ప్రధాన రోడ్డులో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని. రంగధామ నగర్ కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నక్షత్ర కార్ వాష్ సమీపంలో ఆకతాయిలు వేధింపులకు పాల్పడుతున్నట్లు ఎమ్మెల్యేకు తెలుపడంతోఅక్కడ ప్రత్యేక పర్యవేక్షణ, లైటింగ్ ఏర్పాటుకు ఆదేశాలు పోలీసులకు తెలిపారు. విద్యుత్ సమస్యల కోసం అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని.కమ్యూనిటీ హాల్ ను నిర్మించాలని ఎమ్మెల్యేకు కాలనీవాసులు తెలిపారు. పెంటా రెడ్డి కాలనీలో రైల్వే ట్రాక్ సమీపంలో ద్విచక్ర వాహనదారులకు అసౌకర్యంగా ఉన్న ఆర్.యు.బి.ను వినియోగంలోకి తీసుకురావాలని. టెలికాం కాలనీ గ్రీన్ ఫీల్డ్ వద్ద ఖాళీ ప్రదేశంలో చెత్తను కాల్చడం వల్ల వస్తున్న దుర్వాసన సమస్యపై వెంటనే చర్యలు తీసుకోవాలని.చెత్తను కాల్చకుండా జిహెచ్ఎంసి శానిటేషన్ విభాగం చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల అభ్యర్థనలపై ఎల్లప్పుడూ స్పందిస్తూ శాశ్వత పరిష్కారాలు అందించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ వరుణ్ దేవ్, హార్టికల్చర్ యుబిడి మేనేజర్ ప్రవీణ, విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ రాజు, శానిటేషన్ జవాన్ పద్మారావు, బిఆర్ఎస్ నాయకులు తోట నరేందర్ రెడ్డి, డోలి రమేష్, లక్ష్మణ్ యాదవ్, శోభన్ బాబు, శరణగిరి, యాదగిరి, సందీప్, ప్రేమ్, మోసిన్, అరుణ్, రెహమత్, సాజిద్, సురేష్, సురేందర్ రెడ్డి, రాము, లోకేష్, కాలనీవాసులు సందీప్ కుమార్, దివాకర్, ప్రదీప్ రెడ్డి, సోనూ సింగ్, సుధాకర్ రెడ్డి, లక్ష్మయ్య, రాకేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఉమ, కవిత, శిరీష, రమణ రెడ్డి, ప్రమోద్ కుమార్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన బొంతు శ్రీదేవి యాదవ్



**కాప్రా, డిసెంబర్ 1 (నినాదం) :** చర్లపల్లి డివిజన్ నాగార్జున కాలనీ లోని రోడ్ రోడ్డు నంబర్ 1 లో జరుగుతున్న సీసీ రోడ్ రోడ్డు పనులను పరిశీలించిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. రోడ్డును మంజూరు చేయించినందుకు నాగార్జున కాలనీ వాసులు కార్పొరేటర్‌కి ప్రత్యేక అభినందలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఈ బాలకృష్ణ, ఏఈ అభిషేక్, మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా వ్యవసాయం మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి, నాగార్జున నగర్ కాలనీ అధ్యక్షులు యవపురం రవి, ప్రధాన కార్యదర్శి మొగిలి కరుణాకర్ రెడ్డి, కోశాధికారి బొల్లంపల్లి శ్రీకాంత్ రెడ్డి, కమిటీ సభ్యులు సయ్యద్ సాదిక్, మహేందర్ గౌడ్, గోపాల్ యాదవ్, శ్రీశైలం, జహంగీర్ పాషా, కొండల్ రెడ్డి, సలహాదారులు లక్ష్మి కాంతయ్య, రామబ్రహ్మం, రమేష్ యాదవ్, కాలనీ వాసులు తిరుపతి యాదవ్, హన్మంత రెడ్డి, సాయి కుమార్ గౌడ్, వెంకన్న, మధుసూదన్ రెడ్డి, దీప్ కుమార్ రెడ్డి, రాములు పాల్గొన్నారు.

## మేడ్చల్ నియోజకవర్గాన్ని విడదీయొద్దు



**జవహర్‌నగర్, డిసెంబరు 1(నినాదం):** నగర శివారులోని 20 పుర పాలికలు, ఏడు నగరపాలక సంస్థలు జిహెచ్ఎంసిలో విలీనం అవుతుండడంతో సదరు మున్సి పల్ కార్యాలయాలు ఇక జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిగా అవతరించనుంది. మేడ్చల్ నియోజక వర్గం పూర్తిగా అర్బన్‌గా మారిన విషయం తెలిసిందే. మేడ్చల్ పరిధిలోని పీర్జాదిగూడ, పోచారం ,ఘట్కేసర్ బోడుప్పల్, ఎల్బీనగర్ సర్కిల్లోకి.... తూముకుంట నాగారం దమ్మాయిగూడ, జవహర్ నగర్ మున్సిపాలిటీలను సికింద్రాబాద్ జోన్ లోకి మార్చవద్దని.... మేడ్చల్ నియోజకవర్గం లోని మున్సిపల్ కార్పొరేషన్ లను ప్రత్యేక జోన్ గా పరిగణించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వం పునరాలోచించి మేడ్చల్ ను విడదీయ వద్దని, జిల్లా పరిధిలోని జవహర్ నగర్ దమ్మాయిగూడ నాగారం ఘట్కేసర్ పీర్జాదిగూడ, పోచారం బోడుప్పల్ ప్రజలు కోరుతున్నారు.

## ఉద్యమకారులకు ఎమ్మెల్సీ కోదండరాం నివాళులు



**అల్వాల్, డిసెంబర్1 (నినాదం):** 1969 ఉద్యమకారుడు అంతే విలియమ్స్ అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది వారి కుటుంబాన్ని పరామర్శించడానికి తెలంగాణ ఉద్యమ రథసారథి ప్రొఫెసర్ కోదండరాం సార్ వారి నివాసానికి విచ్చేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. మల్లి దశ ఉద్యమకారుడు దేవేందర్ డయాలసిస్ తో మరణించడం జరిగింది వారి నివాసానికి వెళ్లి కుటుంబ వారికి ధైర్యము చెప్పి ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి విలియం కుటుంబాన్ని. దేవేందర్ కుటుంబాన్ని ఆదుకుంటారని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పటోళ్ల సురేందర్ రెడ్డి, మల్కాజిగిరి నియోజకవర్గ తెలంగాణ ఫోరం అధ్యక్షులు పుట్నాల కృష్ణ, ఉద్యమకారుడు మంద శోభన్ బాబు, ఉద్యమకారుడు డోలి సుదీర్, టఫ్ ఛానల్ ఇంచార్జ్ భాస్కర రావు, బాబు, రామయ్య, టాప్ ఛానల్ ఇన్చార్జ్ శ్రీధర్, పాల్గొన్నారు.

## రోడ్డు స్థలాన్ని అక్రమదారుల నుండి కాపాడాలి

**అల్వాల్, డిసెంబర్ 1 (నినాదం):** రోడ్ స్థలాన్ని కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేపడుతున్న విషయాన్ని కాలనీవాసులు అధికారుల దృష్టికి తెచ్చిన అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని పట్టించుకోవడంలేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మచ్చ బొల్లారం డివిజన్ ఎం ఈ ఎస్ కాలనీ సర్వేనెంబర్ 163 ప్లాట్ నెంబర్ 10 లో రోడ్డును కబ్జా చేసి అక్రమ దారులు నిర్మాణము చేపడుతున్నారని. కాలనీ లేఅవుట్ లో రోడ్డు స్థలము ఉండగా దానికి వ్యతిరేకంగా సంబంధిత జిహెచ్ఎంసి అధికారులు ముడుపులు తీసుకుని పర్మిషన్ ఇచ్చారని కాలనీ వాసులు ఆరోపించారు. ప్రజావాణిలో హైడ్రా అధికారులకు హైడ్రా అధికారులు పట్టించుకోవడంలేదని కాలనీ వాసులు ఆరోపించారు. రోడ్ స్థలాన్ని అక్రమ దారుల నుండి కాపాడాలని కాలనీవాసులు ఉన్నత అధికారులకు పత్రికా ముఖంగా కోరుతున్నారు

## జర్నలిస్టుల మహాధర్నాను విజయవంతం చేయండి

- టీయూడబ్ల్యూజే - ఐజేయూ
- కాప్రాలో పోస్టర్ ఆవిష్కరణ



**కాప్రా, డిసెంబర్ 1 (నినాదం) :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ టీయూడబ్ల్యూజే - ఐజేయు ఆధ్వర్యంలో డిసెంబర్ 3న రాష్ట్ర సమాచార శాఖ ఐజేయుకమిషనర్ కార్యాలయం ముందు చేపట్టనున్న జర్నలిస్టుల మహాధర్నాను విజయవంతం చేయాలని టియుడబ్ల్యూజే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి దొంతుల వెంకట్రాంరెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం కాప్రా సర్కిల్ కార్యాలయం గాంధీ విగ్రహం వద్ద డిసెంబర్ 3న తలపెట్టిన మహా ధర్నా కు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు అత్యంత నిరాధారణకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో జర్నలిస్టులకు అమలైన సంక్షేమ పథకాలను సైతం తెలంగాణ రాష్ట్రం వచ్చాక అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో జర్నలిస్టులకు అమలైన హెల్త్ స్కీమును ప్రస్తుత ప్రభుత్వాలు తుంగలో తొక్కయని, టిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితం అయ్యాయని అన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే బాటలో పయనిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా రెండేళ్లు గడిచిన జర్నలిస్టులకు చేసిందేమీ లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు గుర్తింపు కార్డులకు సంబంధించి అక్రిడేషన్ పాలసీ తీసుకురావడంలో , ఆరోగ్య బీమా పథకం, వృత్తి కమిటీల పునరుద్ధరణ, జర్నలిస్టుల భద్రత ఇండ్లు ఇండ్ల స్థలాల మంజూరు, చిన్న మధ్యతరగతి పత్రికలను ఆదుకునే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా నిర్లక్ష్యం వహించడంపై జర్నలిస్టులను ఆందోళనకు గురి చేస్తుందన్నారు. రెండేళ్లుగా సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని అనేక దఫాలుగా కలిసి జర్నలిస్టుల సమస్యలు విన్నవించిన ఎలాంటి ఫలితం లేకపోయిందన్నారు. దీని ఫలితంగానే జర్నలిస్టుల హక్కులను సాధించుకునేందుకు పోరాట బాట పట్టక తప్పలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే జర్నలిస్టుల సమస్యలపై దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి మహమ్మద్ అక్బర్, కార్యవర్గ సభ్యుడు ఏవి శ్రీధర్ రావు, జర్నలిస్టు యూనియన్ నాయకులు వేముల శంకర్, శనిగరం అశోక్, కే, సహదేవ చారి, కీర శ్రీనివాస్, కీర్తి శ్రీనివాస్, చుక్క రమేష్, గంగి కృష్ణ, దాస రాజు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమమే టీయూడబ్ల్యూజే యూనియన్ లక్ష్యం

### ప్రెస్ క్లబ్ సభ్యులకు గుర్తింపు కార్డులు అందజేసిన జిల్లా అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్



**అల్వాల్, డిసెంబర్ 1 (నినాదం) :** జర్నలిస్టుల సంక్షేమమే టీయూడబ్ల్యూజే యూనియన్ ధ్యేయమని టి యూడబ్ల్యూజే యూనియన్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీద బాలరాజు, ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి లు అన్నారు. సోమవారం షామీర్పేట మండల కేంద్రంలో ప్రింట్ మీడియా సభ్యులకు టియుడబ్ల్యూజే గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి మాట్లాడుతూ టియుడబ్ల్యూజే యూనియన్ లో పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఆదరణ లభిస్తుందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను త్వరిత్తగాతిన పరిష్కరించుటకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో శామీర్పేట మండలం ప్రింట్ మీడియా అధ్యక్షుడు క్యాతం రవి, ప్రధాన కార్యదర్శి బత్తుల ప్రభాకర్ యాదవ్, ఉపాధ్యక్షులు మంచాల శేఖర్, కోశాధికారి గిరిప్రసాద్, ముఖ్య సలహాదారులు దేశం కృష్ణ, నరసింహారావు, సింగిరెడ్డి వెంకటరెడ్డి, కార్యవర్గ సభ్యులు రవీందర్ గౌడ్, శ్రవణ్ కుమార్, యాదగిరి ( చిన్న ), సభ్యులు శ్రీనివాస్, బాలకృష్ణ, రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గీతా జయంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 1 (నినాదం) :** చింతల్‌లోని భాగ్యరధి జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఆధ్వర్యంలో గీతా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కొన్ని సంస్కృత శ్లోకాలను పఠించి, వాటి అర్థాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు భగవద్గీతలోని శ్రీకృష్ణుని బోధనలు మనిషి చేయవలసిన కార్యాలను స్పష్టంగా తెలియజేస్తాయని, కర్మను ఫలాపేక్ష లేకుండా నిర్వర్తించాలి అనే సారాంశాన్ని పలు శ్లోకాల ద్వారా గ్రహించినట్లు పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, “భగవద్గీత మనిషి జీవన విధానాన్ని సన్మార్గంలో నడిపించే శాశ్వత గ్రంథం అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు కే. రామకృష్ణ, జి. రమేష్ బాబు, నల్ల జై శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



**కుత్బుల్లాపూర్ డిసెంబరు 1 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ పైప్లైన్ రోడ్డులో నూతనంగా చేపడుతున్న స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వివిధ శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ఈ స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులను సుమారు 56 కోట్ల రూపాయలతో చేపడుతున్నామని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పేట్ బషీరాబాద్ ఏసిపి వెంకట్ రాంరెడ్డి, మేడ్చల్ ట్రాఫిక్ సీఐ మధుసూదన్, జీహెచ్ఎంసీ ప్రాజెక్ట్స్ ఈఈ శ్రీనాథ్ రెడ్డి, డీఈఈ వెంకట రమణ, ఏఈఈ శోభన్ జిహెచ్ఎంసి ఈఈ లక్ష్మీ గణేష్, డీఈ పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యంపై జర్నలిస్టుల గర్జన పోస్టర్ ఆవిష్కరణ

### డిసెంబర్ 3న హైదరాబాద్‌లో మహా ధర్నా



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 1 (నినాదం) :** తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో డిసెంబర్ 3వ తేదీన హైదరాబాద్‌లోని మాసాబ్ ట్యాంక్ వద్ద ఉన్న సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం ముందు భారీ ధర్నా జరగనుంది. ఈ ధర్నా కు సంబందించిన పోస్టర్ ను సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లో యూనియన్ అధ్యక్షులు గోలిపల్లి దయాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిబాబా, ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు సలహాదారులు గుంటూరు శేఖర్ తో కలిసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యల పట్ల తీవ్ర నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తోందని, గత 12 సంవత్సరాలుగా జర్నలిస్టుల జీవితాలు ఏ మాత్రం మెరుగుపడలేదని ఆరోపించారు. జర్నలిస్టుల ప్రధాన డిమాండ్లలో అక్రిడిటేషన్ పాలసీని వెంటనే ప్రకటించి కొత్త కార్డులు జారీ చేయడం, ఆరోగ్య బీమా పథకాన్ని పునరుద్ధరించడం, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం, వృత్తి కమిటీలను ఏర్పాటు చేయడం, సంక్షోభంలో ఉన్న చిన్న, మధ్యతరగతి పత్రికలను ఆదుకోవడం వంటివి ఉన్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని వారు విమర్శించారు. ప్రభుత్వ వైఖరి పట్ల తీవ్ర అసంతృప్తి నెలకొనడంతో, ఇటీవల రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ప్రత్యక్ష కార్యాచరణకు దిగాలని నిర్ణయించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని తమ డిమాండ్లను సాధించుకోవాలని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు కె. విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణతో పాటు యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ నిరసన ర్యాలీలో జర్నలిస్టులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి శర్మ, వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు కలికి మూర్తి, పత్రాల సురేష్ గౌడ్, జర్నలిస్టులు సీహెచ్ శ్రీనివాస్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, ప్రవీణ్, సైదులు, సంతోష్, రాజిరెడ్డి, సంతోష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నాగబాబు, నవీన్, అన్వార్, కృష్ణ గౌడ్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని తనిఖీచేసిన కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్, డిసెంబర్, (నినాదం ):** జిల్లాలో కొనసాగుతున్న రెండవ విడత సర్పంచ్ ఎన్నికల కు సంబంధించిన నామీనేషన్ల ప్రక్రియను సోమవారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పర్యవేక్షించారు. నవాబుపేట మండలం గ్రామ పంచాయతీ కార్యాలయములో నిర్వహిస్తున్న ఎన్నికల నామినేషన్ ల ప్రక్రియ ను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పరిశీలించారు. ఎన్నికలను పురస్కరించుకుని గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సోమవారం తనిఖీ చేశారు. సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నిక కోసం జారీ చేసిన నోటిఫికేషన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి తప్పిదాలు, పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని, అవసరమైన వారికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని, విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా అమలయ్యేలా చూడాలని, నిర్ణీత గడువు లోపల నామినేషన్ లు స్వీకరించేందుకు టోకెన్లు జారీ చేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలు తెలుపుతూ, వ్యయ పరిమితిని పక్కాగా లెక్కించేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కొత్త బ్యాంకు అకౌంట్ ద్వారానే ఎన్నికల లావాదేవీలు నిర్వహించాల్సి ఉంటుందని సూచించారు. కలెక్టర్ తో పాటు ట్రైని కలెక్టర్ హర్స్ చౌదరి, ఎం పి డి ఓ అనురాధ సంబంధిత, అధికారులు ఉన్నారు.

## వద్దురా నాయన వైన్‌షాపుల జాతర ప్లకార్డుల ప్రదర్శన

### బిఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం దూళిపాల



**రాజేంద్రనగర్ డిసెంబర్ 1 (నినాదం):** మణికొండ మునిసిపాలిటీ పరిధిలోని పైపు లైన్ రోడ్డు లాలమ్మ గార్డెన్ , ఫ్రెండ్స్ కాలనీ కూడలిలో రేణుక ఎల్లమ్మ ఆలయమునకు కూతవేటు దూరములో 100 మీటర్ల సమీపములోనే రోడ్డుకు అవతలి వైపు వైన్ షాపు, బార్ షాపు మరియు సిటీ ఫ్రైడ్ హోటల్ లు ఉండడం వలన ప్రతి నిత్యం ఉదయం సాయంత్రం ట్రాఫిక్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు తెలియజేశారని బిఆర్ఎస్ మనికొండ అధ్యక్షుడు సీతారాం దూళిపాళ్లఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైన్ షాప్ , బార్ షాప్ లకు లైసెన్స్ ఇవ్వవద్దని స్థానిక ప్రజలు కాలనీ వాసులు పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లి నప్పటికీ వారి నుంచి స్పందన లేదన్నారు. ఈ కూడలిలో నిత్యం ట్రాఫిక్ సమస్య ఉందన్న సంగతి మున్సిపాలిటీకి, ట్రాఫిక్ పోలీస్ డిపార్ట్మెంట్ కి మరియు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారికి తెలిసిన విషయమే, కానీ అధికారులు బాధ్యతా రహితంగా హరిస్తున్నారన్నారు. ఈ ప్రాంతంలో వైన్ షాపు, బార్ లకు లైసెన్సులు ఇవ్వడంతో స్థానికులు ట్రాఫిక్ తో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు . సోమవారం స్థానికులతో కలిసి మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వైన్ షాపు లను ముస్తేద్దాం ట్రాఫిక్ సమస్యను పరిష్కరిద్దాము, వద్దురా నాయనా వైన్ షాపుల జాతర, ఎక్సైజ్ కమిషనర్ డౌన్ డౌన్, వైన్ షాపులు వద్దు మనసుల ప్రాణాలు ముద్దు అనే నినాదాలతో అనునిత్యం ట్రాఫిక్ సమస్య ఉండే ఎల్లమ్మ ఆలయ కూడలిలో ప్లకార్డులు ప్రదర్శించి, వైన్ షాపుల లైసెన్సులు రద్దు చేయాలని, ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని నినాదాలు చేశారు. రాబోవు కాలంలో వైన్ షాపులకు లైసెన్స్ రద్దు చేయకుంటే పెద్ద ఎత్తున స్థానికులతో కలిసి బి.ఆర్.ఎస్ పార్టీ రాస్తారోకో నిర్వహించడం జరుగుతుందనీ హెచ్చరిస్తున్నామన్నారు., రాస్తారోకో వల్ల జరిగే పరిణామాలకు పూర్తిగా అధికారులదే బాధ్యత, ఎందుకంటే కేవలం అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనగా చేయబోయే రాస్తా రోకో కాబట్టి అధికారులు స్పందించి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వైన్ షాపులకు లైసెన్సులు రద్దు చేయాలని బి.ఆర్.ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం . కార్యక్రమంలో స్థానికులు జే.రామ స్వామి, యాదయ్య, సత్యనారాయణ, నర్సింహ రావు, యాదయ్య గౌడ్, మహేష్ కుమార్ లతో పాటు స్థానిక బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, బుదోలు బాబు, సంగం శ్రీకాంత్, మల్యాద్రి నాయుడు, బిట్లుగా రాజు, యాలాల కిరణ్, భాను చందర్, సుమనళిని, నరేష్, శ్రీనివాస్ చారి, షాంలెట్ రేఖ, సముద్రాల రమేష్, అక్రం తది తరులు పాల్గొన్నారు.

## వైన్ షాప్ కోసం రోడ్డుపై షెడ్ల ఏర్పాటు

### చోద్యం చూస్తున్న అధికారులు

### చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు



**కుత్బుల్లాపూర్, డిసెంబరు 1 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మెయిన్ రోడ్, కైసర్ నగర్ వెళ్లే రహదారి వద్ద ఉన్న సర్వే నంబర్లు 350, 351 ప్రాంతంలో ఆక్సిజన్ హోమ్స్ అపార్ట్మెంట్ సెట్‌బ్యాక్ ప్రాంతంలో ఎలాంటి మున్సిపల్, హెచ్ఎండిఏ అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తిన వైనం ప్రదర్శించడంతో స్థానికులు అధికారుల తీరును తప్పుపడుతున్నారు. అపార్ట్మెంట్‌కు కేటాయించిన సెట్‌బ్యాక్ స్థలం, ఫుట్‌పాత్, కైసర్ నగర్ రోడ్ బఫర్ జోన్‌ను ఆక్రమించి సుమారు 12 వ్యాపార సంబంధమైన( షెటర్లు) షెడ్లను నిర్మించినా అధికారుల్లో చర్యలకు ఉపక్రమించకపోవడం అక్రమ నిర్మాణదారుడు ఎమ్మెల్యేకు అత్యంత సన్నిహితుడు కావడమే నా అంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ షెడ్ల నిర్మాణాలతో బాచుపల్లి నుండి దుండిగల్ వైపు,దుండిగల్ నుండి కైసర్ నగర్ వైపు వచ్చి పోయే వాహనాలకు జంక్షన్ వద్దనే భారీ ట్రాఫిక్ సమస్యలు ఏర్పడే పరిస్థితి నెలకొన్నదని ఆకుల సతీష్ నల్ల జై శంకర్ గౌడ్ లు సోమవారం కుత్బుల్లాపూర్ జంట సర్కిల్లో జరిగిన ప్రజావాణిలో గాజులరామారం సర్కిల్ పక్క కమిషనర్ మల్లారెడ్డికి ఫిర్యాదు చేశారు.ఈ అక్రమ షెడ్లలో లిక్కర్ మార్ట్ అనే వైన్ షాప్‌ను ఏర్పాటు చేయడం వలన ఉదయం, సాయంత్రం వేలల్లో హైవే, కైసర్ నగర్ వైపు వచ్చే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడతాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. వ్యాపార సంబంధమైన ఈ షెడ్ల నిర్మాణం వలన ఈ రహదారుల్లో అత్యవసర పరిస్థితులలో వాహనాల నిలుపుటకు కావలసిన పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో రహదారిపైనే వాహనాలు పార్క్ చేస్తున్నారు. ఈ షెటర్ల నిర్మాణం వలన ట్రాఫిక్ పరంగా అనేక ఇబ్బందులు ఏర్పడే పరిస్థితి నెలకొన్నది. దాంతోపాటు ప్రమాదాలు సైతం జరగడానికి అవకాశాలు ఉండడంతో అపార్ట్మెంట్ వాసులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నివాసులు ఆయా రహదారుల్లో వెళ్లే వాహనదారులు అధికారుల తీరును తప్పుపడుతున్నారు.ఆక్సిజన్ హోమ్స్ వెస్ట్ సైడ్ ఎంట్రన్స్ వైపు చూపించిన 10 మీటర్ల సెట్‌బ్యాక్ ప్రాంతంలో సహితం ఎలాంటి అనుమతులు లేకుండా ఈ భారీ షెడ్ల నిర్మాణం జరగడం పూర్తిగా జిహెచ్ఎంసి బిల్డింగ్ బై-లాస్‌కు విరుద్ధమని విమర్శించారు.ఇంత పెద్ద స్థాయిలో 12 షెడ్లను అక్రమంగా నిర్మిస్తున్నా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఎవరి సహకారంతో ఇవి సాగుతున్నాయని ప్రశ్నించారు. ఆక్సిజన్ హోమ్స్ సెట్‌బ్యాక్ స్థలంలో అక్రమంగా నిర్మించిన 12 భారీ షెడ్లు వెంటనే కూల్చివేయాలని ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫుట్‌పాత్, రోడ్డుకు సంబంధించిన బఫర్ జోన్ ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. అనుమతులు లేకుండా నిర్మాణాలు జరిగేలా సహకరించిన టౌన్ ప్లానింగ్ అధికారులపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవాలి.అక్రమ షెడ్లలో ఏర్పాటు చేసిన లిక్కర్ మార్ట్ వైన్‌షాప్ అక్రమ నిర్మాణాలపై వారం కిందట ఫిర్యాదు చేసిన మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకపోవడానికి కారణం ఎమ్మెల్యే వివేక్ అనుచరుడు వ్యాస్ గౌడ్ కు సంబంధించిన లిక్కర్ షాప్ కావడమే వల్లనే అధికారులు చర్యలు తీసుకోలేదని,తక్షణమే అక్రమ షాపుల నిర్మాణంపై, సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని వారు ఫిర్యాదుల డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పున్నారెడ్డి, పులి బలరాం, చందు, శ్యామ్, దేవర రమేష్, అరుణ్ రావు, రాము, భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ నేత జన్మదిన వేడుకలు

### శివాలయంలో అన్నదానం



**జమ్మికుంట, డిసెంబర్ 1 (నినాదం) :** యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల ఉపాధ్యక్షుడు రాచపల్లి సాగర్ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని శివాలయంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆల యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ, తన పుట్టినరోజు సందర్భంగా పదిమందికి అన్నం పెట్టాలని సంకల్పంతో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఈరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. తన పుట్టినరోజు సందర్భంగా ప్రత్యక్షంగా పరోక్షంగా వివిధ మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని మీ అభిమానం ఇలాగే కొనసాగాలని సాగర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాతకాల ప్రవీణ్ గంగారపు మహేష్ పొన్నగంటి విష్ణు మంద మహేందర్ రాచపల్లి వంశీ రాచపల్లి అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కుల సంఘ నాయకులను కలిసిన నగర కాంగ్రెస్ అధ్యక్షులు అంజన్ కుమార్



**కరీంనగర్, డిసెంబర్ 1(నినాదం):** నగరంలో పలువురు కుల సంఘ నాయకులను ప్రముఖులను కలవడంలో భాగంగా సోమవారం రోజున, పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు ఎలగందుల మునీందర్ వారి నివాసంలో వైశ్యస్ నాయకులతో ఆత్మీయ సమ్మేళనం జరిగింది. కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ ను సన్మానించడం జరిగింది అనంతరం అశోక్ నగర్ లోని ఎమ్మార్పీఎస్ నాయకులు ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి బాబు ఆధ్వర్యంలో సీనియర్ నాయకులను కలవడం జరిగింది అలాగే 9 బీసీ కుల సంఘ నాయకులు నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు వెంకటస్వామి, కురుమ సంఘం మాజీ కార్పొరేటర్ బీర్ల బీరయ్య మీసా రమాదేవి , గాండ్ల సంఘం పూసవేర్ల సంఘం మేరా సంఘం జంగసంఘం, నాయకులు సంఘ భవనంలో ఘనంగా సన్మానించడం జరిగింది. స్థానిక మంచిర్యాల చౌరస్తా ది గోల్డెన్ ఏరీనా కలిసి వైద్యులు అంజన్ కుమార్ ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్ పడిశెట్టి భూమయ్య, కంకణాల అనిల్, వీర దేవేందర్, ఇమ్రాన్, కొండ హరీష్, సిరిపురం మనోజ్, ఇమ్రాన్ గని, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడ జూసినా.. ఎన్నికల ముచ్చట్లే



**వెల్గటూర్,డిసెంబర్01(నినాదం న్యూస్):** గత కొన్ని నెలలుగా స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఆశావహులతో పాటు,పల్లెల్లో సామాన్య ప్రజలు సైతం చకోర పక్షుల్లా ఎదురు చూస్తున్న తరుణంలో తెలంగాణ ప్రభుత్వం తీపి కబురుతో స్థానిక ఎన్నికలకు ఎట్టకేలకు పచ్చజెండా ఊపింది.ఉమ్మడి మండలంలో మూడవ విడత స్థానిక ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసే పనిలో నిమగ్నమయ్యారు.మూడవ తేదీ నుండి నామినేషన్ లకు సర్వం సిద్ధం చేశారు.ఈ క్రమంలో ఆశావహుల్లో రిజర్వేషన్లు అనుకూలంగా కలిసొచ్చిన నాయకులు ఇప్పటికే వారి కార్యాచరణ ప్రారంభించారు.నాయకులతో మంతనాలు,కుల సంఘాలతో మీటింగ్ లు,యువజన సంఘాలతో చర్చలు,తాయిలాలు,ధావత్ లు.. ఇలా మండలంలోని గ్రామాల్లో ఒకటే హడావిడి కనిపిస్తోంది.పేరుకే పార్టీ రహితఎన్నికలు అయినప్పటికీ..ఆయాపార్టీల్లోనాయ కులను, అభ్యర్థులను అగ్ర నాయకులే సర్పంచ్ అభ్యర్థులుగా నిర్ణయిస్తారనేది జగమెరిగిన వాస్తవం.పలువురు అభ్యర్థులు ఆయా గ్రామాల్లో పోటీకి సిద్ధం అని బహిరంగంగానే సంసిద్ధత వ్యక్తం చేస్తుంటే,మరి కొందరు అయోమయంలో ఉంటూ.. వారి నిర్ణయాన్ని వాయిదా వేస్తూ.. అధిష్టానం నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నారు.రానున్న రోజుల్లో పల్లెల్లో స్థానిక సంస్థల సమరం మరింత ఊపందుకోనుంది.అభ్యర్థులు ఎవరు,గెలుపు గుర్రాలు ఎవరూ అని.. పల్లెల్లో ఏ నలుగురు కలిసినా ఇదే చర్చ.

## ఐఎంఏ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ




**కరీంనగర్, డిసెంబర్ 1(నినాదం):** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. సుమారు 200 మందికి పైగా సీవీఎం కళాశాల విద్యార్థులు ఈ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహాత్మా జ్యోతిబా ఫూలే పార్కు నుంచి ప్రారంభమైన ఈ ప్రదర్శన తెలంగాణ చౌరస్తా, ప్రతిమ మల్టిప్లెక్స్ సర్కిల్ మీదుగా కలెక్టరేట్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా ఐఎంఏ మాజీ అధ్యక్షుడు డాక్టర్ రమణాచారి మాట్లాడుతూ, ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్ఓ ఈ సంవత్సరం నిర్ణయించిన థీమ్ ఓవర్‌కమింగ్ డిస్రప్షన్, ట్రాన్స్‌ఫార్మింగ్ ది ఎయిడ్స్ రెస్పాన్స్ అని గుర్తుచేశారు. వ్యక్తిత్వ వికాసం, నీతి–నిబంధనలకు కట్టుబడి ఉండడం వంటి జీవన విలువలు ఎయిడ్స్ వంటి వ్యాధులను నివారించడంలో కీలకమని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ అకుల శైలజ మాట్లాడుతూ, ఎయిడ్స్ సోకిన కుటుంబాలు ఇప్పటికీ సమాజంలో వివక్షను, సామాజిక ముద్రను ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వారు పడుతున్న మానసిక–సామాజిక సమస్యలను సమాజం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ మహేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎయిడ్స్ గుర్తింపు, చికిత్స కోసం అందుబాటులో ఉన్న యాంటీ రెట్రోవైరల్ చికిత్స (ఏఆర్టీ ) సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు డాక్టర్ వర్సి, డాక్టర్ నీలిమ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డెర్మాటాలజీ విభాగాధిపతి డాక్టర్ అంజిబాబు, డాక్టర్ రమేష్ కొల్లూరి, డాక్టర్ శివకుమార్, డాక్టర్ సునిల్ రెడ్డి, డాక్టర్ జ్యోతి, డాక్టర్ గీతా రెడ్డి, డాక్టర్ రవికాంత్, డాక్టర్ సాయి కృష్ణ, డాక్టర్ ఆదేపు సైలజ, సీవీఎం చైర్మన్ డాక్టర్ చాట్ల శ్రీధర్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ జీవితానికి ఉపయోగపడాలి

- మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన
- బాల వైజ్ఞానిక ప్రదర్శిని ముగింపు కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శ్రీరాం మొండయ్య



**కరీంనగర్, డిసెంబర్ 1(నినాదం):** గత మూడు రోజులుగా స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్లో జరుగుతున్న బాల వైజ్ఞానిక ప్రదర్శిని 25,26 ముగింపు కార్యక్రమానికి విచ్చేసి మాట్లాడిన జిల్లా విద్యాధికారి శ్రీరాం కొండయ్య మాట్లాడుతూ, పిల్లలు శాస్త్రవేత్తలుగా ఎదగాలని ప్రతి విద్యార్థి లోపల ఒక శాస్త్రవేత్త దాగి ఉన్నాడని అతనిని బయటకు తీసి నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని పేర్కొన్నారు. శ్రమ పట్టుదలతో పని చేస్తే సాధించలేనిది ఏమీలేదని విద్యార్థులు శ్రమించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలని వారు సూచించారు.ఈరోజు సైన్స్ రేపటి అభివృద్ధి చెందిన టెక్నాలజీకి దారి తీస్తుందని అది మానవాళి క్షేమానికి ఉపయో గపడు తుందని, మానవాళి సంక్షేమానికి ఉపయోగపడేదే అసలైన సైన్స్ అని వారు తెలిపారు. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా ప్రతి విద్యార్థి ఒక ప్రాజెక్టుతో ముందుకు రావాలని ఆ ప్రాజెక్టు నేటి సమస్యలకు రేపటి పరిష్కారం కనుగొనే దిశగా రూపొందించాలని వారు సూచించారు. మనం టెక్నాలజీ పేరుతో ముందుకు వెళ్లాల్సిందే కానీ మనం మూలాలను మరవద్దని మనది వ్యవసాయ ఆధారిత దేశం కాబట్టి వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పుల కోసం టెక్నాలజీ ఉపయోగించుకొని వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు.సైన్స్ అనేది మానవ జీవితానికి ఉపయోగపడాలి తప్ప వినాశనానికి కాదని ఏ నూతన ఆవిష్కరణ అయినా మానవ వికాసానికి దారి తీయాలని ఆ దిశగా విద్యార్థుల కృషి చేయాలని వారు సూచించారు. సూత్రాలు వల్లెవేయడం వలన లాభం లేదని దానిలోని లాజిక్కుని తెలుసుకొని ముందడుగు వేయాలని వారు తెలిపారు.

మరొక అతిథి ,ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు ఐఐటీలు, నీటులు, నిట్ లు వదిలేసి శాస్త్రవేత్తలుగా ఎదగడానికి జాతీయ స్థాయిలో మంచి మంచి లాబరేటరీలు ఉన్నాయని అందులో సీటు సంపాదించి గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగి ఈ దేశానికి సేవ చేయాలని కోరారు. విద్యార్థి దశనుండే నూతన ఆవిష్కరణలు దిశగా విద్యార్థుల ఆలోచన సాగాలని ప్రతి విద్యార్థి జీవిత లక్ష్యం కేవలం ఐఐటిలే కాదని అద్భుతమైన ఆవిష్కరణలకు ఎన్నో మార్గాలు ఉన్నాయని వా టిలో ఐఏఎస్సి బెంగళూరు, ఐసిఐఆర్, ఏసర్, ఐసర్ వంటి గొప్ప సంస్థలలో పరి శోధన చేసినట్లయితే గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగే అవకాశం ఉంటుందని వారు సూచించారు.

జిల్లా సైన్స్ అధికారి చాడ జయపాల్ రెడ్డిలి మాట్లాడుతూ ఈ మూడు రోజులు బాలవైజ్ఞానిక ప్రదర్శినిఅంగరంగ వైభవంగా సాగిందని మూడు రోజుల కార్యక్రమంలో ఎగ్జిబిట్స్ ప్రదర్శించిన విద్యార్థులు, గైడ్ టీచర్స్ వాళ్ల ప్రదర్శనతో పాటు ఇతరుల ప్రదర్శనలను తిలకించి సైన్స్ ఎక్స్పోర్ చేసుకున్నారని, ఇది గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ ఎగ్జిబిషన్‌కు 807 ఎగ్జిబిట్స్, 126 ఇన్స్పైర్ అవార్డ్స్ మనక్ వచ్చాయని మొదటి రోజు 1600 మంది విద్యార్థులు సందర్శించారని రెండో రోజు 2652 మంది విద్యార్థులు , ఈరోజు 5357 మంది విద్యార్థులు దాదాపు 176 పాఠశాలలు సందర్శించాయని వారు తెలిపారు. తదనంతరం ఫలితాలు ప్రకటించడం జరిగింది.

ఈ ఫలితాలలో 13 ప్రాజెక్టు ఇన్స్పైర్ కోసం రాష్ట్ర స్థాయికి ఎన్నిక కాబడినాయని మిగతావి ప్రతి థీమ్ నుండి ప్రథమస్థానంలో వచ్చిన వాటిని రాష్ట్రస్థాయికి పంపడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి ఎస్ భగవంతయ్య, సెక్టోరియల్ అధికారులు కర్ర అశోక్ రెడ్డి, ఆంజనేయులు, మిల్కూరి శ్రీనివాస్, కృపారాణి,ఎస్జీఎఫ్ సెక్రటరీ వేణుగోపాల్ కొత్తపల్లి మండల విద్యా శాఖాధికారి ఆనందం, ఏనుగు ప్రభాకర్ రెడ్డి, వివిధ మండలాల విద్యాధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గాజుల, రవీందర్, కెఎస్. అనంతాచార్య, స్తంభంకాడి గంగాధర్ , గైడ్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమం కోసం త్వరగా నిర్మించాలి

- మీడియా సమావేశంలో టిఆర్ఎస్ మహిళా నేతలు



**జమ్మికుంట, డిసెంబర్ 1 (నినాదం) :** జమ్మికుంట మండలంలోని శంభునిపల్లి గ్రామంలో చెక్ డ్యామ్ ధ్వంసం కావడంతో రైతులు ఇబ్బందులు పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ బీఆర్ఎస్ పార్టీ మహిళ విభాగం నాయకులు అన్నారు. సోమవారం జమ్మికుంటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ కౌన్సిలర్ పొన్నగంటి శ్రీలత, ఆకినపల్లి శిరీష మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రైతుల పక్షాన మాట్లాడుతున్నారని చెక్ డాం విషయంలో పూర్తి వివరాలు తమ మాజీ మంత్రులు టిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు పరిశీలించి ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం జరుగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కావాలనే బిఆర్ఎస్ పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని చెక్ డాం ధ్వంసమై 10 రోజులు గడుస్తున్న ఇప్పటికీ కూడా నీటిని బయటికి వెళ్లకుండా చర్యలు తీసుకోవలసిన ప్రభుత్వం స్పందించకపోవడంతో పాటు ఈ విషయంపై మాట్లాడుతున్న నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. ఇప్పటికైనా రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు పోరాటం చేస్తుందని రైతు సంక్షేమమే పార్టీ లక్ష్యమని వెల్లడించారు.

## ఎయిడ్స్ వ్యాధిపై వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ

- ఎయిడ్స్ రహీత సమాజాన్ని నిర్మిద్దాం..



**జమ్మికుంట, డిసెంబర్ 1 (నినాదం) :**వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది విస్డం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్తంగా కలిసి జమ్మికుంట పట్టణంలో వరల్డ్ ఎయిడ్స్ డే ర్యాలీని చేపట్టడం జరిగింది. ఈ ర్యాలీ జమ్మికుంట పట్టణంలోని పురవీధుల గుండా తిరుగుతూ హెచ్ఐవి నివారణ మనందరి బాధ్యత,ఓ యువత మేలుకో హెచ్ఐవి గురించి తెలుసుకో, కండోమ్ వాడండి హెచ్ఐవి నివారిం చండి, ఆరోగ్యమే ముద్దు హెచ్ఐవి వద్దు,సురక్షిత శృంగారం జీవితం బంగారం, హెచ్ఐవి గురించి చర్చిద్దాం హెచ్ఐవి నివారిద్దాం, వంటి నినా దాలతో ప్రజలకు అవగాహన కల్పిస్తూ గాంధీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వ హించడం జరిగింది. ఈ ర్యాలీలో పాల్గొన్న డాక్టర్ చందన,హెల్త్ ఎడ్యుకే టర్ మోహన్ రెడ్డి మరియు విస్డం కళాశాల ప్రిన్సిపాల్ విజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు అందరూ కృషి చేయాలనీ అన్నారు. హెచ్ఐవి వైరస్ మానవ శరీరంలో రోగనిరోధక శక్తిని తగ్గిస్తుంది అన్నారు. అసురక్షిత శృంగారం వలన, కలుషితమైన రక్తం ఎక్కించడం వల్ల, కలుషిత సిరంజిలు, సూదులు వాడటం వల్ల ఈ వైరస్ ఒకరి నుండి ఇంకొకరికి వ్యాపిస్తుంది అన్నారు.ఎయిడ్స్ వ్యాధి గ్రాస్తులపై వివక్ష చూపరాధన్నారు.

ఈ కార్యక్రమములో డాక్టర్ మొలుగు చందన, డాక్టర్ సంధ్యారాణి, విస్డం కళాశాల ప్రిన్సిపాల్ విజేందర్ రెడ్డి,హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్స్ అరుణ, సదానందం,హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎంలు, కళాశాల విద్యార్థులు ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో ఎద్దు మృతి

- రైతు కన్నీరు తుడిచిన కౌశిక్ రెడ్డి
- రైతుకు మరొక ఎద్దును అందించిన ఎమ్మెల్యే
- ధన్యవాదాలు తెలిపిన రైతు కుటుంబం



**జమ్మికుంట డిసెంబర్ 1(నినాదం):** జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన భాష వేన రాజయ్య అనే రైతు తన వ్యవసాయానికి ఆధారంగా పెట్టుకున్న ఎద్దును ఎంతో ప్రేమగా పెంచుకుంటూ వచ్చాడు. కానీ దురదృష్టవశాత్తు ఆ ఎద్దు కరెంట్ షాక్ తాకి అక్కడికక్కడే మరణించింది. అకస్మాత్తుగా జరిగిన ఈ ప్రమాదంతో రైతు రాజయ్య తీవ్ర విషాదంలో మునిగిపోయాడు. అతని కన్నీళ్లను చూసిన గ్రామస్తులు కూడా చలించిపోయారు. ఇదే సమయంలో అక్కడి మార్గం గుండా ప్రయాణిస్తున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, రైతు విలపిస్తున్న విషయం గమనించారు. కారు ఆపించి రాజయ్యను దగ్గరకు తీసుకొని, ఏమి జరిగిందో శాంతంగా అడిగి తెలుసుకున్నారు. ఎద్దు మరణం గురించి తెలిసిన కౌశిక్ రెడ్డి రైతు పరిస్థితిని అర్థం చేసుకున్న ఆయన, మాటలు చెప్పి ఓదార్చడమే కాకుండా, వెంటనే చర్యలకు దిగారు.అంతటితో ఆగకుండా, విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించి, ప్రమాదవశాత్తు మరణించిన జంతువులకు ప్రభుత్వం నుండి లభించే సహాయాన్ని రైతుకు తక్షణమే అందించాలని కోరారు. దీనిపై స్పందించిన విద్యుత్ డి.ఈ వెంటనే సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. రైతు కుటుంబానికి నా వంతు సహాయం చేస్తానని చెప్పి గంట వివదిలోనే కొత్త ఎద్దును కొనుగోలు చేసి ఆ కుటుంబానికి అందజేయడంతో స్థానికులు అభినందనలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పోనగంటి సంపత్ మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర రావు మాజీ మార్కెట్ చైర్మన్ పోలనేని సత్యనారాయణ రావు తోపాటు మడిపల్లి గ్రామ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పారమితలో అంగరంగ వైభవంగ గీతా జయంతి వేడుకలు




**కరీంనగర్, డిసెంబర్ 1(నినాదం):** నగరంలోని పారమిత విద్యాసంస్థలలో గీతాజయంతి పురస్కరించుకొని గీతాజయంతి వేడుకలు నయనానందకరంగా, వీనుల విందుగా నిర్వహించారు. ఇట్టి వేడుకలను పారమిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా విధ్యార్థులు చేసిన కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి ఇందులో భాగంగ భగవద్గీతలోని శ్లోకాలను విధ్యార్థులు ఆలపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది, అదేవిధంగా భూలోకంలోకి భగవద్గీత ఆగమనం గురించి, మానవ సమాజం పై భగవద్గీత యొక్క ప్రభావం గురించి విధ్యార్థులు చక్కగా వివరించారు. ఈ సంధర్భంగా విధ్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, నైతిక విలువలు పతనమౌతున్న నేటి సమాజంలో భగవద్గీత యొక్క సారాన్ని, అందులోని నైతిక విలువలను చెప్పిన విధ్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. భరత ఖండం పై జన్మించినందుకు మనమదరం ధన్యులము ఇట్టి జన్మ సార్థకత చేసుకునేలా మహిమాన్వితమైన ఈ పవిత్ర గ్రంధాన్ని మన అందరి ఇళ్ళలో ఉండేలా మనమే ఒక నియమం ఏర్పరచుకొని రోజుకో పద్యం చొప్పున పఠించి అందులోని జ్ఞానాన్ని సంపాదించి, పది మందికి నైతిక విలువలను వివరిస్తూ ముందుకు సాగిపోవాలని విధ్యార్థులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా ఇనుగంటి ప్రసాదరావు కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులను అభినందించారు. పోషకులకు శ్రేయోభిలాషులకు గీతాజయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, ప్రాచీ, వినోద రావు, వియు.యం ప్రసాద్, హను మంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజి,కవిత, గోపి క్రిష్ణ , శ్రీకర్, శర్మిష్ఠ సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు,విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు చేయూత



**జగిత్యాల ప్రతినిధి డిసెంబర్ 1 నినాదం:** ఫ్రీడమ్ సన్ ఫ్లవర్ ఆయిల్ కంపెనీ ఆధ్వర్యంలో కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు సోమవారం రూపాయలు 40 వేల విలువ గల దుస్తువులను కంపెనీ ప్రతినిధులు అందజేశారు.ఈ సందర్భంగా కంపెనీ %టూవీ% రమేష్ కుమార్ , %జఖీూ% ఏజెంట్ వూటూరి నవీన్ కుమార్ మాట్లాడుతూ రెండు రోజుల క్రితం కొండగట్టులోని బొమ్మలు, పూజ సామాగ్రి అమ్ముకునే దుకాణాలు ప్రమాదవశాత్తు పూర్తిగా కాలిపోవడం చాలా బాధాకరం. ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రద ప్రమాదంలో పలు కుటుంబాలు సర్వస్వం కోల్పోయిన విషయాన్ని తెలుసుకున్న ఫ్రీడం సన్ ఫ్లవర్ ఆయిల్ ఎండి ప్రదీప్ చౌదరి, అక్షయ చౌదరి, వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డిలు స్పందించి ఫ్రీడమ్ ఆయిల్ తరపున కొండగట్టు ప్రమాద బాధితులకు సహాయ సహకారాలు అందించాలని సూచించడంతో ఈరోజు ఫ్రీడమ్ సంస్థ ఆధ్వర్యంలో కొండగట్టు బాధితులకు సహాయ సహకారాలు అందించడం జరిగింది.ఇక్కడ సంతోష్,రాజశేఖర్,రాంబాబు,రాకేష్,వామన్,సాయి పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్ట్ ఏర్పాటు

**జమ్మికుంట, డిసెంబర్ 1 (నినాదం) :** ఈనెల 3న జమ్మికుంట సబ్ డివిజన్ పరిధిలోని ఇల్లందకుంట సెక్షన్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పాటు చేస్తున్నట్లు టీజీఎన్పిడిసిఎల్ చైర్ పర్సన్ తెలిపారు. లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చుట, ఓల్టేజ్ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల ,లోపాలు ఉన్న మీటర్లను మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీస్ పేరు మార్పు, వాడకానికన్నా ఎక్కువ మొత్తంలో గల బిల్లులు, కేటగిరి మార్పు సర్వీస్ రద్దు సంబంధిత విద్యుత్ వినియోగదారులు రాతపూర్వకంగా తమకు ఫిర్యాదులు అందించాలని కోరారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని సి జి ఆర్ ఆఫ్ చైర్పర్సన్ వేణుగోపాల చారి తెలిపారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ




**జమ్మికుంట, డిసెంబర్ 1 (నినాదం):** కోరపల్లి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు గంగిశెట్టి మధురమ్మ మోమోరియాల్ ట్రస్ట్ ద్వారా గంగిశెట్టి జగదీశ్వర్ తమ తల్లిగారైన గంగిశెట్టి మధురమ్మ జ్ఞాపకార్థం పరీక్ష ప్యాడ్లను అందజేసారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేతిరి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జగదీశ్వర్ జిల్లాలోని అనేక పాఠశాలల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందజేస్తున్నారని ఇలా అందజేయడం అభినందనీయమని అన్నారు, అలాగే కోరపల్లి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేసాడు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి తో పాటు ఉపాధ్యాయులు రాజయ్య, శ్రీనివాస్, నరహరి, రవికాంత్ రాజు. పద్మ విజెందర్ రెడ్డి, శ్రీమన్, గురప్ప తదితరులు పాల్గొన్నారు .

## ఇల్లందకుంట పాఠశాలలో ఘనంగా క్రీడల నిర్వహణ



**జమ్మికుంట, డిసెంబర్ 1 (నినాదం):** పీఎం శ్రీ. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంటలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న బాల బాలికలకు కబడ్డీ, కోకో, వాలీబాల్, షాట్‌పుట్, రన్ మరియు వివిధ ఆటలను ఆడించడం జరిగినది. ఇందులో భాగంగా గెలు పొందిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల చేతుల మీదుగా గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్, బ్రాంచ్ మెడల్లని బహుకరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు తస్మిన్ నజ్మీన్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో క్రీడలు శారీరక దారుణ్యానికి మా నసిక ఉల్లాసానికి అలాగే విద్యాభ్యాసానికి సహకరిస్తాయని తెలియజేశారు .ఆటలతో పాటుగా చదువుపై కూడా శ్రద్ధ వహించాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యా యులు ఉపాధ్యాయులు సిహెచ్. వేణు, కే.సత్యం, ఎం.సమ్మిరెడ్డి, జి. అన్నపూర్ణ, ఏ. సురేష్, సిహెచ్. రామకృష్ణ, కే.శంకర్, ఎం.ఐలయ్య, యు.లక్ష్మీనాచారి, విశ్వతేజ పాల్గొన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, తెలంగాణ
02 డిసెంబర్ 2025
ninadam.in

# రైతులలకు ఇబ్బందుల్లేకుండా చూడాలి

## కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేయాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో సివిల్ సప్లై, ట్రాన్స్ పోర్ట్, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ, కోపరేటివ్, మార్కెటింగ్ శాఖల అధికారులతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరిత గతిన ధాన్యం కొనుగోళ్ల చేపట్టాలని అన్నారు. కొన్ని కొనుగోలు కేంద్రాలలో నిర్వాహకులు అందుబాటులో ఉండడం లేదని, ట్యాబ్ ఎంట్రీ చేసి నివేదికలు అందించే విషయం ఆలస్యం అవుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలలో అందుబాటులో లేని నిర్వాహకులను సస్పెండ్ చేస్తామని, అలాగే సంబంధిత అధికారులకు చర్యలు తప్పవని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల వద్ద సెంటర్ ఇంచార్జీలు కచ్చితంగా అందుబాటులో ఉండాలని, ప్రతి రోజు రిజిస్టర్లు లో నమోదు చేయాలని ఆదేశించారు. ధాన్యాన్ని ప్రతి రోజు తేమ శాతం పరీక్షించి రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. ఏ రోజు కారోజు కొనుగోలు చేసిన ధాన్యం ట్యాబ్ ఎంట్రీ చేయాలని తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ఐరిస్ ద్వారా ట్యాబ్ ఎంట్రీ చేయించుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు పై అన్ని శాఖల నుండి ప్రతి రోజు నివేదిక అందించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద బోర్డు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. 24 గంటలలో ట్యాబ్ ఎంట్రీ చేయాలని సెంటర్ల వారిగా, మండలాల వారిగా నివేదిక అందించాలని తెలిపారు.మండలాలలో మండల ప్రత్యేక అధికారులు తహసిల్దార్లు ప్రతి రోజు పర్యవేక్షణకు పంపిస్తానని ఆలసత్వం వహిస్తే కేంద్రాల ఇంచార్జీలను సస్పెండ్ చేస్థానాన్ని, అలాగే సంబంధిత శాఖల అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, పౌర సరఫరాల సంస్థ డిఎం రాములు, ఆర్టీఓ సంధాని, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, సహకార అధికారి వాలియా నాయక్, డిఆర్డిఓ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎయిడ్స్ వ్యతిరేక దినోత్సవం




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వైద్య ఆరోగ్యశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ వ్యతిరేక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ర్యాలీ నిర్వహించిన అనంతరం మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి అఖిల మాట్లాడుతూ ప్రస్తుతం ఎయిడ్స్ పట్ల ప్రజల్లో చాలా అవగాహన పెరిగిందని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో నిరంతరం ఎయిడ్స్ నివారణకై వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సిహెచ్ మధుసూదన్ , మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్ , ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ కిరణ్ కుమార్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పుప్పాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## షురూ అయిన నూతన మద్యం షాపులు





**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 01 (నినాదం):** తెలంగాణ ప్రభుత్వం టెండర్ల ద్వారా కేటాయించిన నూతన మద్యం షాపులను దక్కించుకున్న అదృష్టవంతులైన టెండర్ దారులు పూజలు నిర్వహించి మద్యం షాపులను ప్రారంభించారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ దుర్గా,కనకదుర్గ,7 హిల్స్,వారాహి,ఈగల్ వైన్స్ షాపులను టెండర్ దారులు ప్రత్యేక పూజలు కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా ప్రారంభాలు నిర్వహించారు.మద్యం టెండర్ దారులకు అధిక లాభాలు వచ్చే విధంగా తెలంగాణ ప్రభుత్వ ఆదాయం పెరిగే విధంగా చూడాలని దేవుని మొక్కుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు యుగంధర్ రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షులు రఘువీరా రెడ్డి,టౌన్ అధ్యక్షులు తాజుద్దీన్,నూకల అభినవ్ రెడ్డి,కాలం రవీందర్ రెడ్డి, నల్లు శ్రీకాంత్ రెడ్డి,శ్రీపాల్ రెడ్డి,గంధసిరి అంబరీష,అఫ్జల్,శ్రీనివాస్ రెడ్డి,రాంలాల్ నాయక్,గుగులోత్ వెంకన్న,సత్యనారాయణ రెడ్డి,హానీ7 నరేష్ రెడ్డి,గోల్డ్ షాప్ సతీష్,సత్తిరెడ్డి,చందు రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,బిక్షపతి,అలవాల ప్రజాపతి,లింగన్న ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతా ప్రమాణాలతో ధాన్యం కొనుగోలు చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లు రైతులు తీసుకువచ్చే ధాన్యంలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కొనుగోలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ సూచించారు. సోమవారం టేకుమట్ల, చిట్యాల మండలాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో జరుగుతున్న కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందిస్తున్న సేవలు, రికార్డు నిర్వహణపై సమగ్రంగా సమీక్షించారు. కొనుగోలు సంబంధించిన ప్రతి లావాదేవీని సరైన సీరియల్ నంబర్లతో, పారదర్శకంగా నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో నోటిస్ బోర్డును తప్పనిసరిగా ఏర్పాటు చేసి, కేంద్ర వివరాలు, కొనుగోలు సమాచారం, ధరలు మొదలైన వివరాలను రైతులకు స్పష్టంగా చూపించాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో ఇచ్చిన సూచనల ప్రకారం అన్ని రకాల రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. వ్యవసాయాధికారులు ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలను సందర్శించి, కొనుగోలు కార్యకలాపాలను పర్యవేక్షించి అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచించారు. తహసీల్దార్లు రోజూ కొనుగోలు కేంద్రాలను సందర్శించి, రైతులకు మరియు కేంద్ర సిబ్బందికి నాణ్యత ప్రమాణాలు, ప్రభుత్వ మార్గదర్శకాలు వివరించి, కొనుగోలు ప్రక్రియ ఎటువంటి అంతరాయం లేకుండా సాగేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించాలని, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, అలాగే ఓపిఎం ఎస్ ఎంట్రీలను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని ఆయన సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిర్దేశిత రైస్‌మిల్లులకు సమయానికి తరలించడం తప్పనిసరి అని, ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘించడం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీఎస్ఓ కిరణ్ కుమార్, టేకుమట్ల, చిట్యాల తహసీల్దారులు, వ్యవసాయ శాఖ అధికారులు, సివిల్ సప్లైస్ ఆర్ ఐ రెవెన్యూ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

## సోమ్లుతండకు సేవచేస్తా ఆశీర్వదించండి..



**నూతనకల్, డిసెంబర్ 1 (నినాదం):** మీలో ఒకరిగా,మీ కష్టాల్లో తోడుగా ఉంటా నన్ను మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించండి.త్వరలో జరగబోయే పల్లెపోరులో సర్పంచ్ గా గేలిపించాలని గుగులోతు రజిత తండ ప్రజలను విజ్ఞప్తి చేశారు... ఆమె మాట్లాడుతూ మన తండాను మండలంలో మొదటి స్థానంలో అభివృద్ధి చేపించి ఉండేటట్లు చర్యలు తీసుకుంటానని ఎన్ని కలహాలు,సమస్యలుఉన్నా మనమంతా ఒక కుటుంబ సభ్యులమని, ఐక్యమత్యంతో ముందుకు వెళ్దామని అన్నారు.

## గూడూరు కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా బొడ్డు నాగలక్ష్మి నామినేషన్ దాఖలు



**మిర్యాలగూడ డిసెంబర్ 1 (నినాదం):** గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా సోమవారం మిర్యాలగూడ మండలంలోని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గూడూరు సర్పంచ్ అభ్యర్థిగా బొడ్డు నాగలక్ష్మి సైదులు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలకు ముందు ప్రత్యేక పూజలు చేసిన తదుపరి ర్యాలీగా గ్రామపంచాయతీ కార్యాలయం చేరుకొని సర్పంచ్ అభ్యర్థిగా వార్డు సభ్యులు అభ్యర్థులుగా తమ తమ నామినేషన్లను రిటర్నింగ్ అధికారికి అందజేశారు.

## వామపక్ష, కాంగ్రెస్ అభ్యర్థి యాద్గార్ పల్లి సర్పంచ్ అభ్యర్థిగా జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి నామినేషన్ దాఖలు



**మిర్యాలగూడ డిసెంబర్ 1 (నినాదం) :** యాద్గార్ పల్లి గ్రామంలో వామపక్ష పార్టీలు, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గా జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఆయనతోపాటు 12 మంది వార్డు మెంబర్లు కు అభ్యర్థులుగా సోమవారంనామినేషన్ దాఖలు చేశారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి వస్కుల రవి, మాజీ సర్పంచి తాళ్లపల్లి రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహబూబ్ అలీ,వెంకటయ్య,గాయం రజిత, జొన్నలగడ్డ అరుంధతి, కనకంటి రామకృష్ణ, పాక మధు, గువ్వల నాగమణి, గువ్వల శేఖర్, చిమట అంజి,నక్కశీను,ముడుసు పుల్లయ్య, చిమట అంజి, నక్క శీను, మూసి పుల్లయ్య, సురేష్, జటవేణి ఎంకన్న, దుండిగాల రామకృష్ణ, వెంకన్న, లక్ష్మమ్మ, ఎల్లమ్మ, పుల్లమ్మ, నాగమణి, దేవకమ్మ, తోపాటు బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అన్నదానం



**కోదాడ/అనంతగిరి(నినాదం):** తెలంగాణ శబరిమలగా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి సూచనలతో 58 రోజులపాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు పేరుపేరునా ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు ధన్యవాదాలు తెలిపారు. 56 వ రోజు బుధవారం 140 పైగా అయ్యప్ప మాలదారులు పాల్గొని బిక్షను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి వాసు గురుస్వామి,పందిరి వీరయ,గాదం శ్రీను,పోలిశెట్టి నరసింహారావు, సాయి, కొమెర వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లి ఎంపీపీ పాఠశాలలో కిశోర రక్ష కార్యక్రమం



### విద్యార్థులకు వైద్య పరీక్షలు - ఉపాధ్యాయుల సక్రియ పాత్ర

**నల్లబెల్లి, డిసెంబర్ 1(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో కిశోర రక్ష కార్యక్రమం నల్లబెల్లి ఎంపీపీ పాఠశాలలో సోమవారం విస్తృతంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి అవసరమైన ఆరోగ్య సూచనలు అందించారు. ఈ కార్యక్రమాన్ని ప్రాథమిక పాఠశాల,ప్రధానోపాధ్యాయులు లడే రవీందర్ ఆధ్వర్యంలో సమర్థవంతంగా నిర్వహించారు. విద్యార్థుల ఆరోగ్య సమస్యలను గుర్తించి తగినదైన వైద్య సూచనలు ఇవ్వడానికి డాక్టర్ నిఖిల, హెల్త్ అసిస్టెంట్ మాధవి, ఏఎన్ఎంలు ఈ ఆరోగ్య శిబిరంలో పాల్గొన్నారు. వైద్య బృందం విద్యార్థుల హెమోగ్లోబిన్ స్థాయి, ఎత్తుబరువు, దృష్టి, సాధారణ ఆరోగ్య సమస్యలు వంటి పలు అంశాలను తనిఖీ చేసి, అవసరమైతే మందులు కూడా అందించింది. పెరుగుతున్న వయస్సులో పిల్లల ఆరోగ్య పరిరక్షణ ఎంతో ముఖ్యమని వైద్యులు ఈ సందర్భంగా తెలిపారు.కార్యక్రమం విజయవంతానికి పాఠశాల ఉపాధ్యాయులు శోభారాణి, రాంబాబు, బద్రీనాథ్, గోవర్ధన్, రవి సహకరించారు. విద్యార్థుల ఆరోగ్యంపై నిరంతరం దృష్టి పెట్టి ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని పాఠశాలప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## పారదర్శకంగా నామినేషన్ల ప్రక్రియను కొనసాగించాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి




**నల్లగొండ ప్రతినిధి డిసెంబర్ 1 (నినాదం) :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా రెండవ విడత ఎన్నికలు నిర్వహించనున్న మిర్యాలగూడ డివిజన్లోని పలు నామినేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం తనిఖీ చేశారు. దామర చర్ల మండల కేంద్రంలోని దామరచర్ల గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ నామినేషన్ వేసేందుకు చేసిన ఏర్పాట్లను, హెల్ప్ డెస్క్ ను, ఎన్నికల నోటిఫికేషన్ ప్రచురించింది లేనిది పరిశీలించారు. అలాగే గ్రామ పంచాయతీల రిజర్వేషన్ వివరాలను ఎంపీడీవో ద్వారా అడిగి తెలుసుకున్నారు .ఆ క్లస్టర్ లో ఇప్పటి వరకు వచ్చిన నామినేషన్ల వివరాలను, నామినేషన్ పత్రాలు, నామినేషన్ వేసేందుకు వచ్చే వారికి హెల్ప్ డెస్క్ ద్వారా అందిస్తున్న సమాచారం, నామినేషన్ వేసేటప్పుడు సమర్పించాల్సిన ధ్రువపత్రాలు, ఇతర అంశాలకు సంబంధించి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బ్యానర్, తదితర అంశాలన్నింటినీ జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వచ్చిన నామినేషన్లనింటిని ఎప్పటికప్పుడు స్కాన్ చేయడం, రిజిస్టర్లో నమోదు చేయడం, నామినేషన్ వివరాలను సకాలంలో డి పి ఓ జర్యాలయనికి పంపించడం,టి పోల్ లో అప్లోడ్ చేయడం లాంటివి జాప్యం లేకుండా చేయాలని ఈ సందర్భంగా ఆమె ఇబ్బందిని ఆదేశించారు .నామినేషన్ స్వీకరించే గదిలో డిజిటల్ క్లాక్, 100 మీటర్ల పరిధిలో బందోబస్తు, ఓటరు జాబితా ప్రచురణ తదితర అంశాలను కూడా ఆమె పరిశీలించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దామరచర్ల మండలం ఎంపీడీవో, ఎంపీఓ, ఆర్ఓ తదితరులు ఉన్నారు.

## చనుపల్లి సర్పంచ్ అభ్యర్థిగా భూపాల్ రెడ్డి నామినేషన్



**కోదాడ/అనంతగిరి (నినాదం):** రెండవ విడత ఎన్నికలలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ తరపున అనంతగిరి మండలం చనుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నల్ల భూపాల్ రెడ్డి సోమవారం తన నామినేషన్ వేశారు. నామినేషన్ పత్రాలను పాలారం క్లస్టర్ పరిధిలో రిటర్నింగ్ అధికారికి కి అందించారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని, గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామానికి చెందిన నాయకులు పాల్గొన్నారు.

**స్వతంత్ర అభ్యర్థిగా నాగరాజు...**

అనంతగిరి మండలం పాలవరం తండా గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా భూక్య నాగరాజు ఇండిపెండెంట్గా తన నామినేషన్ దాఖలు చేశారు. పాలవరం క్లస్టర్ పరిధిలో నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందించారు. ప్రజా సేవ చేసేందుకు ప్రజల అవకాశం ఇవ్వాలని కోరారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలంతా..

# సైనికుల్లా పని చేయాలి

### బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు గుర్రం జలంధర్



**మునుగోడు డిసెంబర్1( నినాదం):** జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలంతా పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకు సైనికుల పనిచేయాలని బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు గుర్రం జలంధర్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని రాజీవ్ నగర్ గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జీడిమెట్ల జలంధర్.వార్డు అభ్యర్థి గుర్రం రవి ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీ హాయంలోనే అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయని, అన్ని వర్గాల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి నేటి వరకు ప్రజలపై అనేకం భారం మోస్తున్నరని ఆయన విమర్శించారు. గ్రామాలలో కనీస సౌకర్యాలు లేక ఎన్నో ఇబ్బందులకు ప్రజలు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాల నుండి స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించకుండా. ప్రజల జీవితాలతో చెలగాటమాడిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలందరూ ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. ఈ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో, రూపని నాగరాజు గుర్రం వెంకటేశ్వర్లు, ఆలకుంట్ల శ్రీను, పులేందర్, సైదులు. ఇద్దయా, శ్రీను,జానీ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా నామినేషన్‌ల ప్రక్రియ...

### అధికారులు సమన్వయంతో పని చేయాలి

### జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రెండో సాధారణ గ్రామ పంచాయితీ ఎన్నికలు–2025లో నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, వేగంగా, ఎటువంటి అవాంతరాలు లేకుండా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. సోమవారం భూపాలపల్లి మండల పరిధిలోని కమలాపూర్, ఆముదాలపల్లి, రాంపూర్, గొల్లబుద్ధారం, లంబాడి తండా 'బి', దూదేకులపల్లిలలో నామినేషన్ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ స్వీకరణ, రికార్డు నమోదు, సాంకేతిక సౌకర్యాలు, అభ్యర్థుల సౌకర్యాల ఏర్పాట్లను సమీక్షించారు. రిజిస్టర్ లో నామినేషన్ నమోదులు తేది, సమయం, క్రమ సంఖ్యను పరిశీలించారు. రెండో విడతకు మంగళవారం నామినేషన్ దాఖలు కోసం చివరి రోజుకావడంతో అధిక సంఖ్యలో అభ్యర్థులు వచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని రిటర్నింగ్ అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అభ్యర్థుల వివరాలను తక్షణమే టి పోల్ లో అప్లోడ్ చేయాలని, అప్లోడ్ ప్రక్రియలో ఎటువంటి అంతరాయం లేకుండా అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ప్రతీ దశను బాధ్యతతో, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిడిఓ తరుణి ప్రసాద్, రిటర్నింగ్ అధికారులు సదానందం అనిల్ కుమార్, ఎంపిఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులులైన వేళ

### మాంటిస్సోరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

### విద్యార్థులు చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

### కరస్పాండెంట్ గాస్పెర్




**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 01 (నినాదం):** విద్యార్థులు చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మాంటిస్సోరీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ గాస్పెర్ అన్నారు.పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి అందరిని ఆకట్టుకున్నారు.కృషి,పట్టుదల, క్రమశిక్షణ ఉంటే జీవితంలో సాధించలేనిది ఏదీ ఉండదని కరస్పాండెంట్ గాస్పెర్ విద్యార్థులకు సూచించారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. విద్యార్థులు డీఈవో,ఎంఈఓ, డాక్టరు గా విధులను నిర్వహించి ఎంతోగానో సంతోషించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లిమి,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షుడిగా పాశం సంజయ్ బాబు



**మునుగోడు, డిసెంబర్ 1 (నినాదం):** యాదాద్రి భువనగిరి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన పాశం సంజయ్ బాబు ముదిరాజ్ ని సోమవారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో, పాశం సంజయ్ బాబు కి కాంగ్రెస్ నాయకులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, మునుగోడు ఎన్నికల ఇన్చార్జ్ పబ్బు రాజు గౌడ్, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, మొగుదాల రమేష్ గౌడ్, కాసర్ల శ్రీనివాసరెడ్డి, బత్తుల విప్లవ కుమార్, గోపన బోయిన మహేష్ యాదవ్, వీరమల్ల సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 4 హౌస్‌ల విభజనతో విద్యార్థులకు మేలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- 100 శాతం పన్ను వసూలు పై అధికారులు దృష్టి సారించాలి





**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్ 01(నినాదం):** పాఠశాలల్లోని విద్యార్థులను 4 హౌస్ లో కింద విభజించడంతో వారికి మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం పెద్దపల్లి పట్టణంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. పెద్దపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల,జిల్లా గ్రంథాలయం, పురపాలక భవనం, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు.మున్సిపల్ ఆఫీసులో పట్టణ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వ విద్య సంస్థల్లో పిల్లలను 4 హౌసెస్ గా విభజించామని,రెడ్ హౌస్ కు అబ్దుల్ కలాం పేరు, గ్రీన్ హౌస్‌కు శకుంతల దేవి, బ్లూ హౌస్ కు సి.వి.రామన్, యేల్లో హౌస్ కు రవీంద్రనాథ్ ఠాగూర్ పేరు పెట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పిల్లలు వ్యక్తిత్వ వికాసం పెంచేందుకు, నాయకత్వ లక్షణాలు ఇంప్రూవ్ చేసేందుకు ఈ హౌస్ ల మధ్య వ్యాసరచన పోటీలు,క్విజ్ కాంపిటీషన్,క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు.పెద్దపల్లి జెడ్పిహెచ్ఎస్ బాలురు పాఠశాలలో ముందుగా నాలుగు హౌస్ లను ఏర్పాటు చేసిన పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. పాఠశాలకు విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరు కావాలని, సమయపాలన పాటించాలని కలెక్టర్ తెలిపారు.4 హౌస్ ల వ్యవస్థ ద్వారా పిల్లలతో మొక్కల పెంపకం వంటి సమాజ బాధ్యత సేవ కార్యక్రమాల వైపు కూడా దృష్టి సారించాలని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా గ్రంధాలయాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ పాఠకులకు అవసరమైన వసతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయంలో పాఠకులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ పోటీ పరీక్షలకు బాగా సన్నద్ధం కావాలని కలెక్టర్ పేర్కొన్నారు. పెద్దపల్లి పట్టణ పరిధిలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద మంజూరై పెండింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.పట్టణంలో పాత నీటి ట్యాంకరు కూలుస్తున్న విషయం ప్రజలకు తెలియజేయాలని,నూతన వాటర్ టాంకర్ నిర్మించే వరకు త్రాగునీటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మార్చి 31 నాటికి పెద్దపల్లి పట్టణంలో ఆస్తి పన్ను,ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్, నీటి పన్ను,ఇతర పన్నుల సేకరణ నిర్దేశిత లక్ష్యం ప్రకారం 100 శాతం వసూలు చేయాలని అన్నారు.తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని, బహిరంగ ప్రదేశాలు చెత్త వేస్తే భారీ జరిమానాలు విధించాలని అన్నారు.అనంతరం ఆర్డిఓ కార్యాలయం వద్ద నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించి,పాత ట్యాంకర్ కూల్చివేత, నూతన ట్యాంకర్ నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డిఓ గంగయ్య,పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,ఎం. ఈ.ఓ. సురేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు తల్లిదండ్రులే ఆది గురువులు

- నోబెల్ పాఠశాల కరెస్పాండెంట్ మోహన్ రాజా




**పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్01 (నినాదం):** విద్యార్థులకు తల్లిదండ్రులే ఆది గురువులని నోబెల్ పాఠశాల కరెస్పాండెంట్ ఎర్రోజు మోహన్ రాజా అన్నారు.పెద్దకల్వలలోని పాఠశాల ఆవరణలో సోమవారం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో భాగంగా పిల్లల్ని పెంచడంలో తల్లి దండ్రుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన,ఉపన్యాస పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా మోహన్ రాజా మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో విద్యార్థులను భాగస్వాములను చేయడానికి ఉపాధ్యాయులతో పాటు తల్లి దండ్రుల పాత్ర ఎంత గానో దోహద పడుతుందని అన్నారు.తల్లిదండ్రులు వారివారి మనోగతాలను ఇలాంటి వేధికల మీద పంచుకోవడం వల్ల ఇతరుల జీవితాలు ప్రభావితమవుతాయని ధీమా వ్యక్తం చేశారు.అంతకుముందు పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు తమ సూచనలు సలహాలను అందించారు. అనంతరం పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందించారు.ఈ సమావేశంలో పాఠశాల సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్య పరిరక్షణ కోసం లయన్స్ క్లబ్ నిరంతర కృషి

- కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి



**కోరుట్ల, డిసెంబర్ 1(నినాదం):** ప్రజారోగ్య పరిరక్షణ కోసం లయన్స్ క్లబ్ నిరంతర కృషి చేస్తుందని కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి అన్నారు. కోరుట్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం పద్మశాలి భవనం లో 65 మందికి కంటి పరీక్షలు నిర్వహించి వారిలో 22 మంది మోతె బిందు సమస్యతో బాధ పడుతున్నట్లుగా గుర్తించారు. ఉచిత శస్త్ర చికిత్స కోసం రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. ఒక్కొక్కరికి రూ.20వేల విలువ సర్జరీల ఉచితంగా చేయించి శస్త్ర చికిత్స అనంతరం వీరిని 3న ఉదయం తిరిగి కోరుట్లకు భద్రతగా తీసుకురానున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్‌రెడ్డి, కార్యదర్శి ఏలేటి లక్ష్మారెడ్డి, కోశాధికారి నల్ల గంగాధర్, లయన్స్ గుంటుక చంద్రప్రకాశ్, గుంటుక సురేష్ బాబు, అజయేంధర్ రావు, ఆడెపు మధు,అల్లాడి ప్రవీణ్, ఉషాకిరణ్, మంచాల జగన్, స్వరాజ్, గుణాకర్ రెడ్డి, మండలోజు రవీంధర్, కల్లెం గంగారెడ్డి, బెజ్జంకి శ్రీనివాస్ రావు, భూంరెడ్డి పాల్గొన్నారు. ప్రజా సేవే లయన్స్ లక్ష్యంగా ప్రజలకు ఆరోగ్య సంరక్షణకు పునరంకితమై పని చేస్తామని లయన్స్ క్లబ్ నిర్వాహకులు పేర్కొన్నారు.

## కలెక్టరేట్ పరిపాలన అధికారిగా బాధ్యతలు స్వీకరించిన బండి ప్రకాష్



**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్ 01(నినాదం):** కలెక్టరేట్ పరిపాలన అధికారిగా సోమవారం రోజున బండి ప్రకాష్ బాధ్యతలు స్వీకరించారు.కలెక్టరేట్ పరిపాలన అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను మర్యాద పూర్వకంగా కలిశారు.

## ఎన్నికల విధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- పంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, డిసెంబర్ 1(నినాదం):** ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, ఎన్నికల విధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. తిమ్మాపూర్ మండలంలోని నుస్తులాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నుస్తులాపూర్, రామకృష్ణ కాలనీ, ఇందిరానగర్ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ప్రక్రియను, కొత్తపల్లి గ్రామపంచాయతీలో కొత్తపల్లి, రేణిగుంట పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియను కలెక్టర్ తనిఖీ చేశారు. నామినేషన్ పత్రాలను, రిజిస్టర్లను పరిశీలించారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. సర్పంచ్ అభ్యర్థి, వార్డు సభ్యుల నామినేషన్ దాఖలును రోజు వారిగా ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. అభ్యర్థుల అన్ని వివరాలు నామినేషన్ పత్రాలలో పూర్తిగా నమోదు చేసేందుకు హెల్ప్ డెస్క్ లో అవగాహన కల్పించాలని, సందేహాలు నివృత్తి చేయాలని అన్నారు. ప్రతి చిన్న అంశాన్ని అనుమానాలకు తావు లేకుండా పూర్తి స్థాయిలో అభ్యర్థులకు వివరించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్ర స్థాయిలో ఎన్నికల సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని ఆదేశించారు.

## అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ ఐపీఎస్‌కు ఘన వీడ్కోలు

- కొత్తగూడెం బదిలీ సందర్భంగా సత్కరించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్
- భవిష్యత్తులో మరింత ఉన్నత సేవలు అందించాలని ఎస్పీ ఆకాంక్ష




**నిర్మల్ ప్రతినిధి, (భైంసా) డిసెంబర్ 1(నినాదం):** భైంసా అడిషనల్ ఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న అవి నాష్ కుమార్ ఐపీఎస్‌కు కొత్తగూడెం బదిలీ అయిన సందర్భంగా, నిర్మల్ జిల్లా పోలీస్ క్యాంపు కార్యాలయంలో నిన్న జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

"అవినాష్ కుమార్ ఐపీఎస్ భైంసా సబ్ డివిజన్ ప్రాంతంలో అత్యంత నిబద్ధతతో, ప్రజలతో సాన్నిహిత్యంగా పనిచేశారు. భవిష్యత్తులో కూడా ఇదే క్రమంలో ఉత్తమ సేవలందించి పోలీసులు శాఖకు మరింత గౌరవం, మంచి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నాను," అని తెలిపారు.అవినాష్ కుమార్ ఐపీఎస్ మాట్లాడుతూ "ఎస్పీ మేడం నాకు ఎంతో మార్గదర్శనం చేశారు. మేడమ్ వద్ద పని చేయడం ద్వారా అనేక విషయాలు నేర్చుకున్నాను. నేర్చుకున్న అను భవాలను కొత్త బాధ్యతల్లోనూ కొనసాగించి, మరింత శ్రద్ధతో పని చేస్తాను" అని తెలిపారు. ఈ వీడుకోలు సమావేశంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్‌తో పాటు భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ ఐపీఎస్,నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన, ఇన్స్పెక్టర్లు, ఆర్ ఐ లు,ఎస్ఐ లు, ఆర్ ఎస్ ఐ లు ఉన్నారు.

## మల్లాపూర్ ఏడీఇగా జక్కుల అమరేందర్





**మల్లాపూర్, డిసెంబర్ 1(నినాదం):** మల్లాపూర్ ఏడీఇగా జక్కుల అమరేందర్ సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. టీజీ ఎన్ పీడీసీఎల్ ప్రమోషన్లలో భాగంగా, మెట్‌పల్లి టౌన్-1లో ఏఇగా పని చేస్తున్న జక్కుల అమరేందర్ సోమవారం మల్లాపూర్ విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజినల్ ఇంజినీర్‌గా అధికార బాధ్యతలు స్వీకరించారు. నూతన ఏడీఇగా బాధ్యతలు చేపట్టడానికి వచ్చిన జక్కుల అమరేందర్ ను మల్లాపూర్ సబ్ డివిజన్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విభాగాల అధికారులు అభినందిస్తూ పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఏడీఇగా బాధ్యత చేపట్టిన అమరేందర్ మాట్లాడుతూ మల్లాపూర్ సబ్ డివిజన్ లో విద్యుత్ సేవలను మరింత బలోపేతం చేయడం, వినియోగదారుల సమస్యల త్వరితగతిన పరిష్కరించడం, నాణ్యత ప్రమాణాలతో పని చేయడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. సబ్ డివిజన్ అభివృద్ధి కోసం సమష్టిగా కృషి చేస్తామన్నారు. వినియోగదారుల, ప్రజా, సహచర సిబ్బంది సహకారాన్ని కొనసాగించాలని కార్యాలయ కార్యకలాపాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడమే ధ్యేయమని పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతల్లో విజయాలు సాధించాలని అమరేందర్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి కోమిటిరెడ్డిని భర్తరఫ్ చేయాలి

- అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం ప్రతినిధులు



**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్ 01(నినాదం):** మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలని అఖిల భారత యాదవ యువజన సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా కేంద్రంలోని యాదవ భవన్లో జిల్లా అధ్యక్షుడు అట్ల సాగర్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన పత్రిక సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంధనవేణి రాజేందర్ యాదవ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చీలారపు పర్వతాలు యాదవ్,యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవులు మాట్లాడుతూ,నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం ఎల్లమ్మ గూడెం గ్రామంలో యాదవ కుటుంబంకు చెందిన మామిడి లక్ష్మి, మామిడి గిరి యాదవులపై మంత్రి అనుచరుడు ఉట్కూరి సందీప్ ప్రవర్తించిన అనాగరిక ఘటనను ముక్తకంఠంతో ఖండిస్తున్నామన్నారు.నిందితులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించకుంటే యాదవుల తరఫున పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టి, వారికి బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఇట్టి సంఘటనలను ప్రోత్సహిస్తున్న ఆ జిల్లా మంత్రి కోమిటిరెడ్డి వెంకటరెడ్డిని వెంటనే మంత్రి వర్గం నుంచి భర్తరఫ్ చేయాలని, పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీని,రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే ఏ సంఘటనలకు పాల్పడతారో ఆ సంఘటనలతోటే వారికి ప్రతి చర్యగా బుద్ధి చెప్తామని హెచ్చరించారు.ఈ అవమాన సంఘటనకు బాధ్యత వహించి ఆ అభ్యర్థిని ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ప్రకటించాలని కోరారు. రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా యాదవులు ఎదుగుతున్న క్రమాన్ని తట్టుకోలేక ఇలాంటి చిల్లర ఘటనలకు పాల్పడుతున్నారని ఇకముందు ఏ సందర్భంలో అయినా ఎవరైనా ఇలాంటి దాడులకు పాల్పడితే అదే దాడితో వారికి బుద్ధి చెప్తామని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పోసాని శ్రీనివాస్ యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని లక్ష్మణ్ యాదవ్, జిల్లా కార్యదర్శి దారవేణి పోచం యాదవ్, మంద భాస్కర్ యాదవ్, రామగుండం యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రాజేష్ యాదవ్, గౌర్రెల కాపరుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు దాడి చంద్రమౌళి యాదవ్, యువజన విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తమ్మినవేని కుమార్ యాదవ్ ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, జిల్లా నాయకులు దారవేణి రాజు యాదవ్, గట్టయ్య యాదవ్ ,కేశవులు యాదవ్, సత్యం యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాయత్రిలో భగవద్గీత దినోత్సవ వేడుకలు




**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్ 01(నినాదం):** గాయత్రి విద్యానికేతన్ పాఠశాలలో భగవద్గీత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.సోమవారం భగవద్గీత దినోత్సవ వేడుకల సందర్భంగా గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ దేవి ప్రారంభించారు.ఈ కార్యక్రమం భక్తి, ధర్మం జ్ఞానం, విలువలతో నిండిపోయిందని వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు భగవద్గీత6వఅధ్యాయాన్ని పూర్తిగా చదివి, శ్లోకాలను శుద్ధోచ్ఛరణతో పారాయణం చేశారు. శ్లోకాల భావం పిల్లలలో ధర్మబోధ, నియమం, ధైర్యం, నైతిక విలువలను పెంపొందించేలా మార్గనిర్దేశనం చేసింది.తెలుగు ఉపాధ్యాయు రాలు సృజన భగవద్గీతలోని ముఖ్య సారాంశాన్ని పిల్లలకు అర్థమయ్యే రీతిలో వివరించారు. శ్రీకృష్ణ భగవానుడు చెప్పిన సనాతన ధర్మం, మనిషి జీవితంలో కష్టాలనుఎలాఎదుర్కోవాలి,ఎలాగుణాలను అలవర్చుకోవాలి, ఎలా ధర్మపథంలో నిలబడాలనే సందేశాలను సమగ్రంగా వివరించారు.పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక నిజ జీవితంలో జరిగిన ఒక ప్రేరణాత్మక కథ ద్వారా సనాతన ధర్మం అర్థం, దాని విలువ, మరియు పిల్లలు పాటిం చాల్సిన సత్యం, దయ, క్రమశిక్షణ, వినయం వంటి గుణాలను వివ రించారు. పిల్లల్లో శ్లోకాలు నేర్చుకునే ఉత్సాహాన్ని అభినం దిస్తూ,శ్లోకాలు నేర్చుకునే పిల్లలు విలువలను ఆచరిస్తూ వెలుగులు నింపే పౌరులుగా ఎదుగు తారని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని పర్వదినాన్ని విజయవంతంగా మార్చారు. భగవద్గీత బోధనలు విద్యార్థుల ఆత్మవిశ్వాసం, నైతికత, వ్యక్తిత్వ వికాసానికి ఎంతో తోడ్పడతాయని వారు అభిప్రాయపడ్డారు. పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

- పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే



**పెద్దపల్లి రూరల్,డిసెంబర్ 01(నినాదం):** కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి.వీరిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారణంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి స్వగ్రామం కాసులపల్లి లో సుమారు 100 మంది బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బి.ఆర్.ఎస్ వీడి కాంగ్రెస్ లో మాజీ ఎమ్మెల్యే సొంత గ్రామం నుండే చేరు తుండడంతో నియోజకవర్గంలోని గ్రామాలలో బి. ఆర్.ఎస్ ఉనికి కోల్పోతుందని పలువురి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## 10 మంది అధికారులకు షోకాజ్ నోటీసులు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 1 (నినాదం):** ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి గైర్హాజరైన 10 మంది అధికారులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు.పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఈ 10 మంది అధికారులు హాజరు కాకపో వడం పట్ల కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల విధులు అత్యంత కీల కమైనవని, వాటిని సమర్థవంతంగా నిర్వహించేందుకు శిక్షణా తరగతులు తప్పనిసరి అని స్పష్టం చేశారు.శిక్షణకు గైర్హాజరైన అధికారులపై ఎందుకు కఠిన చర్య లు తీసుకోకూడదో వెంటనే లిఖిత పూర్వకంగా సమాధానం ఇవ్వాలని షోకాజ్ నోటీసుల్లో జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## సోనియా గాంధీతోనే తెలంగాణ వచ్చింది

- పార్టీ బలోపేతం కోసం గ్రామస్థాయి వరకు చర్యలు చేపట్టాలి
- జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షుల ప్రమాణ స్వీకారంలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 1 (నినాదం) :** కేసీఆర్ చేసిన దీక్ష వల్ల తెలంగాణ రాలేదని సోనియా గాంధీ వల్ల తెలంగాణ రాష్ట్రం వచ్చిందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం నిజామాబాద్ జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ ఆలీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ దీక్షా దివాస్ చేసిన మాజీ ఎమ్మెల్యేకు జిల్లాలో ఏం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లపై ఎంతో శ్రమించి తీసుకువస్తే బీజేపీ నేతలు అడ్డుకున్నారని మండిపడ్డారు. బీజేపీ నేతలకు జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో డిపాజిట్ కూడా దక్కలేదని ఎద్దేవా చేశారు. రాబోయే రోజుల్లో బీజేపీకి తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ భవిష్యత్తు లేదని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలే విజయం సాధిస్తారని పేర్కొన్నారు. ఇప్పటికే గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అభివ%-%ద్ధికి ప్రజలు ఆకర్షితులై పలువురినిఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు. జిల్లా అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ద%-%ష్టి పెడుతున్నారు. ఎన్నికల్లో పేర్కొన్న హామీలు, ఆరు గ్యారెంటీలు ప్రభుత్వం అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే జిల్లాకు 35 ఏళ్ళ కళ అయిన ఇంజనీరింగ్ కళాశాల తీసుకువచ్చామనితెలిపారు. తన స్వగ్రామంలో రహత్ నగర్ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం 11 ఎకరాలను దానం చేశానని తెలిపారు. గత పది సంవత్సరాల కాంగ్రెస్ కష్టకాలంలోనూ జిల్లా అధ్యక్షుడిగా మానాల మోహన్ రెడ్డి, నగర అధ్యక్షులుగా కేశ వేణులు పార్టీకి అండగా నిలబడి క్యాడర్ ను కాపాడరని గుర్తు చేశారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కాటిపల్లినగేష్ రెడ్డి, నగర అధ్యక్షులుగా బొబ్బిలి రామకృష్ణలు ప్రమాణస్వీకారం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు తమకు పదవులు కేటాయించారని, ఎన్నికల్లో గెలిచి పార్టీకి గిఫ్ట్ గా ఇస్తామని వారు పేర్కొన్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, ఆకుల లలితతో పాటు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు మానాల మోహన్ రెడ్డి, తాహెర్ బిన్ హందాన్, అన్వేష్ రెడ్డి, మాజీ మేయర్ ధర్మపురి సంజయ్, అంతిరెడ్డి రాజారెడ్డిలు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరం

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ



**కరీంనగర్, డిసెంబర్ 1(నినాదం):** మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ, అడ్వర్స్ ఈవెంట్ ఫాలోయింగ్ ఇమ్మునైజేషన్ గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం, లింగ ఎంపిక నిషేధ చట్టం 1994, రూల్స్ యొక్క జిల్లా అడ్వైజరీ కమిటీల సమావేశము జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారి చాంబర్లో జరిగింది.ఈ కమిటీల సమావేశంలో జిల్లాలో లింగ నిర్ధారణ నిషేద చట్టం అమలు తీరును సమీక్షించడం జరిగింది. లింగ ఎంపిక నిషేధ చట్టాన్ని అతిక్రమించిన, ఏడు స్కానింగ్ సెంటర్లకి షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ చట్టం ప్రకారం స్కానింగ్ సెంటర్లు, గర్భంలోని పిండం అడ లేదా మగ శిశు వు. అని గర్భిణీకి కాని, వారి యొక్క కుటుంబ సభ్యులకు తెలియపరచడం ఈ చట్ట రీత్యా నేరం. ఎవరైనా ఈ చట్టాన్ని అతిక్రమించిన యెడల చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోబడును. ఎవరైనా ఈ చర్యలకు పాల్పడుతున్న వారి యొక్క సమాచారాన్ని, నేరుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని టోల్ ఫ్రీ నంబర్ 9849902501 ద్వారా గాని, స్వయంగా గాని తెలియజేయాలని, తెలియజేసిన వారి యొక్క సమాచారాన్ని గోప్యంగా ఉంచబడుతుందని జిల్లాలో గల అనుమతి పొందిన స్కాన్నింగ్ సెంటర్లును స్పెషల్ డ్రైవ్ ద్వారా నిరంతరాయంగా తనిఖీ చేస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ తెలిపారు.మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ కమిటీ సమావేశంలోగర్భ స్రావాలు చేయడం గురించి చర్చిస్తూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చే రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కలిగిన సంబంధిత గైనకాలజీ డాక్టర్ మాత్రమే నిబంధనలకు లోబడి చేయవలసి ఉంటుందని ఇలాంటి రిజిస్ట్రేషన్ పొందిన హాస్పిటల్ లు జిల్లాలో 48 ఉన్నాయని తెలిపారు. ఎంటిపీ రిజిస్ట్రేషన్ లేని హాస్పిటల్ లో చేయకూడదని కమిటీలో దానికి సంబంధించిన విధివిధానాల గురించి చర్చించడం జరిగింది. ఏ ఈ ఎఫ్ ఐ కమిటీ సమావేశంలో పిల్లలక్ వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చిన తర్వాత ఏదైనా ప్రతికూల సంఘటనలు జరిగి అనారోగ్యము ఏర్పడినట్లైన దాని గురించి విధి విధానాల గురించి చర్చించడం జరిగింది ఇలాంటి కేసు ఒకటి దాని గురించి కమిటీలో చర్చించడం మరిగింది. కార్యక్రమములో కమిటీ సభ్యులు డిఐఓ డాక్టర్ సాజిద డా. సన జవేరియా , ఎంపిహెచ్చె చఓడి గైనకాలజిస్ట్ వైద్యులు, పీడియాట్రిక్ వైద్యులు, డెమో రాజగోపాల్, హెల్త్ ఎడ్యుకేటర్ సరస్వతి, సూపర్వైజర్ సయీద్ సాబీర్, డాటా ఎంట్రీ రమేశ్ పాల్గొన్నారు.

# చిన్నారిని అమానవీయంగా దండించిన ఆయా



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి





- పాఠశాల గుర్తింపును రద్దుచేసి కఠిన చర్యలు తీసుకోవాలని యూఎస్ఎఫ్ఐ నేతలు ధర్నా
- వార్త కథనాలతో కదిలిన విద్యాశాఖ యంత్రాంగం
- పూర్ణిమ స్కూలును సీజ్ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి
- ఈ ఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక చట్టం తేవాలని ప్రభుత్వాన్ని కోరిన విద్యా అభిమానులు

**కుత్బుల్లాపూర్, డిసెంబరు 1 (నినాదం)**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం డివిజన్ షాపూర్ నగర్ లోని పూర్ణిమ హైస్కూల్లో ఓ చిన్నారిని పాఠశాలలో పనిచేస్తున్న ఆయా అమానవీయంగా దండించిన ఘటన పలువురిని కలిసి వేసింది. ఈ దారుణమైన ఘటనను పాఠశాల వద్ద ఉన్న భవనంపై నుంచి ఓ యువకుడు రహస్యంగా వీడియో తీసి వైరల్ చేయడంతో వెలుగులోకి వచ్చింది. పూర్ణిమ స్కూల్లోనే ఆయా చిన్నారిని దండించిన తీరుతో తీవ్ర అనారోగ్యానికి గురి కావ డంతో చిన్నారి తల్లిదండ్రులు ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. ఈ విషయంపై మీడియా అం దించిన కథనాలతో జిల్లా విద్యాశాఖ యంత్రాంగం కదిలింది. సోమవారం షాపూర్ నగర్ లోని పూర్ణిమ హైస్కూల్ వద్దకు వచ్చి చిన్నారిపై జరిగిన దాడి ఘటనపై ఆరా తీశారు. వాస్తవాలు గ్రహించిన జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి, మండల విద్యాశాఖ అధికారి జమున పూర్ణిమ హైస్కూల్ ను సీజ్ చేశారు. పూర్ణిమ స్కూల్లో జరిగిన ఘటనను పలువురు విద్యాభిమానులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రంగా ఖండిస్తున్నారు. పాఠశాల నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ ఇంతటి దారుణ ఘటనలకు పాల్పడిన ఆయాపై, నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాల యాజమాన్యం పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. చిన్నారిపై జరిగిన ఘటనను నిరసిస్తూ యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ లోని పూర్ణిమ స్కూల్ ముందు పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి బ్యాగారివెంకటేష్ మాట్లాడుతూ జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధి లోని షాపూర్ నగర్‌లో ఓ ప్రైవేటు పాఠశాలలో నర్సరీ విద్యార్థిని పట్ల ఆయా అమానవీయంగా ప్రవర్తించింది. తల్లిలా లాలించవలసిన ఆయా మానవత్వాన్ని మరిచి చిన్నారిని తీవ్రంగా దాడి చేసి కాలుతో తొక్కుతూ కర్కశంగా కొట్టింది. చిన్నారిపై ఆయా చేసిన దాడితో నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ పిల్లలను పాఠశాలలకు పంపించాలంటేనే తల్లిదండ్రులు భయకంపితులవుతున్నారని పేర్కొన్నారు. అమానవీయంగా దాడికి గురైన చిన్నారి కుటుంబానికి న్యాయం జరగాలని, పాఠశాల యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో పూర్ణిమ పాఠశాల యాజమాన్యం పై, దాడికి పాల్పడిన ఆయా పైన క్రిమినల్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సిఐ మల్లేష్ కు వినతిపత్రం అందజేశారు. పూర్ణిమా స్కూల్లో నర్సరీ చదువుతున్న చిన్నారిపై జరిగిన దాడి ఘటనకు సంబంధించి వీడియోలు వైరల్ కావడం, మీడియాలో కథనాలు ప్రచురితం కావడంతో జీడిమెట్ల పోలీసులు ఆయాను, పాఠశాల యాజమాన్యంను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కథనాలు వినిపిస్తున్నాయి.

ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు యం. చంద్రకాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు ఖుషి,నవదీప్, జిల్లా సహాయ కార్యదర్శి ధర్మ, యాదగిరి నాయకులు ప్రవీణ్, భాను తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ విజయవంతం చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ ను విజయవంతం చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారి ఎం రాజేందర్ అన్నారు ఈ నెల 5 6 తేదీలలో పాత శాంతి నికేతన్ (బిట్స్ పాఠశాల )లో రెండు రోజుల పాటు నిర్వహించే ఇన్స్పైర్ సైన్స్ ఫేర్ విజయవంతం కోసం సైన్స్ ఫేర్ కన్వీనర్లు కో కన్వీనర్స్ తో సన్నాహక సమావేశంను బిట్స్ స్కూల్ లో నిర్వహించారు. ఇన్స్పైర్ ప్రాజెక్ట్స్ ఎక్స్బిట్స్ ప్రదర్శించాలని మొత్తం ఏడు అంశాలలో జూనియర్ సీనియర్ విభాగాల్లో నమోదు చేయాలని ఆయా కమిటీల కన్వీనర్స్ కో కన్వీనర్స్ సమర్థవంతంగా పని చేసి విజయవంతం చేసి జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి, ఏఎంఓ పింగిలి విజయ పాల్ రెడ్డి, డిసిఈబి కార్యదర్శి చంద్ర శేఖర్, భూపాల్ పల్లి ఎంఈఓ దేవా నాయక్, బిట్స్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, చల్లా కిషన్ రెడ్డి, ఆయా మండలాల ఎంఈఓలు గెజిటెడ్ హెచ్ ఎం లు టీచర్లు పాల్గొన్నారు.







# అవకాశం కల్పిస్తే దివ్యాంగులు రాణిస్తరు

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

అవకాశాలు కల్పిస్తే దివ్యాంగులు అన్ని రంగాలలో రాణిస్తారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం మహిళా, శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలను జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన జెండా ఊపి క్రీడలను ప్రారంభించారు. అనంతరం వివిధ విభాగాలలో దివ్యాంగులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులలో ఉన్న ప్రతిభ, నైపుణ్యాలకు వేదిక కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం కోసం వివిధ పథకాలు అమలు చేస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి మల్లేశ్వరి, జిల్లా క్రీడా శాఖ అధికారి రఘు తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరులో తట్ట మన్ను తీయలే

## చూసుకోని ముర్వ .. చెప్పుకుని ఏడ్వ అన్నట్లుంది పాలమూరు పరిస్థితి

### పాలమూరు బిడ్డనని చెప్పుకోవడం తప్ప రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా చేసింది ఏం లేదు

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మండిపాటు

**వనపర్తి ప్రతినిధి, డిసెంబరు 1 (నినాదం)**



పాలమూరులో తట్ట మన్ను తీయలే.. చూసుకొని మరువ.. చెప్పుకొని ఏడవ అన్నట్లుంది పాలమూరు పరిస్థితి అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. సోమవారం మక్తల్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్పందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలమూరు బిడ్డను అని చెప్పుకోవడం తప్ప రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా చేసింది ఏమీ లేదని, మాటలు కోటలు దాటుతున్నాయి తప్ప ఒక్క పని కూడా చేసింది లేదని ఆయన విమర్శించారు. శంకుస్థాపనలు తప్ప రెండేళ్లలో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఒక్క ఇటుక కూడా వేయలేదని, కేసీఆర్ హయాంలో చేసిన అప్పుల గురించి అబద్ధాలు చెప్పడానికి కొంచెం అయినా సిగ్గు ఉండాలని విమర్శించారు.పదేళ్లలో కేసీఆర్ హయాంలో చేసిన అప్పు కేవలం రూ.3.48 లక్షల కోట్లు.. చేసిన అభివృద్ధి, గణాంకాలు కండ్ల ముందు ఉన్నాయని చెప్పారు.కేవలం రెండేళ్లలో కార్పోరేషన్ రుణాలు కాకుండానే రూ.2.50 లక్షల కోట్లు అప్పుచేశారని, సంక్షేమ పథకాలు ఎగ్గొట్టారు ..అభివృద్ధి పనులు పక్కనపెట్టారని ఆయన అన్నారు. రైతులను గాలికి, పంటలను వాటి కర్మానికి వదిలేశారని,బోనస్ అని బోగస్ మాటలు చెప్పారు .. బ్రోకర్ల అవతారం ఎత్తారన్నారు. తెలంగాణ రైజింగ్ అంటూ అప్పులు తెస్తుండడం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందని, కరోనా కష్టకాలం లోనూ తెలంగాణ రెవెన్యూ 25 శాతం వరకు పెరిగిందని, కాంగ్రెస్ పాలన పుణ్యాన ఈ ఏడాదికి 0.76 % శాతానికి పడిపోయిందని పేర్కొన్నారు.అడ్డగోలు అప్పులు చేసి అభివృద్ధిని తిరోగమనం వైపు నడిపిస్తూ రైజింగ్ అంటూ పొంకనాలు కొట్టడం కాంగ్రెస్ మోసపూరిత వైఖరికి నిదర్శనమన్నారు. కూట్ల రాయి తీయలేనోడు .. ఏట్ల రాయి తీస్తా అన్నాడట .. కొడంగల్ సభలో రేవంత్ 2034 నాటికి ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పంచాయతీలను రెండేళ్ల పాలనతో భ్రష్టు పట్టించిన రేవంత్ అభివృద్ధి గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని విమర్శించారు. విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేశారని, పాలమూరు ప్రాజెక్టులను గాలికి వదిలేశారని, రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పూర్తి చేసి సాగునీళ్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు

# రాజ్ నిడుమోరుతో సమంత ఏడడుగులు

## రూమర్స్‌ను నిజం చేసిన జంట







టాలీవుడ్ స్టార్ నటి సమంత గత కొన్ని రోజులుగా నిత్యం హెడ్‌లైన్స్‌లో నిలుస్తోన్న విషయం తెలిసిందే. అందుకు కారణం రెండో పెళ్లే. బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు రాజ్ నిడుమోరుతో సమంత డేటింగ్‌లో ఉన్నారంటూ గత కొంత కాలంగా తెగ ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. త్వరలో వీరు పెళ్లి చేసుకోబోతున్నారంటూ సోషల్ మీడియాలో రూమర్స్ వచ్చాయి. ఇప్పుడు ఆ రూమర్సే నిజమయ్యాయి. సామ్ రాజ్ వివాహ బంధంతో ఒక్కటయ్యారు. కోయంబత్తూర్‌లోని ఇషా యోగా సెంటర్లో గల లింగ భైరవి ఆలయంలో వీరి వివాహం జరిగింది. దక్షిణాది సంప్రదాయం ప్రకారం వీరు పెళ్లి చేసుకున్నారు. ఎరుపు రంగు కంచిపట్టు చీరలో సమంత ఎంతో అందంగా రెడీ అయ్యారు. ఉదయం నిశ్చితార్థం, ఆ వెంటనే పెళ్లి కూడా జరిగిపోయింది. ఈ వేడుకకు దగ్గరి బంధువులు, స్నేహితులు హాజరయ్యారు. ఈ శుభవార్తను సమంత ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకుంది. ఈ మేరకు పెళ్లి ఫొటోలను కూడా షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఇవి చూసిన నెటిజన్లు, అభిమానులు సామ్ రాజ్ జంటకు శుభకాంక్షలు చెబుతున్నారు. పలువురు సెలబ్రిటీలు సైతం శుభాకాంక్షలు చెబుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

# అఖండ-2 విడుదలపై

# అభిమానుల్లో ఉత్కంఠ

డిసెంబర్ 5న భారీ అంచనాల మధ్య విడుదల కానున్న నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ–2 తాండవం చిత్రంపై ప్రేక్షకుల్లో రోజు రోజుకి ఉత్కంఠ పెరుగుతోంది. బోయపాటి శ్రీను దర్శకత్వం వహించిన తొలి పార్ట్ ఘన విజయంతో రెండో భాగంపై అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. అయితే సినిమా విడుదలకు కేవలం కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉండగా, మూవీ టీమ్ అర్ధరాత్రి సడెన్‌గా ఫుల్ జ్యూక్‌బాక్స్‌ను రిలీజ్ చేసి అభిమానులను సంబరాల్లో ముంచెత్తింది. మొత్తం 9 పవర్‌ఫుల్ అండ్ ఎనర్జిటిక్ ట్రాక్‌లు ఈ ఆల్బమ్‌లో చేర్చారు. విడుదలైన వెంటనే యూట్యూబ్, సోషల్ మీడియాలో ఈ పాటలు ట్రెండ్ అవుతూ, కామెంట్లతో అభిమానులు ముంచెత్తుతున్నారు. తొలి భాగంలా ఈ సారి కూడా మ్యూజిక్ ఆల్బమ్ భక్తిరసంతో పాటు మాస్ వైబ్స్‌ను పంచుతూ ప్రేక్షకులను కనెక్ట్ చేస్తోందనే అభిప్రాయాలు వస్తున్నాయి.





# దర్శకుడు శాంతారామ్ బయోపిక్

## సంధ్య పాత్రలో ప్రముఖ నటి తమన్నా

నటి తమన్నా భాటియా వరుసగా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో విభిన్నమైన పాత్రలతో జోరు మీదున్నారు. ఇటీవల ఓదెలా 2లో శక్తివంతమైన పాత్రతో, అలాగే అజయ్ దేవగన్ నటించిన రైడ్ 2లో ఆకట్టుకునే రోల్‌తో ప్రేక్షకులను మెప్పించిన ఆమెకు ఇప్పుడు మరో బిగ్ ఆఫర్ వచ్చినట్టు చిత్ర పరిశ్రమలో టాక్ నడుస్తోంది. తాజా సమాచారం ప్రకారం, ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు ..వీ. శాంతారాం జీవితకథ ఆధారంగా బయోపిక్ రూపొందించనుండగా, అందులో తమన్నా ఒక ముఖ్య పాత్రలో కనిపించ బోతున్నారు. అందులో ఆమె, శాంతారం భార్య అయిన ప్రముఖ నటి సంధ్య పాత్రను పోషించనున్నట్లు చెప్పుకుంటున్నారు. హిందీ, మరాఠీ సినిమాల్లో సాంధ్య ఓ ప్రముఖ నటి. వీ. శాంతారాం దర్శకత్వంలో ఆమె నటించిన అనేక చిత్రాలు అప్పట్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాయి. అందువల్ల సాంధ్య పాత్ర ఈ బయోపిక్‌లో అత్యంత ప్రాధాన్యమైనదిగా భావిస్తున్నారు. ఈ బయోపిక్‌కు 'చిత్రపతి వీ. శాంతారాం' అనే టైటిల్ ఖరారు చేసినట్లు సమాచారం. బాలీవుడ్ నటుడు సిద్ధాంత్ చతుర్వేది వీ. శాంతారాం పాత్రలో నటించనున్నాడు. ఆయన కెరీర్‌లో ఇది భిన్నమైన, ప్రతిష్టాత్మక పాత్ర అవుతుందని పరిశ్రమ అంచనా వేస్తోంది. ఈ చిత్రాన్ని 'నటసామ్రాట్' సినిమాతో ప్రశంసలు అందుకున్న దర్శకుడు అభిజిత్ దేశ్‌పాండే తెరకెక్కిస్తున్నారు.

NINADAM CINEMA

# బలగం వేణు ఎల్లమ్మ

## త్వరలోనే హీరో పేరు వెల్లడిస్తామన్న దిల్ రాజ్

'ఎల్లమ్మ' సినిమా అనౌన్స్ చేసిన రోజు నుంచి ఈ చిత్రాన్ని వరుస ఇబ్బందులు వెంటాడుతున్నాయి. దర్శకుడు వేణు యూడుగంటి రూపొందిస్తున్న ఈ ప్రాజెక్ట్ పట్ల భారీ అంచనాలు ఉండగా, రెండేళ్లుగా హీరో ఎవరు అనే విషయంలో మాత్రం గందరగోళం కొనసాగుతోంది. మొదట ఈ సినిమాలో నేచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్నాడని ప్రకటించిన



మేకర్స్, ఫస్ట్‌లుక్ కూడా విడుదల చేశారు. అయితే అనుకోని కారణాల వల్ల నాని ఈ ప్రాజెక్ట్ నుంచి వైదొలిగారు.తర్వాత ఈ చిత్రంలో నటించేందుకు శర్వానంద్ ఎంట్రీ ఇచ్చారు. కొంతకాలం తర్వాత ఆయనే తప్పుకున్నారు. అనంతరం నితిన్ హీరోగా ఫిక్స్ అయిపోయారని, షూటింగ్ కూడా త్వరలో ప్రారంభమవుతుందని నితిన్ స్వయంగా ప్రకటించారు.కానీ కొన్ని రోజులకే ఆయనను కూడా ఈ చిత్రం నుంచి తప్పించారని సమాచారం. ఇలా వరుసగా ముగ్గురు హీరోలు మారడంతో 'ఎల్లమ్మ' ప్రాజెక్ట్ భవిష్యత్తుపై ప్రశ్నలు మొదలయ్యాయి.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787